42. ఆ దినము నందు, అవిశ్వాసులై ప్రవక్తకు అవిధేయులై యున్నవారు తాము మట్టితో సమానమైపోయినచో బాగుండునేయని కోరుదురు. వారు దేవునియెదుట ఏ మాటనైనను దాఁచజాలరు. 43. ఓ విశ్వాసులారా! మీరు మత్తులోనున్నపుడు మీరు పలుకునది మీరు గ్రహించునంత వఱకు నమాజును సమీపింపకుఁడు. మీరు ప్రయాణములోనున్నపుడు స్నానము చేయవలసియున్నపుడు స్నానము చేయునంతవఱకును నమాజును సమీపింపకుఁడు. మీరు రోగపీడితులై యున్నపుడును, లేక ప్రయాణములో నున్నపుడును లేక మలమూత్రవిసర్జన చేసివచ్చినపుడును లేక స్త్రీలతో కలిసిన పిదపను మీకు నీళ్లు దొరకనిచో పరిశుద్ధమైన మట్టిని ఉద్దేశించి దానితో మీ ముఖములను చేతులను రాచుకొనుఁడు. నిశ్చయముగ దేవుఁడు క్షమించువాఁడు అనుగ్రహించువాఁడు. 44. గ్రంథములో నొకభాగము పొందినవారిని నీవుచూడలేదా? వారు దుర్మార్గమును కోరుచున్నారు. మీరు కూడ సన్మార్గము తప్పిపోవలెనని వారు కోరుచున్నారు. 45. మీ శత్రువులను దేవుఁడు బాగుగ నెఱుంగును. దేవుని రక్షణయు అతని సహాయమును చాలును. 46. కొందఱు యూదులు వాక్యములను తాఱుమాఱు చేయుదురు. 'మేము వింటిమి. అవిధేయులైతిమి' అని వారు పలుకుదురు. నీవు వినుము. నీవు వినకుందువు గాక అనియు, వారు తమ నాలుకలను ఒత్తి 'రా ఇనా' అనియు పలుకుదురు. వారు మతమును నిందించుచున్నారు. వారు "మేమువింటిమి. విధేయులైతిమి. నీవు వినుము. మమ్ముచూడుము" అని పలికినచో వారికి మేలగును. అది సక్రమముగా నుండును. కాని వారి అవిశ్వాసమువలన దేవుఁడు వారిని శపించియున్నాఁడు. కావున వారిలో కొందఱు మాత్రమే విశ్వసించుచున్నారు.

47. యా-అయ్యుహల్ల-జీన-ఊతుల్-కితాబ-ఆమినూ-
బిమా-నజ్జే-జల్నా-ముసద్దిఖల్-లిమా-మఅకుమ్-
మిన్ఖబ్లి-అన్-నత్మిస-వుజూహన్-ఫ-నరుద్దహా-అలా-
అద్బారిహా-ఔ నల్-అనహుమ్-కమా-లఅన్నా-అస్హాబస్-
సబ్-తి-వ-కాన-అమ్-రుల్లాహి-మఫ్ఊలా. 48.
ఇన్నల్లాహ-లాయగ్ఫిరు-అన్-యుష్ రక బిహీ-వయగ్-
ఫిరు-మాదూన-జాలిక-లిమన్-యషాఉ-వమన్-యుష్రిక్-
బిల్లాహి-ఫఖదిఫ్తరా-ఇస్మన్-అజీమా. 49. అలమ్-తర-
ఇలల్లజీన-యుజక్కూన-అన్ఫసహుమ్-బలిల్లాహు-
యుజక్కీ-మన్-యషాఉ-వలాయుజ్ లమూన-ఫతీలా. 50.
ఉన్జుర్-కైఫ-యఫ్-తరూన-అలల్లా-హిల్-కజిబ-వకఫా-
బిహీ-ఇస్మమ్-ముబీనా. 51. అలమ్-తర-ఇలల్లజీన-
ఊతూ-నసీబమ్-మినల్-కితాబి-యూమినూన-బిల్-జిబ్తి-
వత్-తాగూతి-వయఖూలూన-లిల్ల-జీన-కఫరూ-హాఉలాఇ-
అహ్దా-మినల్లజీన-ఆమనూ-సబీలా. 52. ఉలాఇ-
కల్లజీన-లఅన-హుముల్లాహు-వమన్-యల్-అనిల్లాహు-
ఫలన్-తజిద-లహూ-నసీరా. 53. అమ్-లహుమ్-
నసీబుమ్-మినల్-ముల్కి-ఫ ఇజల్-లాయూతూ-నన్నాస-
నఖీరా. 54. అమ్-యహ్-సుదూనన్నాస అలా-మా-ఆతా-
హుముల్లాహు-మిన్-ఫజ్-లిహీ-ఫఖద్-ఆతైనా-ఆల-
ఇబ్రాహీమల్-కితాబ-వల్-హిక్మత-వ-ఆతైనా-హుమ్-
ముల్కన్-అజీమా.

والمحصنت ٥ ٨٧ النسآء ٤

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ أُوتُوا۟ ٱلْكِتَٰبَ ءَامِنُوا۟ بِمَا نَزَّلْنَا مُصَدِّقًا لِّمَا
مَعَكُم مِّن قَبْلِ أَن نَّطْمِسَ وُجُوهًا فَنَرُدَّهَا عَلَىٰٓ أَدْبَارِهَآ
أَوْ نَلْعَنَهُمْ كَمَا لَعَنَّآ أَصْحَٰبَ ٱلسَّبْتِ ۚ وَكَانَ أَمْرُ ٱللَّهِ مَفْعُولًا ﴿٤٧﴾
إِنَّ ٱللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ بِهِۦ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن
يَشَآءُ ۚ وَمَن يُشْرِكْ بِٱللَّهِ فَقَدِ ٱفْتَرَىٰٓ إِثْمًا عَظِيمًا ﴿٤٨﴾
أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ يُزَكُّونَ أَنفُسَهُم ۚ بَلِ ٱللَّهُ يُزَكِّى مَن
يَشَآءُ وَلَا يُظْلَمُونَ فَتِيلًا ﴿٤٩﴾ ٱنظُرْ كَيْفَ يَفْتَرُونَ عَلَى
ٱللَّهِ ٱلْكَذِبَ ۖ وَكَفَىٰ بِهِۦٓ إِثْمًا مُّبِينًا ﴿٥٠﴾ أَلَمْ تَرَ إِلَى ٱلَّذِينَ
أُوتُوا۟ نَصِيبًا مِّنَ ٱلْكِتَٰبِ يُؤْمِنُونَ بِٱلْجِبْتِ وَٱلطَّٰغُوتِ
وَيَقُولُونَ لِلَّذِينَ كَفَرُوا۟ هَٰٓؤُلَآءِ أَهْدَىٰ مِنَ ٱلَّذِينَ
ءَامَنُوا۟ سَبِيلًا ﴿٥١﴾ أُو۟لَٰٓئِكَ ٱلَّذِينَ لَعَنَهُمُ ٱللَّهُ ۖ وَمَن يَلْعَنِ
ٱللَّهُ فَلَن تَجِدَ لَهُۥ نَصِيرًا ﴿٥٢﴾ أَمْ لَهُمْ نَصِيبٌ مِّنَ ٱلْمُلْكِ
فَإِذًا لَّا يُؤْتُونَ ٱلنَّاسَ نَقِيرًا ﴿٥٣﴾ أَمْ يَحْسُدُونَ ٱلنَّاسَ
عَلَىٰ مَآ ءَاتَىٰهُمُ ٱللَّهُ مِن فَضْلِهِۦ ۖ فَقَدْ ءَاتَيْنَآ ءَالَ
إِبْرَٰهِيمَ ٱلْكِتَٰبَ وَٱلْحِكْمَةَ وَءَاتَيْنَٰهُم مُّلْكًا عَظِيمًا ﴿٥٤﴾

منزل ١

47. ఓ గ్రంథము గల వారలార! ముఖములను రూపుమాపి వీఁపుతట్టునకు త్రిప్పుటకు ముందు, లేక శనివారమునాఁడు అవిధేయులైనవారు మా శాపము పొందినట్లు మీరు పొందక ముందు, మీయొద్దనున్న గ్రంథమును సత్యపఱచునట్టి మేము పంపిన గ్రంథమును విశ్వసింపుఁడు. దేవునియాజ్ఞ జరిగియే తీరును. 48. నిశ్చయముగా, దేవుఁడు తనకు సాటికల్పించు వానిని క్షమింపఁడు. అది తప్ప నితర పాపమును చేసిన వారిలో తాను ఇష్టపడిన వానిని క్షమించును. ఎవఁడు దేవునికి సాటికల్పించెనో వాఁడు గొప్ప పాపమగు అపనిందను కల్పించెను. 49. తాము పవిత్రులమని తమ్ము తాము కొనియాడుకొనువారిని నీవు చూడలేదా! దేవుఁడు తాను ఇష్టపడినవారిని పవిత్రులఁగఁజేయును. సన్నని దార మంతటి అన్యాయము కూడ వారికి జరుగనేరదు. 50. వారు దేవునిపై నెట్లు అసత్యములు కల్పించుచున్నారో నీవుచూడుము. ఈ స్పష్టమైన పాపమే వారికి చాలును. 51. ఏమి గ్రంథమునుండి కొంతభాగము పొందిన వారిని నీవు చూడలేదా! వారు విగ్రహములను, సైతానును విశ్వసించు చున్నారు. వారు అవిశ్వాసుల విషయమున, ముసల్మానులకంటె అవిశ్వాసులే మిక్కిలి సన్మార్గమందున్నారు అని పలుకుచున్నారు. 52. అట్టివారిని దేవుఁడు శపించియున్నాఁడు. ఎవ్వనిని దేవుఁడు శపించునో వానికి సహాయపడువారు ఎవరును లేరు. 53. వారికి ప్రభుత్వములో భాగమున్నదా? అటులున్నచో వారు ప్రజలకు రవంతయు ఇయ్యనే యియ్యరు. 54. దేవుఁడు తన యనుగ్రహముచే ప్రజలకు నొసంగినదానిపై వారు అసూయపడుచున్నారా! మేము ఇబ్రాహీము సంతతి వారికి గ్రంథమును జ్ఞానమును నిచ్చితిమి, మేము వారికి గొప్పరాజ్య మొసంగితిమి.

55. ఫమిన్-హుమ్-మన్-ఆమన-బిహీ-వమిన్-హుమ్-
మన్-సేద్ద-తేన్-హు-వక ఫా-బి-జహన్నమ-సఈరా. 56.
ఇన్నల్ల జీన-కఫరూ-బి-ఆయాతినా-సౌఫ-నుస్లీహిహ్-
నారన్-కుల్లమా-నజీజత్-జులూదుహుమ్-బద్దల్నా-హుమ్-
జులూదన్-గైరహా-లియజూఖుల్-అజాబ-ఇన్నల్లాహ-కాన-
అజీజన్-హకీమా. 57. వల్లజీన-ఆమనూ-వ అమిలుస్-
సాలిహాతి-సనుద్-ఖిలుహుమ్-జన్నాతిన్-తజ్రీ-మిన్-
తహ్తి-హల్-అన్హారు-ఖాలిదీన-ఫీహా-అబదన్-లహుమ్-
ఫీహా-అజ్వా-జుమ్-ముతహ్హరతున్-వనుద్-ఖిలుహుమ్-
జిల్లన్జలీలా. 58. ఇన్నల్లాహ-యామురుకుమ్-అన్-
తుఅద్దుల్-అమానాతి-ఇలా-అహ్లిహా-వ ఇజా-
హకమ్తుమ్- బైనన్-నాసి-అన్-తహ్కుమూ-బిల్-అద్లి-
ఇన్నల్లాహ-నిఇమ్మా-యఇజు-కుమ్-బిహీ-ఇన్నల్లాహ-కాన-
సమీ-అమ్-బసీరా. 59. యా-అయ్యుహల్లజీన-ఆమనూ-
అతీ ఉల్లాహ-వఅతీ-ఉర్-రసూల-వ-ఉలిల్-అమ్రి-మిన్-
కుమ్-ఫ ఇన్-తనా-జఅ్-తుమ్-ఫీ షైఇన్-ఫరుద్దూహు-
ఇలల్లాహి-వర్ రసూలి-ఇన్-కున్తుమ్-తూమినూన-బిల్లాహి-
వల్-యౌమిల్-ఆఖిరి-జాలిక-ఖైరున్-వఅహ్సను-తావీలా.
60. అలమ్-తర-ఇలల్లజీన-యజ్-ఉమూన-అన్నహుమ్-
ఆమనూ-బిమా-ఉన్-జిల-ఇలైక-వమా-ఉన్-జిల-మిన్-
ఖబ్లిక-యురీదూన-అన్యత-హాకమూ-ఇలత్-తాగూతి-
వఖద్-ఉమిరూ-అన్-యక్ఫురూ-బిహీ-వ-యురీదుష్-
షైతాను-అన్యుజిల్లహుమ్-జలాలమ్-బ-ఈదా.

والمحصنت ۵ ۸۸ النسآء ۴

فَمِنْهُم مَّنْ آمَنَ بِهِ وَمِنْهُم مَّن صَدَّ عَنْهُ وَكَفَىٰ بِجَهَنَّمَ
سَعِيرًا ﴿٥٥﴾ إِنَّ الَّذِينَ كَفَرُوا بِآيَاتِنَا سَوْفَ نُصْلِيهِمْ نَارًا كُلَّمَا
نَضِجَتْ جُلُودُهُم بَدَّلْنَاهُمْ جُلُودًا غَيْرَهَا لِيَذُوقُوا الْعَذَابَ
إِنَّ اللَّهَ كَانَ عَزِيزًا حَكِيمًا ﴿٥٦﴾ وَالَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ
سَنُدْخِلُهُمْ جَنَّاتٍ تَجْرِي مِن تَحْتِهَا الْأَنْهَارُ خَالِدِينَ فِيهَا أَبَدًا
لَّهُمْ فِيهَا أَزْوَاجٌ مُّطَهَّرَةٌ وَنُدْخِلُهُمْ ظِلًّا ظَلِيلًا ﴿٥٧﴾ إِنَّ اللَّهَ
يَأْمُرُكُمْ أَن تُؤَدُّوا الْأَمَانَاتِ إِلَىٰ أَهْلِهَا وَإِذَا حَكَمْتُم بَيْنَ النَّاسِ
أَن تَحْكُمُوا بِالْعَدْلِ إِنَّ اللَّهَ نِعِمَّا يَعِظُكُم بِهِ إِنَّ اللَّهَ كَانَ
سَمِيعًا بَصِيرًا ﴿٥٨﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَطِيعُوا اللَّهَ وَأَطِيعُوا
الرَّسُولَ وَأُولِي الْأَمْرِ مِنكُمْ فَإِن تَنَازَعْتُمْ فِي شَيْءٍ فَرُدُّوهُ
إِلَى اللَّهِ وَالرَّسُولِ إِن كُنتُمْ تُؤْمِنُونَ بِاللَّهِ وَالْيَوْمِ الْآخِرِ
ذَٰلِكَ خَيْرٌ وَأَحْسَنُ تَأْوِيلًا ﴿٥٩﴾ أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يَزْعُمُونَ
أَنَّهُمْ آمَنُوا بِمَا أُنزِلَ إِلَيْكَ وَمَا أُنزِلَ مِن قَبْلِكَ يُرِيدُونَ
أَن يَتَحَاكَمُوا إِلَى الطَّاغُوتِ وَقَدْ أُمِرُوا أَن يَكْفُرُوا
بِهِ وَيُرِيدُ الشَّيْطَانُ أَن يُضِلَّهُمْ ضَلَالًا بَعِيدًا ﴿٦٠﴾

منزل۱

55. ఆ పిదప వారిలో కొందఱు దానిని నమ్మిరి. కొందఱు దానిని తిరస్కరించిరి. ఆ తిరస్కరించువారికి, దహించు నరకాగ్ని చాలును. 56. నిశ్చయముగా ఎవరు మా సూచనలను తిరస్కరించిరో వారిని మేము నరకాగ్నిలో పడవేయుదుము. వారి చర్మము కాలిపోవునపుడెల్ల దానికి బదులుగ వేఱు చర్మమును వారు బాధ రుచి చూచుటకై కల్పించుచుందుము. నిశ్చయముగ దేవుఁడు సర్వశక్తుఁడు. వివేచనాపరుఁడు. 57. ఎవరు విశ్వసించి సత్కార్యములు చేసిరో క్రిందుగ కాలువలు ప్రవహించు స్వర్గవనములలో వారిని మేము నిశ్చయముగ ప్రవేశపెట్టుదుము. అందు వారు సదా యుందురు. అందు వారికి పవిత్రలగు స్త్రీలు గలరు. వారికి దట్టమైన నీడలో నివాస మొసంగుదుము. 58. మీ యొద్ద అమానతుగా నుంచిన వస్తువులను ఉంచిన వారికిచ్చి వేయుఁడనియు, మీరు ప్రజలమధ్య తీర్పుచేయునపుడు న్యాయముగా తీర్పుచేయుఁడు అనియు దేవుఁడు మిమ్ము ఆజ్ఞాపించుచున్నాఁడు. నిశ్చయముగ దేవుఁడు మీకు సదుపదేశము చేయుచున్నాఁడు. అతఁడు సర్వము వినుచు చూచుచున్నాఁడు. 59. ఓ విశ్వాసులారా! మీరు దేవునికి విధేయులు కండు. మఱియు ప్రవక్తకును, మీలోని అధికారులకును మీరు విధేయులుకండు. ఆ పిదప ఏదైన విషయమందు మీకు అభిప్రాయభేదములు గలిగినచో దేవునియందును, తుదిదినమందును మీకు విశ్వాసమున్నచో ఆ విషయమును దేవుని వైపునకును ప్రవక్త వైపునకును మరల్చుఁడు. అది చాలమంచిది. దాని ఫలితము చాల శ్రేష్టమైనది. 60. నీకొసంగఁబడిన దానిని నీ పూర్వులకు నొసంగఁబడిన దానిని విశ్వసించితి మని పలుకుచు సైతానువద్ద తీర్పునకై పోఁగోరుచున్న వారిని నీవుచూడలేదా? సైతానును తిరస్కరింపవలెనని వారికి ఆజ్ఞయైయున్నది. సైతాను, వారిని చాల దూరమైన దుర్మార్గములో పడవేయవలెనని కోరుచున్నాఁడు.

61. వ-ఇజా-ఖీల-లహుమ్-తతాలౌ-ఇలా-మా-అన్-జలల్లా హు-వ-ఇలర్రసూలి-ర ఐతల్-మునాఫిఖీన-యసుద్దూన-అన్క సుదూదా. 62. ఫకైఫ-ఇజా-అసాబత్-హుమ్-ముసీబతుమ్-బిమా-ఖద్దమత్-ఐదీహిమ్-సుమ్మ-జా ఊక--యహ్లి-ఫూన-బిల్లాహి-ఇన్-అరద్నా-ఇల్లా-ఇహ్--సానన్-వ-తౌ-ఫీఖా. 63. ఉలా-ఇకల్ల జీన-యత్-లముల్లాహు-మాఫీ-ఖులూ-బిహిమ్-ఫఅత్-రిజ్-అన్-హుమ్-వఇజ్-హుమ్-వఖుల్-లహుమ్-ఫీ-అన్-ఫుసిహిమ్-ఖౌ-లమ్-బలీగా. 64. వమా-అర్సల్నా-మిర్-రసూలిన్-ఇల్లా-లియుతాఅ-బి-ఇజ్-నిల్లాహి-వలౌ-అన్నహుమ్-ఇజ్-జలమూ-అన్ఫుస-హుమ్-జా ఊక-ఫస్తగ్-ఫరుల్లాహ-వస్తగ్-ఫర-లహుముర్-రసూలు-ల-వ-జదుల్లాహ-తవ్వాబర్-రహీమా. 65. ఫలా-వరబ్బిక-లాయూమినూన-హత్తా-యుహక్కి-మూక-ఫీమా-షజర-బైనహుమ్-సుమ్మ-లాయజిదూ-ఫీ-అన్-ఫుసిహిమ్--హరజమ్-మిమ్మా-ఖ-జైత-వ-యుసల్లిమూ-తస్లీమా. 66. వలౌ-అన్నా-కతబ్నా-అలైహిమ్-అనిఖ్తులూ-అన్ఫుసకుమ్-అవిఖ్-రుజూ-మిన్-దియారికుమ్-మా-ఫఅలూహు-ఇల్లా-ఖలీలుమ్-మిన్-హుమ్-వలౌ-అన్నహుమ్-ఫఅలూ-మా-యూ-అజూన-బిహీ-లకాన-ఖైరల్-లహుమ్-వ-అషద్ద-తస్-బీతా. 67. వ-ఇజల్-ల-ఆతైనా-హుమ్-మిల్-లదున్నా-అజ్రన్-అజీమా. 68: వల-హదైనాహుమ్-సిరాతమ్-ముస్తఖీమా.

والمحصنت ٥ ۸۹ النسآء ۴

وَاِذَا قِيۡلَ لَهُمۡ تَعَالَوۡا اِلٰى مَاۤ اَنۡزَلَ اللّٰهُ وَاِلَى الرَّسُوۡلِ
رَاَيۡتَ الۡمُنٰفِقِيۡنَ يَصُدُّوۡنَ عَنۡكَ صُدُوۡدًا ۚ ﴿۶۱﴾ فَكَيۡفَ اِذَاۤ
اَصَابَتۡهُمۡ مُّصِيۡبَةٌ ۢ بِمَا قَدَّمَتۡ اَيۡدِيۡهِمۡ ثُمَّ جَآءُوۡكَ
يَحۡلِفُوۡنَ ۖ بِاللّٰهِ اِنۡ اَرَدۡنَاۤ اِلَّاۤ اِحۡسَانًا وَّتَوۡفِيۡقًا ﴿۶۲﴾ اُولٰٓـئِكَ
الَّذِيۡنَ يَعۡلَمُ اللّٰهُ مَا فِىۡ قُلُوۡبِهِمۡ ۖ فَاَعۡرِضۡ عَنۡهُمۡ وَعِظۡهُمۡ
وَقُلْ لَّهُمۡ فِىۡۤ اَنۡفُسِهِمۡ قَوۡلًاۢ بَلِيۡغًا ﴿۶۳﴾ وَمَاۤ اَرۡسَلۡنَا مِنۡ
رَّسُوۡلٍ اِلَّا لِيُطَاعَ بِاِذۡنِ اللّٰهِ ؕ وَلَوۡ اَنَّهُمۡ اِذۡ ظَّلَمُوۡۤا اَنۡفُسَهُمۡ
جَآءُوۡكَ فَاسۡتَغۡفَرُوا اللّٰهَ وَاسۡتَغۡفَرَ لَهُمُ الرَّسُوۡلُ
لَوَجَدُوا اللّٰهَ تَوَّابًا رَّحِيۡمًا ﴿۶۴﴾ فَلَا وَرَبِّكَ لَا يُؤۡمِنُوۡنَ
حَتّٰى يُحَكِّمُوۡكَ فِيۡمَا شَجَرَ بَيۡنَهُمۡ ثُمَّ لَا يَجِدُوۡا فِىۡۤ اَنۡفُسِهِمۡ
حَرَجًا مِّمَّا قَضَيۡتَ وَيُسَلِّمُوۡا تَسۡلِيۡمًا ﴿۶۵﴾ وَلَوۡ اَنَّا كَتَبۡنَا
عَلَيۡهِمۡ اَنِ اقۡتُلُوۡۤا اَنۡفُسَكُمۡ اَوِ اخۡرُجُوۡا مِنۡ دِيَارِكُمۡ مَّا
فَعَلُوۡهُ اِلَّا قَلِيۡلٌ مِّنۡهُمۡ ؕ وَلَوۡ اَنَّهُمۡ فَعَلُوۡا مَا يُوۡعَظُوۡنَ
بِهٖ لَكَانَ خَيۡرًا لَّهُمۡ وَاَشَدَّ تَثۡبِيۡتًا ﴿۶۶﴾ وَّاِذًا لَّاٰتَيۡنٰهُمۡ مِّنۡ
لَّدُنَّاۤ اَجۡرًا عَظِيۡمًا ﴿۶۷﴾ وَّلَهَدَيۡنٰهُمۡ صِرَاطًا مُّسۡتَقِيۡمًا ﴿۶۸﴾

منزل ١

61. వారిలో "దేవుఁడు పంపిన ఆజ్ఞలను ప్రవక్తను అనుసరించుటకురండు" అని పలికినచో, వంచకులు, తిరస్కరించి నీనుండి మరలిపోవుటను నీవు చూచెదవు. 62. కావున వారు తమచేతులార చేసికొన్న దానికిఁగాను వారికి బాధగలిగినపుడు, దేవుని సాక్షిగా మేము మేలును, ఐక్యమును మాత్రము కోరితిమి అని ప్రమాణములు చేయుచు నీవద్దకు వచ్చునపుడు వారిగతియేమగును! 63. వారి హృదయములలోనున్నది, దేవునికిఁదెలియును.కావున వారినుండి ముఖము త్రిప్పికొనుము. వారికి బుద్ధిచెప్పుము. మఱియు వారినిఁగూర్చి వారి హృదయములలో నాటుకొనునట్టి మాట పలుకుము. 64. దేవుని సెలవుచే ప్రవక్తను (ప్రజలు) అనుసరింపవలెననియే మేము ప్రతిప్రవక్తను పంపుచున్నాము. వారు తమయాత్మలకు అన్యాయము చేసికొన్నపుడు నీ యొద్దకు వచ్చి దేవుని క్షమాపణవేఁడుకొని యుండినచో వారు దేవునిని క్షమించువానిగను, దయాళువుగను పొందియుందురు. 65. నీ ప్రభువుసాక్షి! వారు తమలోని జగడముల తీర్పునకై నిన్ను పెద్దగాఁజేసికొని నీవు చేయు తీర్పునుగూర్చి వారు తమ మనస్సులలో సంకటపడక సంతోషముతో అంగీకరించునంతవఱకు వారు విశ్వాసులు కానేరరు. 66. మీరు మీ యాత్మలను వధించుకొనుఁడు. లేక మీ యిండ్లను వదలిపొండు అని వారిని మేము ఆజ్ఞాపించినచో వారిలో కొందఱు తప్ప ఎవరును అట్లు చేయరు. మఱియు వారు, తమకుఁగలుగు బోధ ననుసరించినచో వారికి మతస్థిరత్వము గలిగియుండును. 67. అపుడు వారికి గొప్ప పుణ్యఫలిత మొసంగుదుము. 68. సన్మార్గము చూపుదుము.

69. వమన్-యతీ-ఇల్లాహ-వర్-రసూల-ఫ-ఉలాఇక-
మతల్లజీన-అన్-అమల్లాహు-అలైహిమ్-మినన్-
నబియ్యీన-వస్-సిద్దీఖీన-వష్-షుహదాఇ-వస్-సాలిహీన-
వహసున-ఉలాఇక-రఫీఖా. 70. జాలికల్-ఫజ్లు-
మినల్లాహి-వకఫా-బిల్లాహి-అలీమా. 71. యా-అయ్యు-
హల్లజీన-ఆమనూ-ఖుజూ-హిజ్-రకుమ్-ఫన్-ఫిరూ-
సుబాతిన్-అవిన్-ఫిరూ-జమీఆ. 72. వ ఇన్న-మిన్కుమ్-
లమల్-ల-యుబత్తి-అన్న-ఫఇన్- అసాబత్ కుమ్-
ముసీబతున్-ఖాల-ఖద్-అన్-అమల్లాహు-అలయ్య-ఇజ్-
లమ్-అకుమ్-మఅహుమ్-షహీదా. 73. వలఇన్-అసాబ-
కుమ్-ఫజ్లుమ్-మినల్లాహి-లయ ఖూలన్న-కఅల్-లమ్-
తకుమ్-బైనకుమ్-వబైనహూ-మవద్దతున్-యాలైతనీ-
కున్తు-మఅహుమ్-ఫఅఫూజ-ఫౌజన్-అజీమా. 74. ఫల్-
యుఖాతిల్-ఫీ-సబీ-లిల్లా-హిల్ల జీన-యష్రూనల్-
హయాతద్-దున్యా-బిల్-ఆఖిరతి-వమన్-యుఖాతిల్-ఫీ-
సబీలిల్లాహి-ఫయుఖ్-తల్-ఔ-యగ్లిబ్-ఫసౌఫ-నూతీహి-
అజ్రన్-అజీమా. 75. వ మా-లకుమ్-లా తుఖాతిలూన-
ఫీ-సబీలిల్లాహి-వల్: ముస్-తజ్-అఫీన-మినర్-రిజాలి-
వన్-నిసా ఇ-వల్-విల్దానిల్-లజీన-యఖూలూన-రబ్బనా-
అఖ్ రిజ్నా-మిన్-హాజీహిల్-ఖర్ యతిజ్-జాలిమి-
అహ్లుహా-వజ్-అల్-లనా-మిల్-లదున్-క-వలియ్యన్-
వజ్-అల్-లనా-మిల్-లదున్-క-నేసీరా.

والمحصنت ٥ ٩٠ النسآء ٤

وَمَنْ يُّطِعِ اللّٰهَ وَالرَّسُوْلَ فَاُولٰٓئِكَ مَعَ الَّذِيْنَ اَنْعَمَ
اللّٰهُ عَلَيْهِمْ مِّنَ النَّبِيّٖنَ وَالصِّدِّيْقِيْنَ وَالشُّهَدَآءِ وَالصّٰلِحِيْنَ
وَحَسُنَ اُولٰٓئِكَ رَفِيْقًا ﴿٦٩﴾ ذٰلِكَ الْفَضْلُ مِنَ اللّٰهِ ؕ وَكَفٰى
بِاللّٰهِ عَلِيْمًا ﴿٧٠﴾ يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا خُذُوْا حِذْرَكُمْ فَانْفِرُوْا ع
ثُبَاتٍ اَوِ انْفِرُوْا جَمِيْعًا ﴿٧١﴾ وَاِنَّ مِنْكُمْ لَمَنْ لَّيُبَطِّئَنَّ ۚ فَاِنْ
اَصَابَتْكُمْ مُّصِيْبَةٌ قَالَ قَدْ اَنْعَمَ اللّٰهُ عَلَيَّ اِذْ لَمْ اَكُنْ مَّعَهُمْ
شَهِيْدًا ﴿٧٢﴾ وَلَئِنْ اَصَابَكُمْ فَضْلٌ مِّنَ اللّٰهِ لَيَقُوْلَنَّ كَاَنْ لَّمْ
تَكُنْ بَيْنَكُمْ وَبَيْنَهٗ مَوَدَّةٌ يّٰلَيْتَنِيْ كُنْتُ مَعَهُمْ فَاَفُوْزَ
فَوْزًا عَظِيْمًا ﴿٧٣﴾ فَلْيُقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يَشْرُوْنَ
الْحَيٰوةَ الدُّنْيَا بِالْاٰخِرَةِ ؕ وَمَنْ يُّقَاتِلْ فِيْ سَبِيْلِ اللّٰهِ
فَيُقْتَلْ اَوْ يَغْلِبْ فَسَوْفَ نُؤْتِيْهِ اَجْرًا عَظِيْمًا ﴿٧٤﴾ وَمَا لَكُمْ
لَا تُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ الرِّجَالِ
وَالنِّسَآءِ وَالْوِلْدَانِ الَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ اَخْرِجْنَا
مِنْ هٰذِهِ الْقَرْيَةِ الظَّالِمِ اَهْلُهَا ۚ وَاجْعَلْ لَّنَا مِنْ
لَّدُنْكَ وَلِيًّا ۚۙ وَّاجْعَلْ لَّنَا مِنْ لَّدُنْكَ نَصِيْرًا ﴿٧٥﴾

منزل ١

69. ఎవరు దేవునికి ఆతని ప్రవక్తకును విధేయులై యుందురో వారు, దేవుని అనుగ్రహమును పొందిన ప్రవక్తలతోను, సత్యవంతులతోను, షహీదులతోను, సత్ప్రవర్తకులతోను కూడియుందురు. వారి సాంగత్యము చాల మంచిది. 70. అది దేవుని అనుగ్రహము సర్వజ్ఞుఁడగు దేవుఁడే చాలును. 71. ఓ ముసల్మానులార! మీరు మీ ఆయుధములను తీసికొనుఁడు. ఆ పిదప వేఱు వేఱు సైన్యములుగ బయలుదేఱుఁడు. లేక అందఱును కలిసి బయలుదేరుఁడు. 72. మీలో కొందఱు ఆలస్యముచేయువారును గలరు. పిదప మీకేమైన ఆపదగలిగినచో "దేవుఁడు మాపై అనుగ్రహము గలిగియున్నాఁడు. కావున మేము వారి వెంట లేకుంటిమి" అని పలుకుదురు. 73. దేవుని అనుగ్రహము మీకు గలిగినచో, మీ మధ్యను వారి మధ్యను స్నేహము లేకున్నట్లుగ "అయ్యో! మేము వారితో కలిసియుండిన. ఎంత బాగుండును. మేము గూడ గొప్ప విజయము పొందియుందుమే" అని పలుకుదురు. 74. కావున ఇహలోక జీవితమునకు బదులుగ పరలోకము స్వీకరించువారు దేవునిమార్గమందు యుద్ధము చేయవలెను. ఎవఁడు యుద్ధము చేసి వధింపఁబడిన లేక జయముపొందిన వానికి గొప్ప పుణ్య ఫలిత మొసంగుదుము. 75. "ఓ మా ప్రభువా! దుష్టులుండు ఈ పురము నుండి మమ్ము తొలఁగింపుము. నీ యొద్దనుండి మాకొఱకు సంరక్షకుని నియమింపుము. నీ యొద్ద నుండి మాకు తోఁడుపడువానిని నియమింపుము. అని పలుకునట్టి బలహీనులగు పురుషులను, స్త్రీలను బిడ్డలను గూర్చి మీ రేల దేవుని మార్గమందు యుద్ధము చేయరు. మీకేమైనది.

76. అల్లజీన-ఆమనూ-యుఖాతిలూన-ఫీ-సబీలిల్లాహి-వల్లజీన-కఫరూ-యుఖాతిలూన-ఫీ-సబీలిత్-తాగూతి-ఫఖాతిలూ-ఔలియా-అష్- షైతాని-ఇన్న-కైదష్--షైతాని-కాన-జఈఫా. 77. అలమ్-తర-ఇలల్లజీన-ఖీల-లహుమ్-కుఫ్-పూ-ఐదియకుమ్-వ-అఖీముస్-సేలాత-వ-ఆతుజ్-జకాత-ఫలమ్మా-కుతిబ-అలైహిముల్-ఖితాలు-ఇజా-ఫరీఖుమ్-మిన్‌హుమ్-యఖ్‌షౌ-నన్నాన-క-ఖష్-యతిల్లాహి-ఔ-అషద్ద-ఖష్-యతన్-వఖాలూ-రబ్బనా-లిమ-కతబ్‌త-అలైనల్-ఖితాల-లౌలా-అఖ్-ఖర్తనా-ఇలా-అజలిన్-ఖరీబిన్-ఖుల్-మతాఉద్-దున్యా-ఖలీలున్-వల్-ఆఖిరతు-ఖైరుల్-లిమనిత్-తఖా. వలా-తుజ్ లమూన-ఫతీలా. 78. ఐనమా-తకూనూ-యుద్-రిక్-కుముల్-మౌతు-వలౌ-కున్తుమ్. ఫీ బురూజిమ్-ముషయ్యదతిన్-వ ఇన్-తుసీబ్-హుమ్-హసనతున్-యఖూలూ-హాజిహీ-మిన్-ఇన్దిల్లాహి-వ ఇన్-తుసిబ్-హుమ్-సయ్యి-అతున్-యఖూలూ-హాజిహీ-మిన్-ఇన్దిక-ఖుల్-కుల్లుమ్-మిన్-ఇన్దిల్లాహి-ఫమా-లి హా-ఉలా ఇల్-ఖౌమి-లాయకా-దూన-యఫ్-ఖహూన-హదీసా. 79. మా-అసాబక-మిన్-హసనతిన్-ఫమినల్లాహి-వమా-అసాబక-మిన్ సయ్యి-అతిన్-ఫమిన్- నఫ్‌సిక-వ-అర్-సల్నాక-లిన్నాసి-రసూలన్-వకఫా-బిల్లాహి-షమీదా. 80. మన్-యుతి-ఇర్-రసూల-ఫఖద్-అతా-అల్లాహ-వ-మన్-తవల్లా-ఫమా-అర్-సల్నాక-అలైహిమ్-హఫీజా.

والمحصنت ۵ ۹۱ النسآء ۴

الَّذِيْنَ اٰمَنُوْا يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ اللّٰهِ ۚ وَالَّذِيْنَ كَفَرُوْا
يُقَاتِلُوْنَ فِيْ سَبِيْلِ الطَّاغُوْتِ فَقَاتِلُوْٓا اَوْلِيَآءَ الشَّيْطٰنِ ۚ
اِنَّ كَيْدَ الشَّيْطٰنِ كَانَ ضَعِيْفًا ﴿۷۶﴾ اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ قِيْلَ ع
لَهُمْ كُفُّوْٓا اَيْدِيَكُمْ وَاَقِيْمُوا الصَّلٰوةَ وَاٰتُوا الزَّكٰوةَ ۚ فَلَمَّا كُتِبَ
عَلَيْهِمُ الْقِتَالُ اِذَا فَرِيْقٌ مِّنْهُمْ يَخْشَوْنَ النَّاسَ كَخَشْيَةِ
اللّٰهِ اَوْ اَشَدَّ خَشْيَةً ۚ وَقَالُوْا رَبَّنَا لِمَ كَتَبْتَ عَلَيْنَا الْقِتَالَ ۚ لَوْ
لَآ اَخَّرْتَنَآ اِلٰٓى اَجَلٍ قَرِيْبٍ ۗ قُلْ مَتَاعُ الدُّنْيَا قَلِيْلٌ ۚ وَالْاٰخِرَةُ
خَيْرٌ لِّمَنِ اتَّقٰى ۚ وَلَا تُظْلَمُوْنَ فَتِيْلًا ﴿۷۷﴾ اَيْنَ مَا تَكُوْنُوْا
يُدْرِكْكُّمُ الْمَوْتُ وَلَوْ كُنْتُمْ فِيْ بُرُوْجٍ مُّشَيَّدَةٍ ۗ وَاِنْ تُصِبْهُمْ
حَسَنَةٌ يَّقُوْلُوْا هٰذِهٖ مِنْ عِنْدِ اللّٰهِ ۚ وَاِنْ تُصِبْهُمْ سَيِّئَةٌ
يَّقُوْلُوْا هٰذِهٖ مِنْ عِنْدِكَ ۗ قُلْ كُلٌّ مِّنْ عِنْدِ اللّٰهِ ۗ فَمَالِ
هٰٓؤُلَآءِ الْقَوْمِ لَا يَكَادُوْنَ يَفْقَهُوْنَ حَدِيْثًا ﴿۷۸﴾ مَآ اَصَابَكَ مِنْ
حَسَنَةٍ فَمِنَ اللّٰهِ ۫ وَمَآ اَصَابَكَ مِنْ سَيِّئَةٍ فَمِنْ نَّفْسِكَ ۚ وَاَرْسَلْنٰكَ
لِلنَّاسِ رَسُوْلًا ۚ وَكَفٰى بِاللّٰهِ شَهِيْدًا ﴿۷۹﴾ مَنْ يُّطِعِ الرَّسُوْلَ
فَقَدْ اَطَاعَ اللّٰهَ ۚ وَمَنْ تَوَلّٰى فَمَآ اَرْسَلْنٰكَ عَلَيْهِمْ حَفِيْظًا ﴿۸۰﴾ ط

منزل ۱

76. విశ్వాసులైనవారు దేవుని మార్గమందు యుద్ధము చేయుదురు. అవిశ్వాసులైనవారు సైతానుమార్గమందు యుద్ధము చేయుదురు. కావున మీరు (ఓ విశ్వాసులారా!) సైతాను స్నేహితులపై యుద్ధము చేయుఁడు. నిశ్చయముగ సైతాను కుట్ర బలహీనమైనది. 77. మీ చేతులను ఆఁపుకొనుఁడు. నమాజు స్థిరముగా చేయుఁడు. జకాతు దానము చేయుఁడు. అని ఎవరికి సెలవు గలిగినదో వారికి మరల మీరు యుద్ధము చేయుఁడు అని విధింపఁబడగా వారి లోని కొందఱు దేవునికి భయపడుటకంటె హెచ్చుగా ప్రజలకు భయపడసాగిరి. ఓ మా ప్రభువా! మాకు యుద్ధధర్మమునెందులకు విధించితివి. ఎందులకు మమ్ము కొంతకాలము వదలిపెట్టక పోతివి అని పలుకసాగినట్టివారిని నీవు చూడలేదా! ఇహలోకములోని లాభము కొంచెమే. భయభక్తులు గలవారికి పరలోకము చాల శ్రేష్టమైనది. అందు మీకు రవంతయు అన్యాయము జరుగనేరదు అని పలుకుము. 78. మీ రెచ్చట నుండినను మీకు చావు వచ్చియే తీరును. మీరు గొప్ప కోట బురుజులలోనున్నను చావువచ్చును. ప్రజలు తమకు నేదైన మేలుగలిగినచో "ఇది దేవునివలన లభించినది" అని పలుకుదురు. వారి కేదైన కీడు గలిగినచో "ఇది నీ వలన గలిగినది" అని పలుకుదురు. "సర్వము దేవునివలననే గలుగుచున్నది" అని ఓ ప్రవక్తా! పలుకుము. వారికేమైనది? వారేమాటనైనను గ్రహింపకున్నారు. 79. నీకుఁగలుగు మేలు దేవునివలననే. నీకుఁగలుగు కీడు నీ యాత్మవలననే. మేము నిన్ను ప్రజలకు ప్రవక్తగా పంపియున్నాము, దీనికి దేవుని సాక్ష్యమే చాలును. 80. ఎవఁడు ప్రవక్తకు విధేయుడగునో అతఁడు దేవునికి విధేయుఁడాయెను. తిరస్కరించువారిపై మేము నిన్ను రక్షకునిగా పంపలేదు.

81. వ-యఖూలూన-తాఅతున్-ఫఇజా-బరజూ-మిన్-ఇన్-
దిక-బయ్యత-తా ఇ-ఫతుమ్-మిన్- హుమ్-గై రల్ల జీ-
తఖూలు-వల్లాహు-యక్తుబు-మా-యుబయ్యి-తూన-
ఫఅత్-రిజ్-అన్-హుమ్-వ-తవక్కల్-అలల్లాహి-వకఫా-
బిల్లాహి-వకీలా. 82. అఫలా-యత-దబ్బరూనల్-ఖుర్-
ఆన-వలౌ-కాన-మిన్-ఇన్ది-గై రిల్లాహి-ల-వజదూ-
ఫీహిఖ్-తిలాఫన్-కసీరా. 83. వఇజా-జాఅహుమ్-
అమ్రుమ్-మినల్-అమ్ని-అవిల్-ఖౌఫి-అజాఊ-బిహీ-
వలౌ-రద్దూహు-ఇలర్-రసూలి-వఇలా-ఉలిల్-అమ్రి-మిన్-
హుమ్-ల-అలి-మహుల్-లజీన-యస్తమ్-బితూనహూ-
మిన్-హుమ్-వలౌలా-ఫజ్లుల్లాహి-అలై కుమ్-
వరహ్మతుహూ-లత్-తబత్-తుముష్-షైతాన-ఇల్లా-ఖలీలా.
84. ఫ-ఖాతిల్-ఫీ-సబీలిల్లాహి-లాతు కల్లఫు-ఇల్లానఫ్సక-
వ-హర్రిజిల్-మూమినీన-అసల్లాహు-అన్-యకుఫ్ఫ-
బాసల్లజీన-కఫరూ-వల్లాహు-అషద్దు-బాసన్-వ-అషద్దు-
తన్కీలా. 85. మన్-యష్-ఫఅ్-షఫా-అతన్--హసనతన్-
యకుల్-లహూ-నసీ-బుమ్-మిన్-హా-వ-మన్ యష్-ఫఅ్-
షషా-అతన్-సయ్యి-అతన్-యకుల్-లహూ-కిఫ్లుమ్-
మిన్హా వ-కానల్లా-హు-అలా-కుల్లిషై-ఇమ్-ముఖీతా. 86.
వ-ఇజా-హుయ్యీతుమ్-బితహీయ్యతిన్-ఫహయ్యూ-బి-
అహ్-సన-మిన్ హా-ఔ-రుద్దూహా-ఇన్నల్లాహ-కాన-అలా-
కుల్లి షై-ఇన్- హసీబా. 87. అల్లాహు-లా-ఇలాహ-ఇల్లా-
హువ-లయజ్-మ-అన్న కుమ్-ఇలా-యౌమిల్-
ఖియామతి-లారైబ-ఫీహి-వమన్-అస్-దఖు-మినల్లాహి-
హదీసా.

والمحصنٰت ٥ ٩٢ النسآء ٤

وَيَقُولُونَ طَاعَةٌ فَإِذَا بَرَزُوا مِنْ عِنْدِكَ بَيَّتَ طَآئِفَةٌ
مِّنْهُمْ غَيْرَ الَّذِي تَقُولُ ۖ وَاللَّهُ يَكْتُبُ مَا يُبَيِّتُونَ ۖ فَأَعْرِضْ
عَنْهُمْ وَتَوَكَّلْ عَلَى اللَّهِ ۚ وَكَفَىٰ بِاللَّهِ وَكِيلًا ﴿٨١﴾ أَفَلَا يَتَدَبَّرُونَ
الْقُرْآنَ ۚ وَلَوْ كَانَ مِنْ عِنْدِ غَيْرِ اللَّهِ لَوَجَدُوا فِيهِ اخْتِلَافًا
كَثِيرًا ﴿٨٢﴾ وَإِذَا جَآءَهُمْ أَمْرٌ مِّنَ الْأَمْنِ أَوِ الْخَوْفِ أَذَاعُوا بِهِ ۖ
وَلَوْ رَدُّوهُ إِلَى الرَّسُولِ وَإِلَىٰ أُولِي الْأَمْرِ مِنْهُمْ لَعَلِمَهُ الَّذِينَ
يَسْتَنْبِطُونَهُ مِنْهُمْ ۗ وَلَوْلَا فَضْلُ اللَّهِ عَلَيْكُمْ وَرَحْمَتُهُ لَاتَّبَعْتُمُ
الشَّيْطَانَ إِلَّا قَلِيلًا ﴿٨٣﴾ فَقَاتِلْ فِي سَبِيلِ اللَّهِ ۚ لَا تُكَلَّفُ إِلَّا
نَفْسَكَ ۚ وَحَرِّضِ الْمُؤْمِنِينَ ۖ عَسَى اللَّهُ أَنْ يَكُفَّ بَأْسَ الَّذِينَ
كَفَرُوا ۚ وَاللَّهُ أَشَدُّ بَأْسًا وَأَشَدُّ تَنْكِيلًا ﴿٨٤﴾ مَنْ يَشْفَعْ شَفَاعَةً
حَسَنَةً يَكُنْ لَهُ نَصِيبٌ مِّنْهَا ۖ وَمَنْ يَشْفَعْ شَفَاعَةً سَيِّئَةً يَكُنْ
لَهُ كِفْلٌ مِّنْهَا ۗ وَكَانَ اللَّهُ عَلَىٰ كُلِّ شَيْءٍ مُّقِيتًا ﴿٨٥﴾ وَإِذَا حُيِّيتُمْ
بِتَحِيَّةٍ فَحَيُّوا بِأَحْسَنَ مِنْهَا أَوْ رُدُّوهَا ۗ إِنَّ اللَّهَ كَانَ عَلَىٰ
كُلِّ شَيْءٍ حَسِيبًا ﴿٨٦﴾ اللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ۚ لَيَجْمَعَنَّكُمْ إِلَىٰ يَوْمِ
الْقِيَامَةِ لَا رَيْبَ فِيهِ ۗ وَمَنْ أَصْدَقُ مِنَ اللَّهِ حَدِيثًا ﴿٨٧﴾ ع

منزل ١

81. వారు నీకు విధేయులమైతిమి అని పలుకుదురు. ఆ పిదప నీ యొద్దనుండి వెళ్ళిపోయినపుడు వారిలో కొందఱు రాత్రివేళ నీతో పలికిన దానికి విరుద్ధముగా తమలో తాము ఆలోచన చేయుదురు. వారు ఆలోచన చేయునది దేవుఁడే వ్రాసియుంచుచున్నాఁడు. కావున వారినుండి ముఖమును త్రిప్పికొనుము. దేవునిపై ఆధారపడి యుండుము. కార్యములు నెఱవేర్చుటకు దేవుఁడే చాలును. 82. వారు ఖురానును గూర్చి యోచింపరా! అది దేవుని వలన గాక యితరుల నుండి వచ్చియున్నచో అందు చాల తారతమ్యము లుండి యుండును. 83. వారియొద్దకు శాంతివార్తగాని, భయవార్తగాని వచ్చినచో వారు దానిని చాటుదురు. వారు ఆ వార్తను ప్రవక్తకును తమ అధికారులకును అందఁజేసియుండినచో వారిలో దానిఁగూర్చి విచారింపఁగలవారు తెలిసికొందురు. మీపై దేవుని అనుగ్రహమును ఆతని కృపయును లేకుండినచో కొందరు తప్ప మిగిలిన వారు. సైతానును అనుసరించి యుందురు. 84. కావున నీవు దేవునిమార్గమందు యుద్ధము సలుపుము. నీపై నీ యాత్మ బాధ్యత మాత్రము గలదు. ముసల్మానులను (యుద్ధమునకు) ప్రేరేపింపుము. శీఘ్రముగానే దేవుఁడు అవిశ్వాసుల యుద్ధము ఆఁపివేయును. దేవుఁడు యుద్ధములోను చాల కఠినుఁడు. శిక్షించుటలోను చాల కఠినుఁడు. 85. ఎవఁడు మంచి సిఫారసు చేయునో అందు వానికి నొకభాగము లభించును. ఎవఁడు చెడ్డ సిఫారసు చేయునో అందు వానికి నొకభాగము లభించును. దేవుఁడు సర్వముపై శక్తిగలవాఁడు. 86. ఎవరైన మిమ్ము దీవించినచో, మీరును దానికంటె మేలుగా దీవింపుఁడు. లేక అదే దీవెన తిరిగి పలుకుఁడు. నిశ్చయముగ దేవుఁడు ప్రతి విషయమును గణించువాఁడు. 87. అల్లాః తప్ప వేఱు దేవుఁడు లేఁడు. నిశ్చయముగా ఆతఁడు మిమ్ము పునరుత్థాన దినమునందు సమావేశపరచును. అందెట్టి సందేహములేదు. దేవుని వాక్కు కంటె నెవరి వాక్కుసత్యమైనది గలదు?

88. ఫమా-లకుమ్-ఫిల్-మునాఫిఖీన-ఫిఅతైని-వల్లాహు-అర్-కసహుమ్-బిమా-కసబూ-అ-తురీదూన-అన్-తహ్దూ-మన్-అజల్-లల్లాహు-వమన్-యుజ్-లి-లిల్లాహు-ఫలన్-తజిద-లహూ-సబీలా. 89. వద్దూ-లౌతక్-ఫురూన కమా-కఫరూ-ఫత-కూనూన-సవా-అన్- ఫలాతత్-తఖిజూ-మిన్-హుమ్-ఔలియాఅ-హత్తా-యుహాజిరూ-ఫీ-సబీలిల్లాహి-ఫ-ఇన్-తవల్-లౌ-ఫఖుజూ హుమ్-వఖ్-తులూహుమ్-హైసు-వజత్-తుమూ హుమ్-వ-లాతత్-తఖిజూ మిన్హుమ్-వ-లియ్యాన్-వలా-నసీరా. 90. ఇల్-లల్లజీన-యసిలూన-ఇలా-ఖౌమిమ్-బైనకుమ్-వబైన హుమ్-మీసాఖున్-ఔ-జా-ఊ కుమ్-హసిరత్-సుదూరుహుమ్-అన్యుఖాతి-లూకుమ్-ఔ-యుఖాతిలూ-ఖౌమహుమ్-వలౌ-షా-అల్లాహు-లసల్లత-హుమ్-అలైకుమ్-ఫల-ఖాతలూకుమ్-ఫ-ఇనిత్-తజలూ-కుమ్-ఫలమ్-యుఖాతి-లూకుమ్-వ-అల్-ఖౌ-ఇలైకుముస్-సలమ-ఫమా-జఅ-లల్లాహు-లకుమ్-అలైహిమ్-సబీలా. 91. స-తజిదూన-ఆఖరీన-యురీదూన-అన్-యామనూకుమ్-వ-యామనూ-ఖౌ-మహుమ్-కుల్లమా-రుద్దూ-ఇలల్-ఫిత్-నతి-ఉర్కిసూ-ఫీహా-ఫ ఇల్-లమ్-యత్-త-జిలూ-కుమ్-వ-యుల్- ఖూ ఇలై-కుముస్-సలమ-వ-యకుఫ్ఫూ-అయ్‌ది-యహుమ్-ఫ-ఖుజూహుమ్-వఖ్‌తు -లూహుమ్-హైసు-సఖిఫ్-తుమూ-హుమ్-వ-ఉలా-ఇకుమ్-జఅల్నా-లకుమ్-అలైహిమ్-సుల్-తానమ్-ముబీనా.

النسآء ٤ ۹۳ والمحصنت ٥

فَمَا لَكُمْ فِي الْمُنٰفِقِيْنَ فِئَتَيْنِ وَاللّٰهُ اَرْكَسَهُمْ بِمَا كَسَبُوْا
اَتُرِيْدُوْنَ اَنْ تَهْدُوْا مَنْ اَضَلَّ اللّٰهُ ؕ وَمَنْ يُّضْلِلِ اللّٰهُ
فَلَنْ تَجِدَ لَهٗ سَبِيْلًا ﴿۸۸﴾ وَدُّوْا لَوْ تَكْفُرُوْنَ كَمَا كَفَرُوْا
فَتَكُوْنُوْنَ سَوَآءً فَلَا تَتَّخِذُوْا مِنْهُمْ اَوْلِيَآءَ حَتّٰى يُهَاجِرُوْا
فِيْ سَبِيْلِ اللّٰهِ ؕ فَاِنْ تَوَلَّوْا فَخُذُوْهُمْ وَاقْتُلُوْهُمْ حَيْثُ
وَجَدْتُّمُوْهُمْ ۪ وَلَا تَتَّخِذُوْا مِنْهُمْ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿۸۹﴾ اِلَّا
الَّذِيْنَ يَصِلُوْنَ اِلٰى قَوْمٍۢ بَيْنَكُمْ وَبَيْنَهُمْ مِّيْثَاقٌ اَوْ
جَآءُوْكُمْ حَصِرَتْ صُدُوْرُهُمْ اَنْ يُّقَاتِلُوْكُمْ اَوْ يُقَاتِلُوْا
قَوْمَهُمْ ؕ وَلَوْ شَآءَ اللّٰهُ لَسَلَّطَهُمْ عَلَيْكُمْ فَلَقٰتَلُوْكُمْ ۚ فَاِنِ
اعْتَزَلُوْكُمْ فَلَمْ يُقَاتِلُوْكُمْ وَاَلْقَوْا اِلَيْكُمُ السَّلَمَ ۙ فَمَا
جَعَلَ اللّٰهُ لَكُمْ عَلَيْهِمْ سَبِيْلًا ﴿۹۰﴾ سَتَجِدُوْنَ اٰخَرِيْنَ
يُرِيْدُوْنَ اَنْ يَّاْمَنُوْكُمْ وَيَاْمَنُوْا قَوْمَهُمْ ؕ كُلَّمَا رُدُّوْٓا اِلَى
الْفِتْنَةِ اُرْكِسُوْا فِيْهَا ۚ فَاِنْ لَّمْ يَعْتَزِلُوْكُمْ وَيُلْقُوْٓا اِلَيْكُمُ
السَّلَمَ وَيَكُفُّوْٓا اَيْدِيَهُمْ فَخُذُوْهُمْ وَاقْتُلُوْهُمْ حَيْثُ
ثَقِفْتُمُوْهُمْ ؕ وَاُولٰٓئِكُمْ جَعَلْنَا لَكُمْ عَلَيْهِمْ سُلْطٰنًا مُّبِيْنًا ﴿۹۱﴾

منزل ١

88. ఓ ముసల్మానులారా! మీకేమైనది. మీరు వంచకుల విషయమున రెండు సంఘములుగ చీలిపోయినారు. దేవు(డు వారు చేసిన కర్మల వలన వారిని మరలించెను. ఏమి మీరు దేవు(డు ఎవరిని సన్మార్గమునుండి తప్పించెనో వారిని సన్మార్గమునకు(దేగోరుచున్నారా! దేవు(డు ఎవరిని సన్మార్గము నుండి తప్పించునో వారికి(గాను నీవు మార్గము పొంద(జాలవు. 89. తాము అవిశ్వాసులైనట్లు మీరు అవిశ్వాసులై తమకు సమానులై పోవలెనని వారు కోరుచున్నారు. కావున వారు తమ గృహములను విడిచి దేవుని మార్గమందు బయలుదేఱి రానంతవఱకు వారిలో నెవ్వరితోనైనను మీరు సఖ్యము చేసికొనకు(డు. ఆ పిదప వారు తిరస్కరించినచో వారిని పట్టుకొను(డు. వారు మీ కెచ్చట దొరుకుదురో అచ్చటనే వారిని వధింపు(డు. వారిలో ఎవ్వని నైనను స్నేహితునిగా(గాని సహాయునిగా(గాని చేసికొనకు(డు. 90. కాని మీరు ఎవరితో ఒడంబడిక చేసికొని యున్నారో వారితో కలిసికొన్న వారినిగాని లేక ఎవరు మీతో(గాని తమ కులము వారితో(గాని యుద్ధము చేయుటకు తమ హృదయములందు సంకటపడుచు మీ యొద్దకు వచ్చెదరో అట్టి వారిని మీరుపట్టకు(డు. మఱియు చంపకు(డు. దేవు(డు కోరినచో మీకంటె వారి కెక్కువ బలమిచ్చియుండును. అపుడు వారు మీతో యుద్ధము చేసియుందురు. కావున వారు మిమ్ము విడిచిపోయి మీతో యుద్ధము చేయక మీతో సంధి చేసికొన్నచో (వారిని వధించుటకు) దేవు(డు మీకు త్రోవ నొస(గలేదు. 91. మీ నుండియు తమ కులమువారి నుండియు రక్షణ పొంద(గోరునట్టి యితర వంచక జనులను మీరు చూచెదరు. సమయము దొరకునపుడెల్ల ఉపద్రవములు వారు కల్పింతురు. కావున వారు మిమ్ము వదలక మీతో సంధిచేసికొనక తమ చేతులను (యుద్ధము నుండి) ఆ(పుకొనక యున్నచో వారిని పట్టుకొను(డు. వారు మీ కెచ్చట దొరకుదురో అచ్చట వారిని చంపు(డు. వారిని(గూర్చి మీకు స్పష్టమైన సనదు ఇచ్చియున్నాము.

92. వ-మాకాన-లిమూ-మినిన్-అన్-యఖ్తుల-మూమినన్ ఇల్లా-ఖతఅన్-వ మన్- ఖతల-మూమినన్-ఖతఅన్-ఫతహ్రీరు-రఖబతిమ్-మూమినతిన్-వదియతుమ్-ముసల్లమతున్-ఇలా-అహ్‌లిహీ-ఇల్లా-అన్-యస్-సద్దఖూ-ఫఇన్-కాన-మిన్-ఖౌమిన్-అదువ్విల్-లకుమ్-వహువ-మూమినున్-ఫతహ్రీరు రఖబతిమ్-మూమి నతిన్-వఇన్-కాన -మిన్-ఖౌమిమ్ - బైనకుమ్-వ బైనహుమ్-మీసాఖున్-ఫ-దియతుమ్-ముసల్ల-మతున్-ఇలా-అహ్-లిహీ-వతహ్రీరు-రఖబతిమ్-మూమినతిన్-ఫమల్-లమ్-యజిద్-ఫ సియాము-షహ్‌రైని-ముత-తాబిఐని-తౌబతమ్-మినల్లాహి-వ-కానల్లాహు-అలీమన్-హకీమా. 93. వమన్-యఖ్-తుల్-మూమినమ్-ముతఅమ్మిదన్-ఫజజా-ఉహూ-జహన్నము-ఖాలిదన్-ఫీహా-వ-గజిబల్లాహు-అలైహి-వ-లఅనహూ-వ-అ-అద్ద-లహూ-అజాబన్-అజీమా. 94. యాఅయ్యు హల్లజీన-ఆమనూ-ఇజా-జరబ్ తుమ్-ఫీ-సబీలిల్లాహి-ఫత బయ్యనూ-వలా తఖూలూ-లిమన్-అల్‌ఖా-ఇలైకుముస్-సలామ-లస్త-మూమి-నన్-తబ్‌తగూన-అరజల్-హయాతిద్-దున్యా-ఫఇన్-దల్లాహి-మగానిము-కసీ రతున్-కజాలిక-కున్తుమ్-మిన్-ఖబ్లు-ఫమన్న ల్లాహు-అలైకుమ్-ఫతబయ్యనూ-ఇన్నల్లాహ-కాన-బిమా-తఅ్‌మ లూన-ఖబీరా. 95. లాయస్‌త-విల్-ఖాఇదూన-మినల్-మూమినీన-గైరు-ఉలిజ్-జరరి-వల్-ముజాహిదూన ఫీ సబీల్లాహి-బి-అమ్వాలి-హిమ్-వ-

والمحصنت ٥ ٩٤ النسآء ٤

وما كان لمؤمن ان يقتل مؤمنا الا خطا ومن قتل مؤمنا خطا
فتحرير رقبة مؤمنة ودية مسلمة الى اهله الا ان يصدقوا فان
كان من قوم عدو لكم وهو مؤمن فتحرير رقبة مؤمنة وان
كان من قوم بينكم وبينهم ميثاق فدية مسلمة الى اهله و
تحرير رقبة مؤمنة فمن لم يجد فصيام شهرين متتابعين
توبة من الله وكان الله عليما حكيما ﴿٩٢﴾ ومن يقتل مؤمنا متعمدا
فجزآؤه جهنم خالدا فيها وغضب الله عليه ولعنه واعد له
عذابا عظيما ﴿٩٣﴾ يايها الذين امنوا اذا ضربتم في سبيل الله
فتبينوا ولا تقولوا لمن القى اليكم السلم لست مؤمنا تبتغون
عرض الحيوة الدنيا فعند الله مغانم كثيرة كذلك كنتم من
قبل فمن الله عليكم فتبينوا ان الله كان بما تعملون خبيرا ﴿٩٤﴾
لا يستوي القاعدون من المؤمنين غير اولي الضرر والمجاهدون
في سبيل الله باموالهم وانفسهم فضل الله المجهدين
باموالهم وانفسهم على القعدين درجة وكلا وعد الله
الحسنى وفضل الله المجهدين على القعدين اجرا عظيما ﴿٩٥﴾

منزل ١

92. పొరపాటుతో తప్ప ఒక ముసల్మానుఁడు మఱొక ముసల్మానును చంపఁడు. ఎవఁడైన పొరపాటుతో ఒక ముసల్మానును చంపినచో అతఁడు ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా (ఆజాద్)చేయవలెను. హత్యకు పరిహారధనము వధింపఁబడిన వాని యింటివారికి నొసంగవలెను. కాని వారు క్షమించినచో (అక్కఱలేదు). వధింపఁబడినవాఁడు ముసల్మానుఁడై మీ శత్రువులకు చేరినవాఁడైనచో ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా చేయవలెను. వధింపఁబడినవాఁడు మీరు ఒడంబడిక గావించుకొని యున్న జనులకు చేరినవాఁడైనచో హత్యకు పరిహారధనము అతని యింటివారి కిచ్చివేయవలెను. మఱియు ఒక ముసల్మాను బానిసను స్వతంత్రునిగా చేయవలెను. శక్తిలేనివాఁడు వరుసగ రెండు నెలలు ఉపవాసముండవలెను. ఇది దేవుఁడు క్షమించుటకుఁగాను విధించెను. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 93. ఎవఁడు కావలెనని యుద్దేశించి ముసల్మానును చంపునో వానికి శిక్ష నరకము. అందువాఁడు చిరకాలముండును. వానిపై దేవుని కోపమును శాపమును గలుగును. వానికొఱకు ఘోరబాధ సిద్ధమై యున్నది. 94. ఓ విశ్వాసులారా! మీరు దేవుని మార్గమందు (యుద్ధమునకై) ప్రయాణమైనపుడు బాగుగ విచారింపుఁడు. మీకు సలాముచేసిన వానిని నీవు ముసల్మానుఁడవు కావు అని చెప్పకుఁడు. ఇహలోక జీవిత ఫలములను మీరు కోరుచున్నారా! దేవునియొద్ద అనేక ఫలితము (గనీమతు) లున్నవి. దీనికి పూర్వము మీరును ఇటులే యుంటిరి. ఆ పిదప దేవుఁడు మిమ్ము అనుగ్రహించెను. కావున విచారింపుఁడు. నిశ్చయముగ దేవునికి మీరు చేయనది తెలియును. 95. ఎట్టి లోపములు లేక యింట కూర్చుండు ముసల్మానులును, తమ ధనమును ప్రాణమును వినియోగించి దేవుని మార్గ మందు ధర్మయుద్ధము సలుపు ముసల్మానులును సమానులు కారు. ఎవరు తమ ధనమును ప్రాణమును వినియోగించి ధర్మయుద్ధము సలుపుదురో వారికి దేవుఁడు ఇంట కూర్చుండియుండు వారికంటె గొప్ప పదవి

అన్-ఫుసిహిమ్-ఫజ్-జలల్లాహుల్-ముజాహి దీన-బి-అమ్వ్యాలిహిమ్-వఅన్-ఫుసిహిమ్-తలల్-ఖాఇదీన-దరజతన్-వకుల్లన్-వ-తదల్లాహుల్-హుస్నా-వ-ఫజ్-జలల్లాహుల్-ముజాహి-దీన-తలల్-ఖాఇదీన-అజ్రన్-తజీమా. 96. దరజాతిమ్-మిన్ హు-వ-మగ్-ఫిరతన్-వరహ్మతన్-వకానల్లాహు-గఫూరర్-రహీమా 97. ఇన్నల్లజీన-తవఫ్-ఫాహుముల్-మలాఇకతు-జాలిమీ-అన్-ఫుసి-హిహ్-ఖాలూ-ఫీమ-కున్తుమ్-ఖాలూ-కున్నా-ముస్-తజ్-అఫీన-ఫిల్-అర్జి ఖాలూ-అలమ్-తకున్-అర్జుల్లాహి-వాసితతన్-ఫ-తుహా-జిరూ-ఫీహా-ఫ-ఉలాఇక-మావాహుమ్-జహన్నము-వసా అత్-మసీరా. 98. ఇల్-లల్-ముస్తజ్-తఫీన-మినర్-రిజాలి-వన్-నిసాఇ-వల్-విల్దాని-లా-యస్-త తీఊన-హీలతన్-వలా-యహ్-తదూన-సబీలా. 99. ఫ-ఉలాఇక-తసల్లాహు-అన్-యత్-ఫు-వ-అన్-హుమ్-వకానల్లాహు-తఫువ్వన్-గఫూరా. 100. వమన్-యుహాజిర్-ఫీ-సబీలిల్లాహి-యజిద్-ఫిల్-అర్జి-మురాగమన్-కసీరన్-వసతతన్-వ-మన్-యఖ్రుజ్-మిన్-బైతిహీ-ముహాజిరన్-ఇలల్లాహి-వరసూలిహీ-సుమ్మ-యుద్-రిక్ హుల్-మౌతు-ఫఖద్-వఖత-అజ్రుహూ-తలల్లాహి-వ-కానల్లాహు-గఫూరర్-రహీమా. 101. వ-ఇజా-జరబ్తుమ్-ఫిల్-అర్జి-ఫలైస-అలైకుమ్-జనాహున్-అన్-తఖ్-సురూ-మినస్-సలాతి-ఇన్-ఖిఫ్‌తుమ్-అన్ యఫ్-తిన-కుముల్ల జీన-క ఫరూ-ఇన్నల్-కాఫిరీన-కానూ-లకుమ్-తదువ్వమ్-ముబీనా.

دَرَجٰتٍ مِّنْهُ وَمَغْفِرَةً وَّرَحْمَةً ۚ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ۝ اِنَّ الَّذِيْنَ تَوَفّٰىهُمُ الْمَلٰٓئِكَةُ ظَالِمِيْٓ
اَنْفُسِهِمْ قَالُوْا فِيْمَ كُنْتُمْ ۗ قَالُوْا كُنَّا مُسْتَضْعَفِيْنَ
فِي الْاَرْضِ ۗ قَالُوْٓا اَلَمْ تَكُنْ اَرْضُ اللّٰهِ وَاسِعَةً فَتُهَاجِرُوْا
فِيْهَا ۗ فَاُولٰٓئِكَ مَاْوٰىهُمْ جَهَنَّمُ ۗ وَسَآءَتْ مَصِيْرًا ۝
اِلَّا الْمُسْتَضْعَفِيْنَ مِنَ الرِّجَالِ وَالنِّسَآءِ وَالْوِلْدَانِ
لَا يَسْتَطِيْعُوْنَ حِيْلَةً وَّلَا يَهْتَدُوْنَ سَبِيْلًا ۝
فَاُولٰٓئِكَ عَسَى اللّٰهُ اَنْ يَّعْفُوَ عَنْهُمْ ۗ وَكَانَ اللّٰهُ
عَفُوًّا غَفُوْرًا ۝ وَمَنْ يُّهَاجِرْ فِيْ سَبِيْلِ اللّٰهِ يَجِدْ
فِي الْاَرْضِ مُرٰغَمًا كَثِيْرًا وَّسَعَةً ۗ وَمَنْ يَّخْرُجْ
مِنْ بَيْتِهٖ مُهَاجِرًا اِلَى اللّٰهِ وَرَسُوْلِهٖ ثُمَّ يُدْرِكْهُ
الْمَوْتُ فَقَدْ وَقَعَ اَجْرُهٗ عَلَى اللّٰهِ ۗ وَكَانَ اللّٰهُ غَفُوْرًا
رَّحِيْمًا ۝ وَاِذَا ضَرَبْتُمْ فِي الْاَرْضِ فَلَيْسَ عَلَيْكُمْ
جُنَاحٌ اَنْ تَقْصُرُوْا مِنَ الصَّلٰوةِ ۖ اِنْ خِفْتُمْ اَنْ يَّفْتِنَكُمُ
الَّذِيْنَ كَفَرُوْا ۗ اِنَّ الْكٰفِرِيْنَ كَانُوْا لَكُمْ عَدُوًّا مُّبِيْنًا ۝

నొసంగియున్నాఁడు. అతఁడు అందఱకును మంచి వాగ్దానము చేసియున్నాఁడు. ఇంట కూర్చుండు వారికంటె ధర్మయద్ధము సలుపు వారి పుణ్యఫలితము దేవుఁడు హెచ్చుగాఁజేసియున్నాడు. 96. ఆతని యొద్ద నుండి వారికి గొప్ప పదవులును, మన్నింపును, కృపయును గలుగును. దేవుఁడు క్షమించువాఁడు. దయాళువు. 97. ఎవరు తమ యాత్మలకు అన్యాయము చేసికొనిరో వారి ప్రాణములను దేవదూతలు తీయునపుడు మీరే స్థితిలో నుంటిరి అని వారి నడుగఁగా వారు "మేము బలహీనులముగా దేశములో నుంటిమి" అని పలుకుదురు. అపుడు దేవదూతలు "దేవుని భూమి విశాలమైనదిగా లేకుండెనా! మీరు మీ జన్మభూమిని వదలి అందుపోయి యుండవలసినది" గదా అని పలుకుదురు. కావున అట్టివారి నివాసము నరకము. అది చాలు చెడ్డ స్థలము. 98. కాని ఎట్టి ప్రయత్నము చేయఁజాలక, ఎట్టిదారియు పొందఁజాలక నిజముగ బలహీనులుగనున్న పురుషులను, స్త్రీలను, బిడ్డలను. 99. దేవుఁడు సమీపములోనే క్షమించును. దేవుఁడు క్షమించువాఁడు అనుగ్రహించువాఁడు. 100. దేవుని మార్గమందు ఎవఁడు తన జన్మభూమిని వదలిపోవునో అతఁడు భూమి మీఁద చాల స్థలమును సంపత్సౌకర్యములును పొందును. ఎవఁడు తనయింటిని వదలి దేవునియొక్కయు ఆతని ప్రవక్తయొక్కయు సన్నిధికిపోవలెనని బయలుదేఱిన పిదప ఆతనికి చావు వచ్చునో అతని పుణ్యపలితము దేవునియొద్ద స్థిరమాయెను. దేవుఁడు క్షమించువాఁడు దయాళువు. 101. మీరు భూమిపై ప్రయాణము చేయునపుడు మిమ్ము అవిశ్వాసులు హింసింతురు. అనుభయమున్నచో, మీరు నమాజులో కొంతభాగము తగ్గించినచో మీకు దోషము లేదు. నిశ్చయముగా అవిశ్వాసులు మీకు స్పష్టమైన శత్రువులు.

102. వ-ఇజా-కున్త-ఫీహిమ్-ఫ-అఖమ్త-లహుముస్-
సలాతఫల్‌తఖుమ్-తాఇఫతుమ్-మిన్ హుమ్-మఅక-వల్-
యాఖుజూ-అస్‌లిహతహుమ్-ఫ ఇజా-సజదూ-ఫల్-
యకూనూ-మిన్-వరాఇకుమ్-వల్-తాతి-తాఇఫతున్ -
ఉఖ్‌రా-లమ్-యుసేల్లూ-ఫల్-యుసేల్లూమఅక-వల్-
యాఖుజూ-హిజ్‌రహుమ్-వఅస్-లిహత-హుమ్-వద్దల్ల-
జీన-కఫరూ-లౌ-తగ్-ఫులూన-అన్-అస్-లిహతికుమ్-వ-
అమ్-తి-అతికుమ్-యమీలూన-అలైకుమ్-మైలతన్-
వాహిదతన్-వలా-జునాహ-అలైకుమ్-ఇన్‌కాన-బికుమ్-
అజమ్-మిమ్-మతరిన్-ఔ-కున్తుమ్-మర్‌జా-అన్-తజఊ-
అస్-లిహతకుమ్-వఖుజూ-హిజ్-రకుమ్-ఇన్నల్లాహ-
అఅద్ద-లిల్-కాఫిరీన-అజాబమ్-ముహీనా. 103. ఫ-
ఇజాఖజై-తుముస్-సేలాత-ఫజ్-కురుల్లాహ-ఖియామన్-
వ-ఖుఊదన్-వ-అలా-జునూబికుమ్-ఫ-ఇజత్-
మానన్‌తుమ్-ఫఅఖీ-ముస్‌సలాత-ఇన్నస్-సేలాత-కానత్-
అలల్-మూమినీన-కితాబమ్-మౌఖూతా.104. వలా-
తహినూ-ఫిబ్-తగా-ఇల్-ఖౌమి-ఇన్-తకూనూ-తా-
లమూన-ఫఇన్నహుమ్-యాలమూన-కమా-తాలమూన-
వతర్-జూన-మినల్లాహి-మాలాయర్ హి- జూన-
వకానల్లాహు-అ-లీమన్-హకీమా. 105. ఇన్నా-అన్-జల్నా-
ఇలైకల్-కితాబ-బిల్‌హఖ్ఖ్-ఖి-లితహ్‌కుమ-బైనన్-నాసి-
బిమా-అరాకల్లాహు-వలా-తకుల్-లిల్-ఖాఇనీన-ఖసీమా.

وَإِذَا كُنتَ فِيهِمْ فَأَقَمْتَ لَهُمُ الصَّلَوٰةَ فَلْتَقُمْ طَآئِفَةٌ
مِّنْهُم مَّعَكَ وَلْيَأْخُذُوٓا أَسْلِحَتَهُمْ فَإِذَا سَجَدُوا فَلْيَكُونُوا
مِن وَرَآئِكُمْ وَلْتَأْتِ طَآئِفَةٌ أُخْرَىٰ لَمْ يُصَلُّوا فَلْيُصَلُّوا
مَعَكَ وَلْيَأْخُذُوا حِذْرَهُمْ وَأَسْلِحَتَهُمْ وَدَّ الَّذِينَ
كَفَرُوا لَوْ تَغْفُلُونَ عَنْ أَسْلِحَتِكُمْ وَأَمْتِعَتِكُمْ فَيَمِيلُونَ
عَلَيْكُم مَّيْلَةً وَاحِدَةً وَلَا جُنَاحَ عَلَيْكُمْ إِن كَانَ بِكُمْ
أَذًى مِّن مَّطَرٍ أَوْ كُنتُم مَّرْضَىٰ أَن تَضَعُوا أَسْلِحَتَكُمْ وَ
خُذُوا حِذْرَكُمْ إِنَّ اللَّهَ أَعَدَّ لِلْكَافِرِينَ عَذَابًا مُّهِينًا ١٠٢
فَإِذَا قَضَيْتُمُ الصَّلَوٰةَ فَاذْكُرُوا اللَّهَ قِيَامًا وَقُعُودًا
وَعَلَىٰ جُنُوبِكُمْ فَإِذَا اطْمَأْنَنتُمْ فَأَقِيمُوا الصَّلَوٰةَ إِنَّ
الصَّلَوٰةَ كَانَتْ عَلَى الْمُؤْمِنِينَ كِتَابًا مَّوْقُوتًا ١٠٣ وَلَا
تَهِنُوا فِي ابْتِغَآءِ الْقَوْمِ إِن تَكُونُوا تَأْلَمُونَ فَإِنَّهُمْ
يَأْلَمُونَ كَمَا تَأْلَمُونَ وَتَرْجُونَ مِنَ اللَّهِ مَا لَا يَرْجُونَ وَ
كَانَ اللَّهُ عَلِيمًا حَكِيمًا ١٠٤ إِنَّآ أَنزَلْنَآ إِلَيْكَ الْكِتَابَ بِالْحَقِّ لِتَحْكُمَ ع
بَيْنَ النَّاسِ بِمَآ أَرَىٰكَ اللَّهُ وَلَا تَكُن لِّلْخَآئِنِينَ خَصِيمًا ١٠٥

102. నీవు ముసల్మానులతోఁ గూడియున్నపుడు వారిని నమాజునకై నిలువఁబెట్టినపుడు వారిలో కొందఱు తమ ఆయుధములు ధరించి నీ వెంట నమాజులో నిలువవలెను. మరల వారు సజ్దా చేసిన పిదప మీ వెనుకకు పోవలెను. ఇంకను నమాజు చేయకయున్న వారలు నీతోఁగూడి నమాజునలుపవలెను. మరల వారు తమ రక్షాకవచమును తమ ఆయుధములను ధరింపవలెను. మీరు మీ ఆయుధముల యెడను సామగ్రియెడను అజాగ్రత్తపడినచో ఒకేసారిగ మీపై పడవలెనని అవిశ్వాసులు కోరుచున్నారు. మీకు వానవలన కష్టము గలిగినచో లేక మీరు రోగపీడితులైనచో మీరు మీ ఆయుధములను ధరింపకున్నచో దోషములేదు. మీరు మీ రక్షణయందు జాగ్రత్త గలిగి యుండుఁడు. నిశ్చయముగ దేవుఁడు అవిశ్వాసుల కొఱకు అవమానకరమగు బాధ సిద్ధపఱచి యున్నాఁడు. 103. మీరు నమాజును పూర్తి చేసిన పిదప నిలిచియు కూర్చుండియు పరుండియు దేవుని స్మరింపుఁడు. ఆ పిదప మీకు శాంతి గలిగినపుడు నమాజును స్థిరముగా సలుపుఁడు, నిశ్చయముగా నమాజు ముసల్మానులకు విధియైన ధర్మము, దానికి వేళ నియమింపఁ బడియున్నది. 104. శత్రువును వెంబడించుటలో ధైర్యమును వీడకుఁడు. మీరు భాదపడుచున్నచో మీవలె వారికిని బాధగలదు. మఱియు వారికి దేవునియందు లేనట్టి ఆశ మీకుఁగలదు. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 105. దేవుఁడు నీకు తెలిపిన ప్రకారము నీవు ప్రజలమధ్య న్యాయముగ తీర్పుచేయుటకై సత్యమైన గ్రంథము నీకు మే మొసంగితిమి. మఱియు నీవు ద్రోహుల పక్షమున వాదింపకుము.

106. వస్తగ్-ఫిరిల్లాహ-ఇన్నల్లాహ-కాన-గఫూరర్-రహీమా-
107. వలా-తుజాదిల్-తేనిల్లజీన-యఖ్‌తానూన-అన్
ఫుసహుమ్-ఇన్నల్లాహ-లాయు హిబ్బు-మన్-కాన-
ఖవ్వానన్-అసీమా. 108. యస్-తఖ్ ఫూన-మినన్-నాసి-
వలా-యస్‌తఖ్-ఫూన-మినల్లాహి-వహువ-మఅహుమ్-
ఇజ్-యుబయ్యితూన-మా-లాయర్-జా-మినల్-ఖౌలి-వ-
కానల్లాహు-బిమా-యత్-మలూన-ముహీతా. 109. హా-
అన్తుమ్-హాఉలాఇ-జాదల్తుమ్-అన్ హుమ్-ఫిల్-
హయాతిద్-దున్యా-ఫమన్-యుజాది-లుల్లాహ-అన్‌హుమ్-
యౌమల్-ఖియామతి-అమ్-మన్-యకూను-అలైహిమ్-
వకీలా. 110. వ-మన్-యఅ్-మల్-సూ-అన్-ఔ-
యజ్‌లిమ్-నఫ్‌సహూ-సుమ్మ-యస్‌తగ్-ఫిరిల్లాహ-
యజిదిల్లాహ-గఫూరర్-రహీమా. 111. వమన్-యక్‌సిబ్-
ఇస్మన్-ఫఇన్నమా-యక్సిబుహూ-అలా-నఫ్-సిహీ-
వకానల్లాహు-అలీమన్-హకీమా. 112. వ-మన్-యక్సిబ్-
ఖతీఅతన్-ఔ-ఇస్మన్-సుమ్మ-యర్‌మి-బిహీ-బరీ-అన్-
ఫఖదిహ్-తమల-బుహ్తానన్-వ-ఇస్మమ్-ముబీనా. 113.
వలౌలా-ఫజ్-లుల్లాహి-అలైక-వరహ్-మతుహూ-ల-
హమ్మత్-తాఇఫతుమ్-మిన్-హుమ్-అన్-యుజిల్లూక-
వమా-యుజిల్లూన-ఇల్లా-అన్ఫు సహుమ్-వమా-
యజుర్రూనక-మిన్-షైఇన్-వ-అన్ జలల్లాహు-అలైకల్-
కితాబ-వల్-హిక్మత-వ-అల్లమక-మాలమ్-తకున్-తఅ్-
లము-వకాన-ఫజ్-లుల్లాహి-అలైక-అజీమా.

والمحصنت ٥ ٩٧ النسآء ٤
4

وَاسْتَغْفِرِ اللّٰهَ ۭ اِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا رَّحِيْمًا ۝١٠٦ۚ وَلَا تُجَادِلْ
عَنِ الَّذِيْنَ يَخْتَانُوْنَ اَنْفُسَهُمْ ۭ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ مَنْ
كَانَ خَوَّانًا اَثِيْمًا ۝١٠٧ۚۙ يَّسْتَخْفُوْنَ مِنَ النَّاسِ وَلَا
يَسْتَخْفُوْنَ مِنَ اللّٰهِ وَهُوَ مَعَهُمْ اِذْ يُبَيِّتُوْنَ مَا لَا يَرْضٰى
مِنَ الْقَوْلِ ۭ وَكَانَ اللّٰهُ بِمَا يَعْمَلُوْنَ مُحِيْطًا ۝١٠٨ هٰٓاَنْتُمْ
هٰٓؤُلَاۗءِ جٰدَلْتُمْ عَنْهُمْ فِي الْحَيٰوةِ الدُّنْيَا ۣ فَمَنْ يُّجَادِلُ
اللّٰهَ عَنْهُمْ يَوْمَ الْقِيٰمَةِ اَمْ مَّنْ يَّكُوْنُ عَلَيْهِمْ وَكِيْلًا ۝١٠٩ وَ
مَنْ يَّعْمَلْ سُوْۗءًا اَوْ يَظْلِمْ نَفْسَهٗ ثُمَّ يَسْتَغْفِرِ اللّٰهَ يَجِدِ
اللّٰهَ غَفُوْرًا رَّحِيْمًا ۝١١٠ وَمَنْ يَّكْسِبْ اِثْمًا فَاِنَّمَا يَكْسِبُهٗ عَلٰي
نَفْسِهٖ ۭ وَكَانَ اللّٰهُ عَلِيْمًا حَكِيْمًا ۝١١١ وَمَنْ يَّكْسِبْ خَطِيْۗئَةً
اَوْ اِثْمًا ثُمَّ يَرْمِ بِهٖ بَرِيْۗـــــًٔا فَقَدِ احْتَمَلَ بُهْتَانًا وَّاِثْمًا مُّبِيْنًا ۝١١٢ۧ
وَلَوْلَا فَضْلُ اللّٰهِ عَلَيْكَ وَرَحْمَتُهٗ لَهَمَّتْ طَّاۗىِٕفَةٌ مِّنْهُمْ
اَنْ يُّضِلُّوْكَ ۭ وَمَا يُضِلُّوْنَ اِلَّآ اَنْفُسَهُمْ وَمَا يَضُرُّوْنَكَ مِنْ
شَيْءٍ ۭ وَاَنْزَلَ اللّٰهُ عَلَيْكَ الْكِتٰبَ وَالْحِكْمَةَ وَعَلَّمَكَ
مَا لَمْ تَكُنْ تَعْلَمُ ۭ وَكَانَ فَضْلُ اللّٰهِ عَلَيْكَ عَظِيْمًا ۝١١٣

ع ٢ / ١٦ الثلثة

منزل ١

106. దేవుని క్షమాపణ వేఁడుకొనుము. నిశ్చయముగ దేవుఁడు క్షమించు వాఁడు. దయాళువు. 107. ఎవరు తమ యాత్మలకు ద్రోహము చేసి కొనుచున్నారో వారి పక్షమున నీవు వాదింపకుము. ద్రోహిని పాపిని నిశ్చయముగా దేవుఁడు ప్రేమింపఁడు. 108. వారు ప్రజలఁ జూచి సిగ్గుపడుచున్నారు. వారు దేవునియెడ సిగ్గుపడుట లేదు. దేవునికి ఇష్టము కాని విషయమును గూర్చి వారు రాత్రులందు ఆలోచించునపుడు దేవుఁడు వారితో నున్నాఁడు. వారు చేయునది దేవునికి అధీనమైయున్నది. 109. మీరు వినుఁడు. మీరు వారి పక్షమున ఇహలోక జీవితమందు వాదులాడు చున్నారు. కాని తీర్పు దినమునందు వారి పక్షమున దేవునితో ఎవడు వాదులాడును? వారికై ఎవఁడు రక్షకుఁడు కాఁగలఁడు? 110. ఎవఁడు పాపము చేయునో లేక తనయాత్మకు అన్యాయము చేసికొనునో వాఁడు ఆ పిదప దేవుని మన్నింపు వేఁడికొనినచో వాఁడు దేవుని క్షమించువానిఁగను దయాళువుగను పొందును 111. ఎవఁడు ఏదైన పాపము చేసినచో వాడు తన యాత్మనష్టమే చేసికొనుచున్నాఁడు. దేవుఁడు సర్వజ్ఞుఁడు వివేచనాపరుఁడు. 112. ఎవఁడు తప్పుగాని పాపముగాని చేసి దానిని, నేరముచేయని వేఱొకనిపై మోపునో అట్టివాఁడు తన తలపై అపనిందను స్పష్టమైన పాపమును ధరించును. 113. నీపై దేవుని అనుగ్రహమును ఆతని కృపయు లేకుండినచో వారిలోని కొందఱు నిన్ను న్యాయ మార్గము నుండి తప్పింపఁగోరియుండిరి. వారు తమ యాత్మలను మాత్రమే తప్పుత్రోవఁబడ వేయుచున్నారు. వారు నీ కేమియు నష్టము చేయఁజాలరు. దేవుఁడు నీకు గ్రంథమును జ్ఞానమును నొసంగి నీకుఁదెలియని విషయములను నేర్పెను. దేవుని యనుగ్రహము నీపై చాల గలదు.

114. లాఖైర-ఫీ--కసీరిమ్-మిన్-నజ్వాహుమ్ ఇల్లా-మన్-అమర-బి-సేదఖతిన్-ఔ-మఌత్-రూఫిన్-ఔ-ఇస్లాహిమ్-బైనన్నాసి-వమన్-యఫ్-తల్-జాలికబ్-తిగాఅ-మరజాతిల్లాహి-ఫసౌఫ-నూతీహి-అజ్రన్-అజీమా. 115. వమన్-యుషాఖిఖిర్-రసూల-మిమ్-బత్‌ది-మా-తబయ్యన-లహుల్-హుదా-వయత్-తబిత్-గైర-సబీలిల్-మూమినీన-నువల్లిహీ-మాతవల్లా-వనుస్-లిహీ-జహన్నమ-వసాఅత్-మసీరా, 116. ఇన్నల్లాహ-లాయగ్ ఫిరు-అన్-యుష్రక-బిహీ-వయగ్ఫిరు-మాదూన-జాలిక-లిమన్-యషాఉ-వ-మన్-యుష్రిక్-బిల్లాహి-ఫఖద్-జల్ల-జలా-లమ్ బఈదా. 117. ఇన్-యద్-ఊన-మిన్-దూనిహీ-ఇల్లా-ఇనా-సన్-వ-ఇన్-యద్-ఊన-ఇల్లా-షైతానమ్-మరీదా, 118. ల-అనహు-ల్లాహు-వఖాల-ల-అత్-తఖిజన్న-మిన్-ఇబాదిక-నసీబమ్-మఫ్-రూజా. 119. వల-ఉజిల్-లన్నహుమ్-వల-ఉమన్ని-యన్నహుమ్-వల-ఆమురన్నహుమ్-ఫల-యుబత్తికున్న-ఆజానల్-అన్-తఆమివల-ఆమురన్న హుమ్-ఫల-యుగయ్యిరున్న-ఖల్-ఖల్లాహి-వమన్-యత్-తఖిజిష్-షైతాన-వలియ్యమ్-మిన్-దూనిల్లాహి-ఫఖద్-ఖసిర-ఖుస్రానమ్-ముబీనా. 120. యఇదుహుమ్-వ-యుమన్నీ-హిమ్-వమా-యయిదు-హుముష్-షైతాను-ఇల్లా-గురూరా. 121. ఉలాఇక-మావాహుమ్-జహన్నము-వ-లాయజిదూన-అన్-హా-మహీసా.

لَا خَيْرَ فِي كَثِيرٍ مِّن نَّجْوَاهُمْ إِلَّا مَنْ أَمَرَ بِصَدَقَةٍ أَوْ
مَعْرُوفٍ أَوْ إِصْلَاحٍ بَيْنَ النَّاسِ ۚ وَمَن يَفْعَلْ ذَٰلِكَ
ابْتِغَاءَ مَرْضَاتِ اللَّهِ فَسَوْفَ نُؤْتِيهِ أَجْرًا عَظِيمًا ﴿١١٤﴾ وَمَن
يُشَاقِقِ الرَّسُولَ مِن بَعْدِ مَا تَبَيَّنَ لَهُ الْهُدَىٰ وَ
يَتَّبِعْ غَيْرَ سَبِيلِ الْمُؤْمِنِينَ نُوَلِّهِ مَا تَوَلَّىٰ وَنُصْلِهِ
جَهَنَّمَ ۖ وَسَاءَتْ مَصِيرًا ﴿١١٥﴾ إِنَّ اللَّهَ لَا يَغْفِرُ أَن يُشْرَكَ
بِهِ وَيَغْفِرُ مَا دُونَ ذَٰلِكَ لِمَن يَشَاءُ ۚ وَمَن يُشْرِكْ بِاللَّهِ
فَقَدْ ضَلَّ ضَلَالًا بَعِيدًا ﴿١١٦﴾ إِن يَدْعُونَ مِن دُونِهِ إِلَّا
إِنَاثًا وَإِن يَدْعُونَ إِلَّا شَيْطَانًا مَّرِيدًا ﴿١١٧﴾ لَّعَنَهُ اللَّهُ ۘ
وَقَالَ لَأَتَّخِذَنَّ مِنْ عِبَادِكَ نَصِيبًا مَّفْرُوضًا ﴿١١٨﴾
وَلَأُضِلَّنَّهُمْ وَلَأُمَنِّيَنَّهُمْ وَلَآمُرَنَّهُمْ فَلَيُبَتِّكُنَّ آذَانَ
الْأَنْعَامِ وَلَآمُرَنَّهُمْ فَلَيُغَيِّرُنَّ خَلْقَ اللَّهِ ۚ وَمَن يَتَّخِذِ
الشَّيْطَانَ وَلِيًّا مِّن دُونِ اللَّهِ فَقَدْ خَسِرَ خُسْرَانًا مُّبِينًا ﴿١١٩﴾
يَعِدُهُمْ وَيُمَنِّيهِمْ ۖ وَمَا يَعِدُهُمُ الشَّيْطَانُ إِلَّا غُرُورًا ﴿١٢٠﴾
أُولَٰئِكَ مَأْوَاهُمْ جَهَنَّمُ وَلَا يَجِدُونَ عَنْهَا مَحِيصًا ﴿١٢١﴾

114. వారి రహస్యమైన అనేక ఆలోచనలలో మేలు లేదు. కాని దానమును గూర్చియు, సత్కార్యములను గూర్చియు, ప్రజలమధ్య సంధికూర్చుటను గూర్చియు బోధించునట్టివాని యాలోచనలో మేలున్నది. ఎవఁడు ఈ కార్యములను దేవుని ప్రీతికొఱకు చేయునో వానికి గొప్ప పుణ్యఫలిత మొసంగుదుము. 115. ఎవఁడు తనకు సన్మార్గము స్పష్టపడిన పిదప ప్రవక్తకు వ్యతిరేకముగాఁబోయి ముసల్మానుల మార్గమును వీడి వేఱుత్రోవ ననుసరించునో వాఁడు అవలంబించిన త్రోవవైపునకే వానిని మరలుత్తుము. వారిని నరకములో పడవేయుదుము. అది చాల చెడ్డ నివాస స్థలము. 116. దేవునికి సాటి కల్పించు విషయమును నిశ్చయముగ దేవుఁడు క్షమింపఁడు, అది తప్ప ఇతర పాపములను తాను ఇష్టపడినవానని క్షమించును. ఎవఁడు దేవునికి సాటి కల్పించెనో వాఁడు. ఘోరమైన దుర్మార్గమున పడెను. 117. అవిశ్వాసులు దేవుని వదలి స్త్రీ (విగ్రహము)లను ప్రార్థించుచున్నారు. వారు దుర్మార్గుఁడగు సైతానును ప్రార్థించుచున్నారు. 118. దేవుఁడు వానిని శపించి యున్నాఁడు, సైతాను "నేను నిశ్చయముగా నీభక్తుల నుండి నియమితమైన భాగము తీసికొందును. 119. వారిని సన్మార్గము నుండి తప్పింతును. వారికి ఆశలు కలిగింతును వారు పశువుల చెవులను చీల్చునట్లును, దేవుని సృష్టిని మార్చునట్లును నేర్పుదును" అని పలికెను. ఎవఁడు దేవుని వదలి సైతానును స్నేహితునిఁగాఁ జేసి కొనెనో వాఁడు స్పష్టమైన నష్టములో పడెను. 120. సైతాను వారికి వాగ్దానము చేయుచున్నాఁడు, వారికి ఆశలు కలిగించు చున్నాఁడు, సైతాను చేయు వాగ్దానములు మోసములు మాత్రమే, 121. అట్టివారి నివాసము నరకము, వారు దాని నుండి తప్పించుకొని పోఁజాలరు.

122. వల్లజీన-తమనూ వ-తమిలుస్-సా-లిహాతి-స-నుద్-ఖిలుహుమ్-జన్నాతిన్-తజ్రీ-మిన్-తహ్-తిహల్-అన్-హారు-ఖాలి-దీన-ఫీహా-అబదన్-వత్‌దల్లాహి-హేఖ్‌ఖన్-వమన్-అస్‌దఖు-మినల్లాహి-ఖీలా. 123. లైస-బి-అమానియ్యికుమ్-వలా-అమానియ్యి-అహ్‌లిల్-కితాబి-మన్-యత్-మల్-సూఅన్-యజ్‌జ-బిహీ-వలా-యజిద్-లహూ-మిన్-దూనిల్లాహి-వలియ్యన్-వలా-నసీరా. 124. వ-మన్-యత్-మల్-మినస్-సాలిహాతి-మిన్-జకరిన్-ఔ-ఉన్‌సా-వహువ-మూమినున్-ఫ-ఉలా-ఇక-యద్-ఖులూనల్-జన్నత-వలా-యుజ్-లమూన-నఖీరా. 125. వమన్-అహ్‌సను-దీనమ్-మిమ్మన్-అస్లమ-వజ్-హహూ-లిల్లాహి-వహువ-ముహ్‌సినున్-వత్-తబఅ-మిల్లత-ఇబ్రాహీమ-హనీ-ఫన్-వత్-తఖజల్లాహు, ఇబ్రాహీమ-ఖలీలా. 126. వ-లిల్లాహి-మాఫిస్-సమా-వాతి-వమాఫిల్-అర్‌జి-వకా-నల్లాహు-బికుల్లి షైఇమ్-ముహీతా. 127. వయస్ తఫ్-తూనక-ఫిన్-నిసా-ఇ-ఖుల్లిల్లాహు-యుఫ్‌తీ-కుమ్-ఫీ-హిన్న-వ-మాయుత్లా-అలైకుమ్-ఫిల్-కితాబి-ఫీ-యతామన్-నిసాఇల్-లాతీ-లా-తూతూ-నహున్న-మా-కుతిబ-లహున్న-వతర్-గబూన-అన్-తన్-కిహూ-హున్న-వల్-ముస్-తజ్-అఫీన-మినల్-విల్-దాని-వఅన్-తఖూమూ-లిల్-యతామా-బిల్-ఖిస్‌తి-వమాతఫ్-అలూ-మిన్-ఖైరిన్-ఫఇన్-నల్లాహ-కాన-బిహీ-అలీమా.

والمحصنت ۵ ۹۹ النسآء ۴

وَالَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ سَنُدْخِلُهُمْ جَنّٰتٍ
تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَآ اَبَدًا ؕ وَعْدَ اللّٰهِ
حَقًّا ؕ وَمَنْ اَصْدَقُ مِنَ اللّٰهِ قِيْلًا ﴿۱۲۲﴾ لَيْسَ بِاَمَانِيِّكُمْ
وَلَآ اَمَانِيِّ اَهْلِ الْكِتٰبِ ؕ مَنْ يَّعْمَلْ سُوْٓءًا يُّجْزَ بِهٖ ۙ وَ
لَا يَجِدْ لَهٗ مِنْ دُوْنِ اللّٰهِ وَلِيًّا وَّلَا نَصِيْرًا ﴿۱۲۳﴾ وَمَنْ يَّعْمَلْ
مِنَ الصّٰلِحٰتِ مِنْ ذَكَرٍ اَوْ اُنْثٰى وَهُوَ مُؤْمِنٌ فَاُولٰٓئِكَ
يَدْخُلُوْنَ الْجَنَّةَ وَلَا يُظْلَمُوْنَ نَقِيْرًا ﴿۱۲۴﴾ وَمَنْ اَحْسَنُ
دِيْنًا مِّمَّنْ اَسْلَمَ وَجْهَهٗ لِلّٰهِ وَهُوَ مُحْسِنٌ وَّاتَّبَعَ مِلَّةَ
اِبْرٰهِيْمَ حَنِيْفًا ؕ وَاتَّخَذَ اللّٰهُ اِبْرٰهِيْمَ خَلِيْلًا ﴿۱۲۵﴾ وَلِلّٰهِ مَا فِي
السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ بِكُلِّ شَيْءٍ مُّحِيْطًا ﴿۱۲۶﴾ ع ۱۸ ۱۱ ۱۵
وَيَسْتَفْتُوْنَكَ فِي النِّسَآءِ ؕ قُلِ اللّٰهُ يُفْتِيْكُمْ فِيْهِنَّ ۙ وَمَا
يُتْلٰى عَلَيْكُمْ فِي الْكِتٰبِ فِيْ يَتٰمَى النِّسَآءِ الّٰتِيْ لَا
تُؤْتُوْنَهُنَّ مَا كُتِبَ لَهُنَّ وَتَرْغَبُوْنَ اَنْ تَنْكِحُوْهُنَّ
وَالْمُسْتَضْعَفِيْنَ مِنَ الْوِلْدَانِ ۙ وَاَنْ تَقُوْمُوْا لِلْيَتٰمٰى
بِالْقِسْطِ ؕ وَمَا تَفْعَلُوْا مِنْ خَيْرٍ فَاِنَّ اللّٰهَ كَانَ بِهٖ عَلِيْمًا ﴿۱۲۷﴾

منزل ۱

122. విశ్వసించి సత్కార్యములు చేసినవారిని, క్రిందుగ కాలువలు ప్రవహించు స్వర్గవనములలో మేము ప్రవేశింపఁజేయుదుము. అందు వారు సదా యుందురు. దేవుని వాగ్దానము సత్యమైనది. దేవుని మాటకంటె సత్యమైనది ఎవరి మాట గలదు! 123. మీ కోరికల ననుసరించిగాని గ్రంథములుగలవారి కోరికల ప్రకారముగాని (మోక్షము) లేదు. ఎవఁడు పాపకార్యము చేయునో వాఁడు దాని శిక్ష అనుభవించును. దేవుఁడు తప్ప ఎవరును వానికి రక్షకుఁడుగాని, సహాయుడుగాని దొరకనేరరు. 124. విశ్వాసులై సత్కార్యములు చేయు స్త్రీలుగాని పురుషులు గాని స్వర్గములో ప్రవేశింతురు. వారికి రవంతయు అన్యాయము జరుగదు. 125. దేవుని యాజ్ఞల శిరసావహించి, సత్కార్యములు చేయుచు, సన్మార్గుఁడగు ఇబ్రాహీమును అనుసరించునట్టివాని మతముకంటె ఎవ్వని మతము శ్రేష్టమైనది! దేవుఁడు ఇబ్రాహీమును తన 'స్నేహితుని'గాఁ జేసికొనెను. 126. ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. సర్వమును దేవుఁడు వ్యాపించియున్నాఁడు. 127. స్త్రీలను గూర్చి గల ధర్మము నిన్ను అడుగుచున్నారు. దేవుఁడు వారి విషయమున సెలవు నొసంగుచున్నాఁడు. తండ్రిలేని స్త్రీల కొఱకు నియమింపఁబడియున్న హక్కులను మీరు వారికియ్యక వారిని పెండ్లాడ కోరుచున్న విషయమును గూర్చియు బలములేని బిడ్డలను గూర్చియు మీకు చదివి వినిపింపబఁడు ఖురాను గ్రంథ వాక్యములను దేవుఁడు మీకుఁ దెలుపుచున్నాఁడు. తండ్రిలేని బిడ్డల విషయమున న్యాయముగ వర్తింపుఁడు అని దేవుఁడు సెలవిచ్చుచున్నాఁడు. అని ఓ ప్రవక్తా! పలుకుము. మీరు చేయు ప్రతి సత్కార్యము దేవునికి తెలియును.

128. వ-ఇనిమ్-రఅతున్-ఖాఫత్-మిమ్-బఅ్-లిహా-
నుషూజన్-ఔ-ఇఅ్‌రా-జన్-ఫలా-జునాహ-అ-లైహిమా-
అన్-యుస్-లిహా-బైనహుమా-సుల్‌హన్-వస్-సుల్-హు-
ఖైరున్-వ-ఉహ్‌జి-రతిల్-అన్ఫుసుష్-షుహ్‌హ-
వఇన్‌తుహ్-సినూ-వతత్-తఖూ-ఫ-ఇన్నల్లాహ-కాన-
బిమా-తఅ్-మలూన-ఖబీరా. 129. వలన్-తస్-త-తీఊ-
అన్‌తఅ్-దిలూ-బైనన్-నిసా-ఇ-వలౌ-హరస్-తుమ్-ఫలా-
తమీలూ-కుల్-లల్‌మైలి-ఫ-తజరూహా-కల్-ముఅల్ల-
ఖతి-వ-ఇన్-తుస్-లిహూ-వతత్తఖూ-ఫఇన్నల్లాహ-కాన-
గఫూరర్-రహీమా. 130. వఇన్-యత-ఫర్రఖా-యుగ్-
నిల్లాహు-కుల్లమ్-మిన్-సఅతిహీ-వ-కానల్లాహు-వాసిఅన్-
హకీమా. 131. వలిల్లాహి-మాఫిస్-సమావాతి-వమా-ఫిల్-
అర్‌జి-వలఖద్-వస్-సైనల్-లజీన- ఊతుల్-కితాబ-
మిన్-ఖబ్లికుమ్-వ-ఇయ్యాకుమ్-అనిత్-తఖుల్లాహ. వ-
ఇన్‌తక్-ఫురూ-ఫఇన్న-లిల్లాహి-మా-ఫిస్-సమా-వాతి-
వమా-ఫిల్-అర్ జి-వ-కానల్లాహు-గనియ్యన్-హమీదా.
132. వ-లిల్లాహి-మాఫిస్-సమావాతి-వ-మాఫిల్-అర్‌జి-
వ-కఫా-బిల్లాహి-వకీలా. 133. ఇన్-యషా-యుజ్-హిబ్-
కుమ్-అయ్యు-హన్నాసు-వ-యాతి-బి-ఆఖరీన-వ-
కానల్లాహు-అలా-జాలిక-ఖదీరా. 134. మన్ కాన-
యురీదు-సవాబద్-దున్యా-ఫ-ఇన్‌దల్లాహి-సవాబుద్-
దున్యా-వల్-ఆఖిరతి-వ-కానల్లాహు-సమీఅమ్-బసీరా.

وَاِنِ امْرَاَةٌ خَافَتْ مِنْۢ بَعْلِهَا نُشُوْزًا اَوْ اِعْرَاضًا فَلَا
جُنَاحَ عَلَيْهِمَآ اَنْ يُّصْلِحَا بَيْنَهُمَا صُلْحًا ؕ وَالصُّلْحُ خَيْرٌ ؕ
وَاُحْضِرَتِ الْاَنْفُسُ الشُّحَّ ؕ وَاِنْ تُحْسِنُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ
كَانَ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرًا ﴿۱۲۸﴾ وَلَنْ تَسْتَطِيْعُوْٓا اَنْ تَعْدِلُوْا
بَيْنَ النِّسَآءِ وَلَوْ حَرَصْتُمْ فَلَا تَمِيْلُوْا كُلَّ الْمَيْلِ فَتَذَرُوْهَا
كَالْمُعَلَّقَةِ ؕ وَاِنْ تُصْلِحُوْا وَتَتَّقُوْا فَاِنَّ اللّٰهَ كَانَ غَفُوْرًا
رَّحِيْمًا ﴿۱۲۹﴾ وَاِنْ يَّتَفَرَّقَا يُغْنِ اللّٰهُ كُلًّا مِّنْ سَعَتِهٖ ؕ وَكَانَ
اللّٰهُ وَاسِعًا حَكِيْمًا ﴿۱۳۰﴾ وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى الْاَرْضِ ؕ
وَلَقَدْ وَصَّيْنَا الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ مِنْ قَبْلِكُمْ وَاِيَّاكُمْ اَنِ
اتَّقُوا اللّٰهَ ؕ وَاِنْ تَكْفُرُوْا فَاِنَّ لِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ وَمَا فِى
الْاَرْضِ ؕ وَكَانَ اللّٰهُ غَنِيًّا حَمِيْدًا ﴿۱۳۱﴾ وَلِلّٰهِ مَا فِى السَّمٰوٰتِ
وَمَا فِى الْاَرْضِ ؕ وَكَفٰى بِاللّٰهِ وَكِيْلًا ﴿۱۳۲﴾ اِنْ يَّشَاْ يُذْهِبْكُمْ
اَيُّهَا النَّاسُ وَيَاْتِ بِاٰخَرِيْنَ ؕ وَكَانَ اللّٰهُ عَلٰى ذٰلِكَ
قَدِيْرًا ﴿۱۳۳﴾ مَنْ كَانَ يُرِيْدُ ثَوَابَ الدُّنْيَا فَعِنْدَ اللّٰهِ
ع ثَوَابُ الدُّنْيَا وَالْاٰخِرَةِ ؕ وَكَانَ اللّٰهُ سَمِيْعًا ۢ بَصِيْرًا ﴿۱۳۴﴾

منزل ١

128. భర్త తనతో జగడమాడుననియు తన్ను తిరస్కరించుననియు భార్య భయపడిన యెడల, వారిద్దఱు
సమాధానము చేసికొన్నచో వారిపై ఎట్టి దోషము లేదు. సమాధానపడుట చాల మంచిది. మానవులయాత్మలలో
పేరాస ఇమిడి యున్నది. మీరు మేలు చేసి భక్తిపరులు కండు. మీరు చేయు కర్మలన్నియు దేవునికిఁ దెలియును.
129. ఆశించినను మీరు స్త్రీలను సమానముగా నుంచఁజాలరు. కావున పూర్తిగ ఒక్కతె పక్షమున వ్రాలి మఱొక స్త్రీని
అటు ఇటు లేనట్లుగ వదలిపెట్టకుఁడు. మీరు సవరించికొని భక్తిపరులై యుండినచో నిశ్చయముగ దేవుఁడు
క్షమించువాఁడు. దయాళువు. 130. భార్యాభర్తలు వేరైపోయినచో దేవుఁడు తన విశాలమైన అనుగ్రహముచే వారిద్దఱిని
ఒకరితో నొకరికి అక్కఱలేనట్లుగాఁజేయును. దేవుఁడు విశాలముగ అనుగ్రహించువాఁడు వివేచనా పరుఁడు. 131.
ఆకాశములలోను భూమిలోను ఉన్న సమస్తము దేవునిదే. మీకు పూర్వము గ్రంథము లభించిన వారికిని మీకును
దేవునికి భయపడుచుండవలెననియే ఆజ్ఞ చేసితిమి. మీరు తిరస్కరించినచో ఆకాశములలోను భూమిలోను ఉన్న
సమస్తము దేవునిదే. దేవుఁడు లక్ష్యము చేయనివాఁడు స్తవనీయుఁడు. 132 ఆకాశములలోను భూమిలోను ఉన్న
సమస్తము దేవునిదే. సమస్త కార్యములను నిర్వహించుటకు తానేచాలును. 133. దేవుఁడు కోరినచో ఓ ప్రజలారా!
మిమ్ము తొలగించి మీకు బదులుగ నితరులను తేఁగలఁడు. దానిపై దేవునికి శక్తిగలదు. 134. ఎవఁడు ఇహలోక
ఫలితమునే కోరునో వానికదియే గలదు. దేవునియొద్ద ఇహలోకము యొక్కయు పరలోకము యొక్కయు-
ఫలితములున్నవి (అని వాఁడు తెలిసికొనవలెను). దేవుఁడు సర్వము వినుచు చూచుచున్నాఁడు.

135. యాఅయ్యుహల్లజీన-ఆమనూ-కూనూ-ఖ్-వ్వామీన-
బిల్-ఖిస్‌తి-షుహదా-అ-లిల్లాహి-వలౌ-తలా-అన్-
ఫుసికుమ్-అవిల్-వాలిదైని-వల్-తేఖ్-రబీన-ఇన్‌యకున్-
గనియ్యన్-ఔ-ఫ-ఖీరన్-ఫల్లాహు-ఔలా-బిహిమా-ఫలాతత్-
తబిఉల్-హవా-అన్-తతేదిలూ-వఇన్-తల్-ఊ-ఔ-తుత్-
రిజూ-ఫ-ఇన్నల్లాహ-కాన-బిమా-తుత్-మ-లూన-ఖబీరా.
136. యా-అయ్యు-హల్లజీన-ఆమనూ-ఆమినూ-బిల్లాహి-
వరసూలిహీ-వల్‌కితా-బిల్లజీ-నజ్‌జల-అలా-రసూలిహీ-
వల్-కితా-బిల్లజీ-అన్-జలమిన్‌ఖబ్లు-వ-మన్-యక్‌ఫుర్-
బిల్లహి-వ-మలా-ఇకతిహీ-వ-కుతుబిహీ-వ-రుసులిహీ-
వల్-యౌమిల్-ఆఖరి-ఫఖద్-జల్ల-జలాలమ్-బ-ఈదా.
137. ఇన్నల్ల జీన-ఆ-మనూ-సుమ్మ-కఫరూ-సుమ్మ-
ఆమనూ-సుమ్మ-క-ఫరూ-సుమ్మజ్-దాదూ-కుఫ్-రల్-
లమ్-యు-కునిల్లాహు-లియగ్-ఫి ర-లహుమ్-వలా-
లియహ్‌దియ-హుమ్-సబీలా. 138. బష్-షిరిర్-ము-
నాఫిఖీన-బి-అన్న-లహుమ్-తే-జాబన్-అలీమా. 139.
అల్లజీన-యత్ తఖి-జూనల్-కా-ఫిరీన-ఔ-లియా-అ-
మిన్-దూనిల్-మూమినీన-అయబ్-త-గూన-ఇన్-
దహుముల్-ఇజ్-జత-ఫ-ఇన్నల్-ఇజ్-జత-లిల్లాహి-
జమీతే. 140. వ-ఖద్-నజ్ జల-తలైకుమ్-ఫిల్-కితాబి-
అన్-ఇజా-సమిత్-తుమ్-ఆ-యాతిల్లాహి-యుక్-ఫరు-
బిహా-వ-యుస్-తహ్‌జఉ బిహా-ఫలా-తఖ్-ఉదూ-
మతహుమ్-హత్తా-యఖూజూ-ఫీ-హదీసిన్-గైరిహీ-
ٱلْقِيَٰمَةِ ۚ وَبَدَا لَهُم مِّنَ ٱللَّهِ مَا لَمْ يَكُونُوا۟ يَحْتَسِبُونَ ۝٤٧

منزل ۶

41. మేము ప్రజలకుఁగాను సత్యమైన ఖురాను గ్రంథమును నీకు పంపియున్నారము. కావున ఎవడు సన్మర్గమునకు
వచ్చునో వాడు తన యాత్మలాభమునకే (వచ్చును). మఱెవఁడు మార్గము తప్పిపోవునో వాడు తన యాత్మచెడుగుకే
(మార్గము తప్పిపోవును) మఱి నీవు వారిపై రక్షకుఁడవు కావు. (మఱి వారి బాధ్యత నీపై లేదు) 42. దేవుఁడే ప్రాణములను
వాని మరణకాలమున తీయుచున్నాఁడు. మఱినిద్రలో చావని ప్రాణమును కూడ తీయుచున్నాఁడు. మరల ఎద్దానికి
మరణము విధింపబడెనో దానిని అపుకొనుచున్నాడు. మరి ఇతర ప్రాణములను ఒక నియమిత కాలము వరకు
వదలి పెట్టుచున్నాడు. ఇందు గమనించునట్టి జనులకు సూచనలు గలవు. 43. ఏమి! వీరు దేవుని దప్ప వేఱు
సిఫారసు చేయు దైవములను జేసికొనియున్నారా! ఏమి వారి కేలాటి శక్తిలేకున్నను మఱేలాటి బుద్ధిలేకున్నను
(సిఫారసులుగాఁజేసికొనుదురా!) అని ఓ ప్రవక్త! వారితో పలుకుము. 44. "సిఫారసు అంతయు దేవుని
యధికారములోనున్నది. ఆకాశముల యొక్కయు భూమియొక్కయు ప్రభుత్వము ఆతనిదేను. మరల మీరందఱు
ఆతనియొద్దకే తిరిగిపోవుదురు" అని ఓ ప్రవక్త! పలుకుము. 45. అద్వితీయుఁడగు ఒక దేవునిఁగూర్చి చెప్పఁబడినచో
పరలోకమును విశ్వసింపని వారి హృదయములు ముడుచుకొనిపోవును. మఱి దేవుని దప్ప నితరులఁగూర్చి
చెప్పఁబడినచో వారు చాల సంతోషపడుదురు. 46. "ఓ దేవా! ఆకాశములను భూమిని సృష్టించువాఁడా! మఱఁగు
విషయములను బహిరంగ విషయములును దెలిసినవాఁడా! నీ దాసులు వివాదములాడు విషయములలో వారి
మధ్య నీవే తీర్పు చేయువాఁడవు" అని ఓ ప్రవక్త! పలుకుము. 47. మఱియు పాపాత్ముల యొద్ద భూమిలోనున్న
సమస్తమును దానితోఁబాటు దాని అంతటిదియు ఉన్నచో వారు పునరుత్థానదినమునందు తను ఘోరశిక్షనుండి
తప్పించుకొనుటకు పరిహారముగా నియ్యగోరుదురు. మఱియు వారు తలంపక యున్నయట్టిది దేవుని నుండి వారికి
సంభవించును.

48. వ-బదాలహుమ్-సయ్యి-ఆతు-మా-కసబూ-వ-హాఖ-
బిహిమ్-మాకానూ-బిహీ-యస్-తహ్-జీఊన్. 49. ఫ-ఇజా-
మస్సల్-ఇన్సాన-జుర్రున్-దతేనా-సుమ్మ-ఇజా-
ఖవ్వల్నాహు-నిత్-మతమ్-మిన్నా-ఖాల-ఇన్నమా-ఊతీ-
తుహూ-అలా-ఇల్-మిన్-బల్-హియ-ఫిత్-నతున్-వలా-
కిన్న-అక్-సర-హుమ్-లా-యత్-లమూన్.50. ఖద్-ఖాల-
హల్-లజీన-మిన్-ఖబ్-లి-హిమ్-ఫమా-అగ్నా-
అన్‌హుమ్-మా-కానూ-యక్-సిబూన్. 51. ఫ-అసాబ-
హుమ్-సయ్యి-ఆతు-మాకసబూ-వల్లజీన-జలమూ-మిన్-
హాఉ-లాఇ-సయుసీ-బుహుమ్-సయ్యి-ఆతు-మా-కసబూ-
వమా-హుమ్-బిముత్-జి-జీన్ 52. అవ-లమ్-యత్-
లమూఅన్నల్లాహ-యబ్-సుతుర్-రిజ్ఖ-లిమన్-యషాఉ-
వ-యఖ్-దిరు-ఇన్న-ఫీ-జాలిక-ల-ఆయాతిల్-లి-
ఖౌమిన్-యూమినూన్. 53. ఖుల్-యా-ఇబా-దియల్-
లజీన-అస్‌రఫూ-అలా-అన్-ఫుసి-హిమ్-లా-తఖ్-నతూ-
మిర్-రహ్-మతిల్లాహి-ఇన్నల్లాహ-యగ్-ఫిరుజ్-జునూబ-
జమీఅన్-ఇన్నాహూ-హువల్-గఫూరుర్-రహీమ్. 54. వ-
అనీబూ-ఇలా-రబ్బికుమ్-వ-అస్-లిమూ-లహూ-మిన్-
ఖబ్-లి-అన్-యాతి-యకుముల్-అజాబు-సుమ్మ-
లాతున్-సరూన్. 55. వత్-తబిఊ-అహ్-సన-మా-ఉన్-
జిల-ఇలైకుమ్-మిర్-రబ్బికుమ్-మిన్-ఖబ్‌లి-అన్-
యాతియ-కుముల్-అజాబు-బగ్-తతన్-వ-అన్-తుమ్-
లా-తష్-ఉరూన్. 56. అన్-తఖూల-నఫ్-సున్-యా-హస్-
రతా-అలా-మా-ఫర్-రత్తు-ఫీ-జంబిల్లాహి-వ-ఇన్-కున్తు-
లమినస్-సాఖిరీన్.

فمن اظلم ٢٤ ٤٦٥ الزمر ٣٩

وَبَدَا لَهُمْ سَيِّاٰتُ مَا كَسَبُوْا وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ
يَسْتَهْزِءُوْنَ ۝٤٨ فَاِذَا مَسَّ الْاِنْسَانَ ضُرٌّ دَعَانَا ثُمَّ اِذَا
خَوَّلْنٰهُ نِعْمَةً مِّنَّا قَالَ اِنَّمَاۤ اُوْتِيْتُهٗ عَلٰى عِلْمٍ بَلْ هِىَ فِتْنَةٌ
وَّلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ۝٤٩ قَدْ قَالَهَا الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ
فَمَاۤ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ۝٥٠ فَاَصَابَهُمْ سَيِّاٰتُ
مَا كَسَبُوْا وَالَّذِيْنَ ظَلَمُوْا مِنْ هٰۤؤُلَاۤءِ سَيُصِيْبُهُمْ سَيِّاٰتُ
مَا كَسَبُوْا وَمَا هُمْ بِمُعْجِزِيْنَ ۝٥١ اَوَلَمْ يَعْلَمُوْۤا اَنَّ اللّٰهَ يَبْسُطُ
الرِّزْقَ لِمَنْ يَّشَاۤءُ وَيَقْدِرُ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيٰتٍ لِّقَوْمٍ
يُّؤْمِنُوْنَ ۝٥٢ قُلْ يٰعِبَادِىَ الَّذِيْنَ اَسْرَفُوْا عَلٰۤى اَنْفُسِهِمْ
لَا تَقْنَطُوْا مِنْ رَّحْمَةِ اللّٰهِ اِنَّ اللّٰهَ يَغْفِرُ الذُّنُوْبَ جَمِيْعًا
اِنَّهٗ هُوَ الْغَفُوْرُ الرَّحِيْمُ ۝٥٣ وَاَنِيْبُوْۤا اِلٰى رَبِّكُمْ وَاَسْلِمُوْا لَهٗ مِنْ
قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ الْعَذَابُ ثُمَّ لَا تُنْصَرُوْنَ ۝٥٤ وَاتَّبِعُوْۤا اَحْسَنَ
مَاۤ اُنْزِلَ اِلَيْكُمْ مِّنْ رَّبِّكُمْ مِّنْ قَبْلِ اَنْ يَّاْتِيَكُمُ الْعَذَابُ
بَغْتَةً وَّاَنْتُمْ لَا تَشْعُرُوْنَ ۝٥٥ اَنْ تَقُوْلَ نَفْسٌ يّٰحَسْرَتٰى عَلٰى
مَا فَرَّطْتُّ فِىْ جَنْۢبِ اللّٰهِ وَاِنْ كُنْتُ لَمِنَ السّٰخِرِيْنَ ۝٥٦

منزل ٦

48. మఱియు వారు చేసియున్న పాపకార్యములు వారికి కనఁబడును. మఱివారు ఎద్దానిఁగూర్చి
పరిహాసములాడుచుండిరో అదియే వారిని క్రమ్ముకొను. 49. మఱి మానవునకేదైన ఆపద వచ్చినచో మమ్ము వేఁడును.
ఆ పిదప మేము మా యొద్దనుండి వానికేదైన అనుగ్రహము (మేలు) నొసంగితిమేని యిది నా ప్రయత్నము వలన
నాకు లభించినది అని పలుకసాగును. అట్లు కాదు. అది యొక పరీక్షయున్నది.కాని వారిలో పెక్కురు దీనిని తెలిసికొనరు.
50. వీరికి పూర్వము గడచినవారును ఇట్టి మాటలే పలికిరి. మరల వారు సంపాదించుచున్నది వారి కేమియు పనికి
రాలేదు. 51. మఱి వారు చేసియున్న పాపకార్యములు వారిపైఁబడెను. మరి వారిలో పాపాత్ములైన వారు చేసియున్న
పాపకార్యములు వారిపై బడును మఱి వారు (దేవునికి) లొంగపఱుపఁజాలరు. 52. దేవుఁడు తాను కోరిన వారికి
ఆహారము విశాలముగాను తక్కువగాను ఒసంగువాఁడు అని వీరికిఁ దెలియలేదా! నిశ్చయముగా నిందు విశ్వాసులకు
సూచనలు గలవు. 53. ఓ ప్రవక్త! యిట్లు పలుకుము: “తమ యాత్మలపై అన్యాయములు చేసికొనియున్నట్టి నా
దాసులారా! మీరు దేవుని దయ విషయము నిరాశ చెందకుడు. తప్పక దేవుఁడు అన్ని పాపములను క్షమించును.
అతఁడే క్షమించువాఁడును దయచేయువాఁడును. 54. మఱియు మీరు మీ ప్రభువు వైపునకు మరలుఁడు. మఱి
మీకు శిక్ష కలుగక పూర్వమే మీరు ఆతనికి విధేయులుకండు. మరల మీకేలాటి సహాయమును లభింపఁబోదు. 55.
మఱియు మీకు తెలియకయే ఆకస్మికముగమీపై ఆపదవచ్చి పడక ముందే మీ ప్రభువునుండి మీకుఁ బంపఁబడినట్టి
చాలశ్రేష్ఠమైన దాని ననుసరింపుఁడు. 56. ఒకవేళ యెవఁడైన మానవుఁడు అయ్యో! నా చింత! నేను దేవుని విషయము
కొఱఁత చేసితినే! మఱి నేను పరిహాసములాడుచుంటినే! అని చెప్పునేమో!

57. ఔ-తఖూల-లౌ-అన్నల్లాహ-హదానీ-లకున్‌తు-మినల్-ముత్తఖీన్. 58. ఔ-తఖూల-హీన-తరల్-అజాబ-లౌ-అన్న-లీ-కర్రతన్-ఫ-అకూన-మినల్-ముహ్-సినీన్. 59. బలా-ఖద్-జాఅత్-క ఆ-యతీ-ఫ-కజ్-జబ్‌త-బిహా-వస్-తక్-బర్త-వ-కున్‌త-మినల్-కాఫిరీన్. 60. వయౌమల్-ఖియామతి-తరల్-లజీన-కజబూ-అలల్లాహి-వుజూ-హుహుమ్-ముస్-వద్దతున్-అలైస-ఫీ-జహన్నమ-మస్‌వల్-లిల్-ముత-కబ్బిరీన్. 61. వ-యునజ్-జిల్లా-హుల్-లజీనత్-తఖౌ-బి-మఫా-జతి-హిమ్-లా-యమస్-సుహుముస్-సూఉ-వలా-హుమ్-యహ్-జనూన్. 62. అల్లాహు-ఖాలిఖు-కుల్లి-షై-ఇన్-వహువ-అలా-కుల్లి-షైఇన్-వకీల్. 63. లహూ-మఖాలీదుస్-సమావాతి-వల్-అర్జి-వల్ల-జీన-కఫరూ-బి-ఆయా-తిల్లాహి-ఉలాఇక-హుముల్-ఖాసిరూన్. 64. ఖుల్-అఫ-గైరల్లాహి-తాముఱూన్నీ-అఅ్-బుదు-అయ్యు-హల్-జాహి-లూన్. 65. వల-ఖద్-ఊహియ-ఇలైక-వ-ఇలల్-లజీన-మిన్-ఖబ్-లిక-లఇన్-అష్-రక్‌త-ల-యహ్-బతన్న-అమ-లుక-వల-తకూనన్న-మినల్-ఖాసిరీన్. 66. బలిల్లాహ-ఫఅ్-బుద్-వకుమ్-మినష్-షాకిరీన్. 67. వమా-ఖద-రుల్లాహ-హఖ్‌ఖ-ఖద్-రిహీ-వల్-అర్జు-జమీ-అన్-ఖబ్-జతుహూ-యౌమల్-ఖియామతి-వస్-సమావాతు-మత్-వి-య్యాతుమ్-బి-యమీనిహీ-సుబ్-హానహూ-వత-ఆలా-అమ్మా-యుష్-రికూన్.

اَوْ تَقُوْلَ لَوْ اَنَّ اللّٰهَ هَدٰىنِيْ لَكُنْتُ مِنَ الْمُتَّقِيْنَ ﴿٥٧﴾ اَوْ
تَقُوْلَ حِيْنَ تَرَى الْعَذَابَ لَوْ اَنَّ لِيْ كَرَّةً فَاَكُوْنَ مِنَ
الْمُحْسِنِيْنَ ﴿٥٨﴾ بَلٰى قَدْ جَآءَتْكَ اٰيٰتِيْ فَكَذَّبْتَ بِهَا وَاسْتَكْبَرْتَ
وَكُنْتَ مِنَ الْكٰفِرِيْنَ ﴿٥٩﴾ وَيَوْمَ الْقِيٰمَةِ تَرَى الَّذِيْنَ كَذَبُوْا
عَلَى اللّٰهِ وُجُوْهُهُمْ مُّسْوَدَّةٌ ؕ اَلَيْسَ فِيْ جَهَنَّمَ مَثْوًى
لِّلْمُتَكَبِّرِيْنَ ﴿٦٠﴾ وَيُنَجِّي اللّٰهُ الَّذِيْنَ اتَّقَوْا بِمَفَازَتِهِمْ ۫ لَا
يَمَسُّهُمُ السُّوْٓءُ وَلَا هُمْ يَحْزَنُوْنَ ﴿٦١﴾ اَللّٰهُ خَالِقُ كُلِّ شَيْءٍ ۫ وَّ
هُوَ عَلٰى كُلِّ شَيْءٍ وَّكِيْلٌ ﴿٦٢﴾ لَهٗ مَقَالِيْدُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ؕ وَ
الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ اللّٰهِ اُولٰٓئِكَ هُمُ الْخٰسِرُوْنَ ﴿٦٣﴾ قُلْ
اَفَغَيْرَ اللّٰهِ تَاْمُرُوْٓنِّيْٓ اَعْبُدُ اَيُّهَا الْجٰهِلُوْنَ ﴿٦٤﴾ وَلَقَدْ
اُوْحِيَ اِلَيْكَ وَاِلَى الَّذِيْنَ مِنْ قَبْلِكَ ۚ لَئِنْ اَشْرَكْتَ
لَيَحْبَطَنَّ عَمَلُكَ وَلَتَكُوْنَنَّ مِنَ الْخٰسِرِيْنَ ﴿٦٥﴾ بَلِ اللّٰهَ
فَاعْبُدْ وَكُنْ مِّنَ الشّٰكِرِيْنَ ﴿٦٦﴾ وَمَا قَدَرُوا اللّٰهَ حَقَّ
قَدْرِهٖ ۖ وَالْاَرْضُ جَمِيْعًا قَبْضَتُهٗ يَوْمَ الْقِيٰمَةِ وَالسَّمٰوٰتُ
مَطْوِيّٰتٌۢ بِيَمِيْنِهٖ ؕ سُبْحٰنَهٗ وَتَعٰلٰى عَمَّا يُشْرِكُوْنَ ﴿٦٧﴾

57. లేక దేవు(డు నాకుసన్మార్గము చూపియున్నచో నేను భక్తులతో చేరియుందును అని పలుకునేమో! 58. లేక శిక్షను చూచునపుడు నేను తిరిగి (యిహలోకమునకు) పోయినచో నేనుసత్కార్యములు చేయువారిలో చేరుదును అని పలుకునేమో! (అని పై ధర్మములు విధింప(బడెను)" 59. అట్లు కాదు. నా సూచనలు నీ యొద్దకు వచ్చెను. మరి నీవు వానిని తిరస్కరించితివి. మఱి గర్వించితివి. మరి నీవు అవిశ్వాసులలో(జేరితివి. 60. మఱెవరు దేవునిపై నసత్యములు పలికియుండిరో వారి ముఖములు తీర్పుదినమునందు నల్లనివిగాచూచెదవు. ఏమి? ఈ గర్వించినవారి నివాసస్థానము నరకములో లేదా! 61. మఱియు దేవు(డు భయభక్తులుగలవారికి జయప్రదముగా మోక్షము నొసంగును. వారికి కొంచెమైనను కష్టము కలుగదు. మఱివారు దుఃఖపడరు. 62. దేవు(డే ప్రతివస్తువును సృష్టించువా(డు., మఱియు అత(డే ప్రతివస్తువునకును రక్షకు(డు. 63. ఆకాశముల యొక్కయు భూమి యొక్కయు బీగపు చెవులు అతని యధికారములోనే యున్నవి. మఱెవరు దేవుని సూచనలను తిరస్కరింతురో వారే నష్టము పొందువారలు. 64. ఓ మూఢులారా! ఏమి నేను దేవుని వదలి యితరులను ఆరాధింపవలెనని మీరునన్ను ఆజ్ఞాపింతురా! అని ఓ ప్రవక్త పలుకుము. 65. (ఓ మనుజు(డా) నీవు దేవునికి సాటికల్పించితివేని నీవుచేసినకర్మ వృథాపోవును. మఱి నీవు నష్టముపొందిన వారిలో చేరుదువు. 66. అట్లుకాక నీవు దేవునినే ఆరాధింపవలెను. మఱి కృతజ్ఞత సలుపువారిలో చేరుము అని సందేశము (ఓ ప్రవక్త)! నీకును నీకుపూర్వము గడచిన ప్రవక్తలకును పంప(బడి యున్నది. 67. మఱియు వీరు దేవునికి(దగినంత యోగ్యతను గుర్తింపలేదు. మఱియు పునరుత్థాన దినమునందు భూమియంతయు అతని పిడికిలిలో నుండును. మఱియు ఆకాశములు చుట్ట(బడి అతని కుడిచేతిలో నుండును. అత(డు పరమ పవిత్రు(డు. మఱియు అత(డు వారు కల్పించుసాటికంటె ఉన్నతమైన వా(డు.

68. వ-నుఫిఖ-ఫిస్-సూరి-ఫ-సేఇఖ-మన్-ఫిస్-సమా
వాతి-వమన్-ఫిల్-అర్జి-ఇల్లా-మన్-షాఅల్లాహు-సుమ్మ-
నుఫిఖ-ఫీహి-ఉఖ్రా-ఫ ఇజా-హుమ్-ఖియామున్-యన్-
జురూన్. 69. వ-అష్‌రఖతిల్-అర్జు-బి-నూరి-రబ్బిహా-
వ-వుజి-తల్-కితాబు-వ-జీఅ-బిన్-నబి-య్యీన-వష్-
షుహ-దాఇ-వ-ఖుజియ-బైనహుమ్-బిల్-హఖ్ఖి-వహుమ్-
లా-యుజ్-లమూన్. 70. వవుఫ్ -ఫియత్-కుల్లు-నఫ్-
సిమ్-మా-తమిలత్-వహువ-అత్-లము-బిమా-యఫ్-
తలూన్. 71. వసీ-ఖల్లజీన-కఫరూ-ఇలా-జహన్నమ-
జుమరన్‌హత్తా ఇజా-జాఊహా-ఫుతిహత్-అబ్‌వాబుహా-
వఖాల-లహుమ్-ఖజ-నతుహా-అలమ్-యాతికుమ్-
రుసులుమ్-మిన్-కుమ్-యత్‌లూన-తలైకుమ్-ఆయాతి-
రబ్బికుమ్-వయున్-జి-రూనకుమ్-లిఖాఅ-యౌమికుమ్-
హాజా-ఖాలూ-బలా-వలాకిన్-హఖ్ఖ-ఖత్-కలిమతుల్-
తజాబి-తలల్-కాఫిరీన్. 72. ఖీలద్-ఖులూ-అబ్‌వాబ-
జహన్న-మ-ఖాలిదీన-ఫీహా-ఫ-బీస-మస్-వల్-ముత-
కబ్బిరీన్. 73. వసీఖల్లజీ-నత్-తఖౌ రబ్బహుమ్-ఇలల్-
జన్నతి-జుమరా-హత్తా-ఇజా-జా ఊహా-వ-ఫుతి-హత్-
అబ్-వాబుహా-వఖాల-లహుమ్-ఖజ-నతుహా-సలామున్-
తలై కుమ్-తిబ్‌తుమ్-ఫద్-ఖులూహా-ఖాలిదీన్. 74.
వఖాలుల్-హమ్‌దు-లిల్లాహిల్-లజీ-సదఖనా-వత్-దహూ-
వ-ఔ-రసనల్-అర్జ-నత-బవ్వఉ-మినల్-జన్నతి-
హైసు-నషాఉ-ఫ-నిత్‌మ-అజ్-రుల్-తమిలీన్.

فمن اظلم ٢٤ ٤٦٧ الزمر ٣٩

وَنُفِخَ فِي الصُّوْرِ فَصَعِقَ مَنْ فِي السَّمٰوٰتِ وَمَنْ فِي الْاَرْضِ
اِلَّا مَنْ شَآءَ اللّٰهُ ؕ ثُمَّ نُفِخَ فِيْهِ اُخْرٰى فَاِذَا هُمْ قِيَامٌ يَّنْظُرُوْنَ ﴿٦٨﴾
وَاَشْرَقَتِ الْاَرْضُ بِنُوْرِ رَبِّهَا وَوُضِعَ الْكِتٰبُ وَجِایْٓءَ بِالنَّبِيّٖنَ
وَالشُّهَدَآءِ وَقُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَهُمْ لَا يُظْلَمُوْنَ ﴿٦٩﴾ وَوُفِّيَتْ
كُلُّ نَفْسٍ مَّا عَمِلَتْ وَهُوَ اَعْلَمُ بِمَا يَفْعَلُوْنَ ﴿٧٠﴾ وَسِيْقَ
الَّذِيْنَ كَفَرُوْٓا اِلٰى جَهَنَّمَ زُمَرًا ؕ حَتّٰٓى اِذَا جَآءُوْهَا فُتِحَتْ
اَبْوَابُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَآ اَلَمْ يَاْتِكُمْ رُسُلٌ مِّنْكُمْ
يَتْلُوْنَ عَلَيْكُمْ اٰيٰتِ رَبِّكُمْ وَيُنْذِرُوْنَكُمْ لِقَآءَ يَوْمِكُمْ
هٰذَا ؕ قَالُوْا بَلٰى وَلٰكِنْ حَقَّتْ كَلِمَةُ الْعَذَابِ عَلَى الْكٰفِرِيْنَ ﴿٧١﴾
قِيْلَ ادْخُلُوْٓا اَبْوَابَ جَهَنَّمَ خٰلِدِيْنَ فِيْهَا ۚ فَبِئْسَ مَثْوَى
الْمُتَكَبِّرِيْنَ ﴿٧٢﴾ وَسِيْقَ الَّذِيْنَ اتَّقَوْا رَبَّهُمْ اِلَى الْجَنَّةِ زُمَرًا ؕ
حَتّٰٓى اِذَا جَآءُوْهَا وَفُتِحَتْ اَبْوَابُهَا وَقَالَ لَهُمْ خَزَنَتُهَا
سَلٰمٌ عَلَيْكُمْ طِبْتُمْ فَادْخُلُوْهَا خٰلِدِيْنَ ﴿٧٣﴾ وَقَالُوا
الْحَمْدُ لِلّٰهِ الَّذِيْ صَدَقَنَا وَعْدَهٗ وَاَوْرَثَنَا الْاَرْضَ
نَتَبَوَّاُ مِنَ الْجَنَّةِ حَيْثُ نَشَآءُ ۚ فَنِعْمَ اَجْرُ الْعٰمِلِيْنَ ﴿٧٤﴾

منزل ٦

68. మఱియు సూరు(శంఖము) ఊదఁబడును. కావున ఆకాశములలోనుభూమిలో నున్న వారందఱు సొమ్మసిల్లి
పడిపోవుదురు. కాని దేవుఁడుకోరినవారు (సొమ్మసిల్లరు). మరల అందు రెండవతూరి యూదఁబడఁగానే తక్షణము
వారు లేచి నలుదిక్కులఁజూచెదరు. 69. మఱియు భూమి తన ప్రభువుజ్యోతిచే ప్రకాశింపసాగును. మఱియు అందఱి
కర్మల పత్రములు వారివారి యెదుట నుంచఁబడును. మఱియు ప్రవక్తలును సాక్షులును రప్పింపఁబడుదురు.
మఱి వారి మధ్యన్యాయముగా తీర్పుచేయఁబడును. మఱియు వారిపై నన్యాయము జరుగదు. 70. మఱియు
ప్రతిమానవునకు వాఁడు చేసిన కర్మల ఫలితము సంపూర్ణముగా నొసంగఁబడును. మఱియు అతఁడు మానవులు
చేయుకర్మలు బాగుగ నెఱుంగును. 71. తిరస్కరించుచున్న అవిశ్వాసులు గుంపులు గుంపులుగా నరకము వైపునకు
త్రోలఁబడుదురు. తుదకు వారు నరకము యొద్దకు చేరగా దాని ద్వారములు తెరువబడును. మఱియు ఏమి మీ
ప్రభువు వాక్యములను పఠించి మీకు వినిపించునట్టియు మీకు ఈ దినము వచ్చును అని మిమ్ము
భయపెట్టుచున్నట్టియు ప్రవక్తలు మీలోనుండియే మీ యొద్దకురాలేదా! అని వారితో నరకరక్షకులు పలుకుదురు.
ఎందుకురాలేదు. వచ్చిరి. కాని అవిశ్వాసులపై శిక్షయొక్క యుత్తరవు స్థిరమాయెను అని అవిశ్వాసులు పలుకుదురు.
72. నరక ద్వారములో ప్రవేశింపుఁడు. అందే శాశ్వతముగా నుండుఁడు. గర్వము వహించిన వారి నివాసస్థానము
చాల చెడ్డది అనిచెప్పఁబడును. 73. మఱియు ఎవరు తమ ప్రభువునకు భయపడుచుండిరో వారు గుంపులు
గుంపులుగా స్వర్గము వైపునకు పంపఁబడుదురు. తుదకు వారు స్వర్గము యొద్దకు చేరఁగా దాని ద్వారములు
తెరువఁబడియుండును. మఱియు స్వర్గరక్షకులు వారితో మీకు సలామ్. మీరు మంచివారలు. కావున మీరు స్వర్గములో
ప్రవేశింపుడు. అందే శాశ్వతముగా నుండుఁడు అని పలుకుదురు. 74. మఱి వారు దేవునికే సర్వస్తోత్రములు (కృతజ్ఞతలు)
తగును. అతఁడు మాతో చేసిన తన వాగ్దానమును సత్యపఱచెను. మఱి మమ్ము ఈ భూమికి స్వాములుగాఁజేసెను.
మేము కోరినచోట స్వర్గములో నివాసమేర్పఱచుకొనుదుము. కావున కర్మలుచేసిన వారి ప్రతిఫలము చాల మంచిది
అని పలుకుదురు.

75. వ-తరల్-మలా-ఇకత-హేఫ్-ఫీన-మిన్-హౌలిల్-తేర్షి-యుసబ్-బిహేూన-బి-హేమ్‌ది-రబ్బిహిమ్-వఖుజియ-బైనేహుమ్-బిల్-హేఖ్-ఖే-వ-ఖీలల్-హేమ్‌దు లిల్లాహి-రబ్బిల్-తేలమీన్.

సూరతుల్ ముత్‌మిన్, మక్కీ, రుకూ-9, ఆయతె(85

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

1. హే-మీమ్. 2. తన్-జీలుల్-కితాబి-మినల్లా-హిల్-తేజీజేల్-తేలీమ్ 3. గాఫిరిజ్-జేంబి-వ-ఖాబిలిత్-తౌబి-షదీదిల్-ఇఖా-బి-జేత్-తౌలి లా-ఇలాహ-ఇల్లా-హువ-ఇలైహిల్-మసీర్. 4. మా-యుజాదిలు-ఫీఆయాతిల్లాహి-ఇల్-లల్లజీన-కఫరూ-ఫలా-యుగ్-రుర్క-తఖేల్-లుబుహుమ్-ఫిల్-బిలాద్. 5. కజ్-జబత్-ఖబ్-లహుమ్-ఖౌము-నూహిన్-వల్-అహ్-జాబు-మింబత్-దిహిమ్-వ-హమ్మత్-కుల్లు-ఉమ్మతిమ్-బి-రసూలిహిమ్-లి-యాఖుజూహు-వ-జాదలూ-బిల్-బాతిలి-లి-యుద్-హిజూ-బిహిల్-హేఖ్ఖే-ఫ-అఖజ్-తుహుమ్-ఫ-కైఫ-కాన-ఇఖాబ్. 6. వ-కజాలిక-హేఖ్ఖత్-కలిమతు-రబ్బిక-తేలల్-ల జీన-కఫరూ-అన్నహుమ్-అస్హేబున్నార్. 7. అల్లజీన-యహ్-మిలూ-నల్-తేర్ష-వ-మన్-హౌలహూ-యుసబ్బిహేూన-బిహేమ్‌ది-రబ్బిహిమ్-వ-యూమినూన-బిహీ-వయస్-తగ్-ఫిరూన-లిల్లజీన-ఆమనూ-రబ్బనా-వ-సితేత-కుల్ల-షైఇర్-రహ్-మతన్-వ-ఇల్‌మన్-ఫగ్-ఫిర్-లిల్లజీన-తాబూ వ-త్తబడేూ-నబీ-లక-వ-ఖిహిమ్-తేజాబల్-జహీమ్

فمن اظلم ۲۴ ۴۶۸ المؤمن ۴۰

وَتَرَى الْمَلٰٓئِكَةَ حَآفِّيْنَ مِنْ حَوْلِ الْعَرْشِ يُسَبِّحُوْنَ بِحَمْدِ
رَبِّهِمْ ۚ وَقُضِيَ بَيْنَهُمْ بِالْحَقِّ وَقِيْلَ الْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿۷۵﴾ ع

سُوْرَةُ الْمُؤْمِنِ مَكِّيَّةٌ وَهِيَ خَمْسٌ وَّثَمٰنُوْنَ اٰيَةً وَّتِسْعُ رُكُوْعَاتٍ

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ ○

حٰمٓ ﴿۱﴾ تَنْزِيْلُ الْكِتٰبِ مِنَ اللّٰهِ الْعَزِيْزِ الْعَلِيْمِ ﴿۲﴾ غَافِرِ الذَّنْبِ
وَقَابِلِ التَّوْبِ شَدِيْدِ الْعِقَابِ ذِي الطَّوْلِ ۭ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۭ
اِلَيْهِ الْمَصِيْرُ ﴿۳﴾ مَا يُجَادِلُ فِيْٓ اٰيٰتِ اللّٰهِ اِلَّا الَّذِيْنَ كَفَرُوْا فَلَا
يَغْرُرْكَ تَقَلُّبُهُمْ فِي الْبِلَادِ ﴿۴﴾ كَذَّبَتْ قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ وَّ
الْاَحْزَابُ مِنْ بَعْدِهِمْ ۠ وَهَمَّتْ كُلُّ اُمَّةٍۭ بِرَسُوْلِهِمْ
لِيَاْخُذُوْهُ وَجٰدَلُوْا بِالْبَاطِلِ لِيُدْحِضُوْا بِهِ الْحَقَّ فَاَخَذْتُهُمْ
فَكَيْفَ كَانَ عِقَابِ ﴿۵﴾ وَكَذٰلِكَ حَقَّتْ كَلِمَتُ رَبِّكَ عَلَى الَّذِيْنَ
كَفَرُوْٓا اَنَّهُمْ اَصْحٰبُ النَّارِ ﴿۶﴾ اَلَّذِيْنَ يَحْمِلُوْنَ الْعَرْشَ وَمَنْ
حَوْلَهٗ يُسَبِّحُوْنَ بِحَمْدِ رَبِّهِمْ وَيُؤْمِنُوْنَ بِهٖ وَيَسْتَغْفِرُوْنَ
لِلَّذِيْنَ اٰمَنُوْا ۚ رَبَّنَا وَسِعْتَ كُلَّ شَيْءٍ رَّحْمَةً وَّعِلْمًا فَاغْفِرْ
لِلَّذِيْنَ تَابُوْا وَاتَّبَعُوْا سَبِيْلَكَ وَقِهِمْ عَذَابَ الْجَحِيْمِ ﴿۷﴾

منزل ۶

75. మఱియు దేవదూతలు తమ ప్రభువు యొక్క పవిత్రతను కొనియాడుచు పీఠమునకు చుట్టుక్రమ్ముకొని యుండుటను నీవు చూచెదవు. మఱియు అందఱు మానవుల మధ్య న్యాయముగా తీర్పుచేయబడును. మఱియు సర్వలోకములకు ప్రభువగు అల్లాహ్‌కే సర్వస్తోత్రములున్నవి అని పలుకఁబడును.

సూరయె మూమిన్ 40 మక్కీ 85 వాక్యములు

అమిత దయగలవాడును ప్రేమించువాడునగు అల్లాహ్‌పేర

1. హామీమ్ 2.ఈ గ్రంథము, సర్వశక్తుఁడును సర్వజ్ఞుడును. 3. పాపములను క్షమించువాఁడును క్షమాపణ అంగీకరించువాఁడును కఠినముగా శిక్షించువాడును అనుగ్రహము చేయువాఁడును అగుదేవునిచే పంపఁబడెను. అతఁడు దప్ప వేఱు ఆరాధింపఁదగినవాఁడు లేఁడు. అతని యొద్దకే (అందఱు) తిరిగి పోవలసియున్నది. 4. తిరస్కరించువారలే దేవుని వాక్యములందు పెడవాదములు చేయుదురు. కావున వారుపురములలో తిరుగుట నిన్ను మోసపుచ్చకూడదు. 5. వారికి పూర్వము గడచిన నూహుజాతివారును వారి పిదప వచ్చిన అనేక జాతులవారును తిరస్కరించియున్నారు. మఱియు ప్రతిజాతివారును తమ ప్రవక్తను పట్టుకొనవలెనని కోరిరి. మఱియు అసత్యముతో సత్యమును త్రెంపవలెనని అసత్యవాదములు చేసిరి. కావున నేను వారిని పట్టితిని. మఱి నేను వారికి విధించిన శిక్ష యెట్లుండెనో చూడుఁడు. 6. మఱియు ఇటులే అవిశ్వాసులు నరకనివాసులు అగుదురు అను నీ ప్రభువు వాక్యము తిరస్కరించినట్టివారి విషయము స్థిరమాయెను. 7. పీఠమును మోసికొనియుండు దేవదూతలును దానికి చుట్టునుండు దేవదూతలును తమ ప్రభువు పవిత్రత మహిమలను కొనియాడుచున్నారు. మఱియు ఆతనియందు విశ్వాసము గలిగియున్నారు. మఱియువారు నీదయయు ఎఱుకయు ప్రతి వస్తువును వ్యాపించియున్నది. కావున క్షమాపణ కోరువారిని నీ మార్గమును అనుసరించిన వారిని క్షమింపుము. మరి వారిని నరక శిక్షనుండి రక్షింపుము.

8. రబ్బనా-వ-అద్-ఖిల్-హుమ్-జన్నాతి-అద్ ని-నిల్లతీ-వ-తత్తహుమ్-వమన్-సేలహే-మిన్-ఆబా-ఇహిమ్-వ-అజ్-వాజిహిమ్-వ-జుర్రి-యాతిహిమ్-ఇన్నక-అన్‌తల్-అజీజుల్-హకీమ్. 9. వఖీ-హిముస్-సయ్యి-ఆతి-వ-మన్-తఖీస్-సయ్య-ఆతి-యౌ-మ ఇ-జీన్- ఫఖద్-రహిమ్-తహూ-వ-జాలిక-హువల్-ఫౌజుల్-అజీమ్. 10. ఇన్నల్లజీన-కఫరూ-యునా-దౌన-ల-మఖ్-తుల్లాహి-అక్‌బరు-మిన్-మఖ్-తికుమ్-అన్-ఫుసకుమ్-ఇజ్-తుద్-ఔన-ఇలల్-ఈమాని. ఫతక్‌ఫురూన్. 11. ఖాలూ-రబ్బనా-అమత్త-నస్-నతైని-వ-అహ్-యైత-నస్-నతైని-ఫఅ్-తరఫ్-నా-బి-జునూ-బినా-ఫ-హల్-ఇలా-ఖురూజిమ్-మిన్-సబీల్. 12. జాలి-కుమ్-బి-అన్నహూ-ఇజా-దు ఇ-యల్లాహు-వహ్-దహూ-కఫర్‌తుమ్-వ-ఇన్-యుష్-రక్-బిహీ-తూమినూ-ఫల్-హుక్-ము-లిల్లాహిల్-అలియ్యిల్-కబీర్. 13. హువల్లజీ-యురీకుమ్-ఆయాతిహీ-వ-యునజ్‌జిలు-లకుమ్-మినస్-సమాఇ-రిజ్‌ఖన్-వమా-యత-జక్కరు-ఇల్లాస్-మన్-యునీబ్. 14. ఫద్- ఉల్లాహ-ముఖ్-లి సీన-లహుద్-దీన-వలౌ-కరిహల్-కాఫిరూన్. 15. రఫీ-ఉద్-దర-జాతి-జుల్-అర్‌షి-యుల్-ఖీర్-రూహ-మిన్-అమ్‌రిహీ-అలా-మన్-యషాఉ-మిన్-ఇబాదిహీ-లి-యున్-జిర-యౌమత్-తలాఖ్. 16. యౌమ-హుమ్-బారి-జూన-లా యఖ్- ఫా-అలల్లాహి-మిన్‌హుమ్-షైఉన్-లి-మనిల్-ముల్-కుల్-యౌమ-లిల్లాహిల్-వాహిదిల్-ఖహ్హార్.

رَبَّنَا وَاَدْخِلْهُمْ جَنّٰتِ عَدْنِ ۨالَّتِيْ وَعَدْتَّهُمْ وَمَنْ صَلَحَ
مِنْ اٰبَآئِهِمْ وَاَزْوَاجِهِمْ وَذُرِّيّٰتِهِمْ ۭ اِنَّكَ اَنْتَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ۙ﴿٨﴾ وَقِهِمُ السَّيِّاٰتِ ۭ وَمَنْ تَقِ السَّيِّاٰتِ يَوْمَىِٕذٍ
فَقَدْ رَحِمْتَهٗ ۭ وَذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿٩﴾ اِنَّ الَّذِيْنَ
كَفَرُوْا يُنَادَوْنَ لَمَقْتُ اللّٰهِ اَكْبَرُ مِنْ مَّقْتِكُمْ اَنْفُسَكُمْ
اِذْ تُدْعَوْنَ اِلَى الْاِيْمَانِ فَتَكْفُرُوْنَ ﴿١٠﴾ قَالُوْا رَبَّنَآ اَمَتَّنَا
اثْنَتَيْنِ وَاَحْيَيْتَنَا اثْنَتَيْنِ فَاعْتَرَفْنَا بِذُنُوْبِنَا فَهَلْ اِلٰى
خُرُوْجٍ مِّنْ سَبِيْلٍ ﴿١١﴾ ذٰلِكُمْ بِاَنَّهٗٓ اِذَا دُعِيَ اللّٰهُ وَحْدَهٗ
كَفَرْتُمْ ۚ وَاِنْ يُّشْرَكْ بِهٖ تُؤْمِنُوْا ۭ فَالْحُكْمُ لِلّٰهِ الْعَلِيِّ الْكَبِيْرِ ﴿١٢﴾
هُوَ الَّذِيْ يُرِيْكُمْ اٰيٰتِهٖ وَيُنَزِّلُ لَكُمْ مِّنَ السَّمَاۗءِ رِزْقًا ۭ
وَمَا يَتَذَكَّرُ اِلَّا مَنْ يُّنِيْبُ ﴿١٣﴾ فَادْعُوا اللّٰهَ مُخْلِصِيْنَ لَهُ
الدِّيْنَ وَلَوْ كَرِهَ الْكٰفِرُوْنَ ﴿١٤﴾ رَفِيْعُ الدَّرَجٰتِ ذُو الْعَرْشِ ۚ
يُلْقِي الرُّوْحَ مِنْ اَمْرِهٖ عَلٰي مَنْ يَّشَاۗءُ مِنْ عِبَادِهٖ لِيُنْذِرَ
يَوْمَ التَّلَاقِ ۙ﴿١٥﴾ يَوْمَ هُمْ بٰرِزُوْنَ ڬ لَا يَخْفٰى عَلَي اللّٰهِ
مِنْهُمْ شَيْءٌ ۭ لِمَنِ الْمُلْكُ الْيَوْمَ ۭ لِلّٰهِ الْوَاحِدِ الْقَهَّارِ ﴿١٦﴾

8. ఓ మా ప్రభువా! నీవు వారికి వాగ్దానము చేసియున్నట్టి శాశ్వతముగానుండు స్వర్గవనములలో వారిని ప్రవేశింపఁజేయుము. మఱి వారి తండ్రులలోను వారి భార్యలలోను వారి సంతానములలోను పుణ్యాత్ములైనవారిని కూడ ప్రవేశింపఁజేయుము. నిశ్చయముగా నీవు సర్వశక్తుఁడవు. వివేచనాపరుఁడవు. 9. మఱి వారిని కష్టములనుండి కాపాడుము. మఱి ఆ దినమునందలి కష్టములనుండి నీవు ఎవ్వనిని రక్షించితివో వానిపై నీవు దయచేసితివి. మఱియు ఇదియే గొప్ప విజయము అని విశ్వాసుల కొఱకు దేవునితో క్షమాపణ వేఁడుచు ప్రార్థింతురు. 10. అవిశ్వాసులైనట్టివారిని పిలిచి, వారితో మీ యాత్మలనుండి మీరు అసహ్యపడుచున్న దానికంటె హెచ్చుగా దేవుఁడు మీతో అసహ్యపడుచుండెను. మీరు విశ్వాసము వైపునకు పిలువఁబడుచున్నపుడు మీరు తిరస్కరించుచుంటిరి" అని చెప్పఁబడును. 11. "ఓ మా ప్రభువా! నీవు మాకు రెండుసార్లు చావు నొసంగితివి. మరి రెండుసార్లు ప్రాణము పోసితివి. ఇపుడు మేము మా పాపముల నొప్పుకొంటిమి. కావున ఇకఁనైనను మేము బయటికి వచ్చుటకు మార్గమున్నదా!" అని వారు పలుకుదురు. 12. ఇది మీకుఁగలుగుటకు కారణమేమనఁగా ఒక్క దేవుని పేరు తీసికొనఁబడునపుడు మీరు తిరస్కరించుచుంటిరి. అతనికి సాటి కల్పింపఁబడినచో మీరు విశ్వసించుచుంటిరి. కావున ఈ తీర్పు మహోన్నతుఁడును సర్వాధికుఁడును. అగు దేవుఁడు విధించినది (అని వారితో చెప్పఁబడును.) 13. అతఁడే మీకు తన సూచనలను చూపించుచున్నాఁడు. మఱియు అతఁడే మీ కొఱకు ఆకాశమునుండి యాహారమును పంపుచుచున్నాఁడు. మఱి దేవునివైపునకు మరలువాఁడే బోధను గ్రహించును. 14. కావున అవిశ్వాసులు అసహ్యపడినను మీరు దేవునినే ప్రత్యేకమైన విశ్వాస భక్తులతో ఆరాధింపుడు. 15. అతఁడు మహోన్నతమైన పదవులుగలవాఁడు. (గొప్ప మహిమలు గలవాఁడు). సింహాసనమునకు స్వామి. అతఁడు తనభక్తులలో తానుకోరిన వానికి తన సందేశము పంపుచున్నాఁడు. ప్రవక్త (ప్రజలను) రానున్న దర్శనము యొక్క దినమును గూర్చి భయపెట్టుటకుఁ గాను (సందేశము పంపును.) 16. ఆ దినము జనులందరు బయలు దేరి వచ్చి నిలుతురు. వారి విషయము ఎద్దియును దేవునికి మఱుఁగుపడి యుండదు. ఈ దినము ఎవరికి ప్రభుత్వము గలదు! సర్వాధికుఁడగు ఒక్క దేవునికే గలదు.

17. అల్-యౌమ-తుజ్-జా-కుల్లునఫ్-సిమ్-బిమా-
కసబత్-లా జుల్-మల్-యౌమ-ఇన్నల్లాహ-సరీఉల్-
హిసాబ్. 18. వ-అన్-జిర్‌హుమ్-యౌమల్-ఆజిఫతి-
ఇజిల్-ఖులూబు-లదల్-హనాజిరి-కాజిమీన్-మా-లిజ్-
జాలిమీన మిన్-హమీమ్-వలా-షఫీ-ఇన్-యుతా ఉ. 19.
యఅ్-లము-ఖాఇ-నతల్-అఅ్-యుని-వమా-తుఖ్-ఫిస్-
సుదూర్. 20. వల్లాహు-యఖ్‌జీబిల్-హఖ్ఖి-వల్లజీన-
యద్- ఊన-మిన్-దూనిహీ-లాయఖ్-జూన-బి-షైఇన్-
ఇన్నల్లాహ-హువస్-సమీ ఉల్-బసీర్. 21. అవ-లమ్-
యసీరూ-ఫిల్-అర్జి-ఫ-యన్-జురూ-కైఫ-కాన-ఆఖి-
బతుల్-లజీన-కానూ-మిన్-ఖబ్-లిహిమ్-కానూ-హుమ్-
అషద్ద-మిన్-హుమ్-ఖువ్వతన్-వ-ఆసారన్-ఫిల్-అర్జి-
ఫ-అఖజ-హుముల్లాహు-బి-జునూ-బిహిమ్-వమా-కాన-
లహుమ్-మినల్లాహి-మిన్-వాఖ్-. 22. జాలిక-బి-
అన్నహుమ్-కానత్-తా-తీహిమ్-రుసులు-హుమ్-బిల్-
బయ్యినాతి-ఫ-కఫరూ-ఫ-అఖజ-హుముల్లాహు-ఇన్నహూ-
ఖవియ్యున్-షదీదుల్-ఇఖాబ్. 23. వల-ఖద్-అర్-సల్నా-
మూసా-బి-ఆయాతినా-వ-సుల్-తానిమ్-ముబీన్. 24.
ఇలా-ఫిర్-ఔన-వ-హామాన-వ-ఖారూన-ఫ-ఖాలూ-
సాహిరున్-కజ్- జాబ్. 25. ఫలమ్మా-జా-అహుమ్-బిల్-
హఖ్ఖి-మిన్-ఇన్‌దినా-ఖాలుఖ్-తులూ అబ్-నాఅల్-
లజీన-ఆమనూ-మఅహూ-వస్-తహ్-యూ-నిసా-
అహుమ్-వమా-కైదుల్-కాఫిరీన-ఇల్లా-ఫీ-జలాల్.

فمن اظلم ۲۴ ۴۷۰ المؤمن ۴۰

اَلْيَوْمَ تُجْزٰى كُلُّ نَفْسٍۭ بِمَا كَسَبَتْ ؕ لَا ظُلْمَ الْيَوْمَ ؕ اِنَّ اللّٰهَ
سَرِيْعُ الْحِسَابِ ﴿۱۷﴾ وَاَنْذِرْهُمْ يَوْمَ الْاٰزِفَةِ اِذِ الْقُلُوْبُ لَدَى
الْحَنَاجِرِ كٰظِمِيْنَ ؕ مَا لِلظّٰلِمِيْنَ مِنْ حَمِيْمٍ وَّلَا شَفِيْعٍ
يُّطَاعُ ﴿۱۸﴾ يَعْلَمُ خَآئِنَةَ الْاَعْيُنِ وَمَا تُخْفِى الصُّدُوْرُ ﴿۱۹﴾
وَاللّٰهُ يَقْضِىْ بِالْحَقِّ ؕ وَالَّذِيْنَ يَدْعُوْنَ مِنْ دُوْنِهٖ لَا
يَقْضُوْنَ بِشَىْءٍ ؕ اِنَّ اللّٰهَ هُوَ السَّمِيْعُ الْبَصِيْرُ ﴿۲۰﴾ اَوَلَمْ
يَسِيْرُوْا فِى الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ الَّذِيْنَ
كَانُوْا مِنْ قَبْلِهِمْ ؕ كَانُوْا هُمْ اَشَدَّ مِنْهُمْ قُوَّةً وَّاٰثَارًا فِى
الْاَرْضِ فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ وَمَا كَانَ لَهُمْ مِّنَ اللّٰهِ
مِنْ وَّاقٍ ﴿۲۱﴾ ذٰلِكَ بِاَنَّهُمْ كَانَتْ تَّاْتِيْهِمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ
فَكَفَرُوْا فَاَخَذَهُمُ اللّٰهُ ؕ اِنَّهٗ قَوِىٌّ شَدِيْدُ الْعِقَابِ ﴿۲۲﴾ وَلَقَدْ
اَرْسَلْنَا مُوْسٰى بِاٰيٰتِنَا وَسُلْطٰنٍ مُّبِيْنٍ ﴿۲۳﴾ اِلٰى فِرْعَوْنَ وَ
هَامٰنَ وَقَارُوْنَ فَقَالُوْا سٰحِرٌ كَذَّابٌ ﴿۲۴﴾ فَلَمَّا جَآءَهُمْ
بِالْحَقِّ مِنْ عِنْدِنَا قَالُوا اقْتُلُوْٓا اَبْنَآءَ الَّذِيْنَ اٰمَنُوْا مَعَهٗ
وَاسْتَحْيُوْا نِسَآءَهُمْ ؕ وَمَا كَيْدُ الْكٰفِرِيْنَ اِلَّا فِىْ ضَلٰلٍ ﴿۲۵﴾

منزل ۶

17. ఈ దినము ప్రతి మనుజునకును వాఁడు చేసియున్న కర్మలకు ఫలితము ఒసంగఁబడును. ఈ దినము ఏలాటి అన్యాయము జరుగదు. దేవుఁడు అతి శీఘ్రముగా లెక్కతీర్చువాఁడు. 18. మఱియు సమీపమములో రానున్న దినమును గూర్చి జనులను నీవుభయపెట్టుము. అపుడు గుండెలు గొంతుల వఱకు వచ్చి అదుము కొనుచుండును. (ఆ దినమున) దుర్మార్గులకు తోడుపడు స్నేహితుఁడుగాని మాట చెల్లునటువంటి సిఫారసు చేయువాఁడుగాని యుండనేరరు. 19. ఆతఁడు దొంగ చూపులను హృదయములలో దాగి యున్న విషయముల నెఱుంగును. 20. దేవుఁడు న్యాయముగా తీర్పుచేయును. మరి వీరు దేవుని వదలి ఎవరిని పిలుచుచున్నారో వారు ఏలాటి తీర్పును చేయఁజాలరు. దేవుఁడే సర్వమును వినువాఁడును సర్వము చూచువాఁడును. 21. ఏమి వారు భూమిలో సంచారము చేసి తమకు పూర్వము గడచినవారిగతి యేమాయెనో వారుచూడలేదా! వారు (పూర్వులు) వీరికంటె బలములోను వారు వదలి పోయిన గుర్తులలోను చాల యెక్కువగా నుండిరి. మరల వారు చేసిన పాపములకుఁగాను దేవుఁడు వారిని శిక్షించెను. మఱి దేవుని (శిక్ష) నుండి వారిని రక్షించువాఁడు వారికెవఁడును లేకుండెను. 22. ఇది యెందుకన వారి ప్రవక్తలు వారి యొద్దకు స్పష్టమైన సూచనలను తీసికొని వచ్చుచుండిరి. మఱివారు తిరస్కరించిరి. కావున దేవుఁడు వారిని శిక్షించెను. నిశ్చయముగా ఆతఁడు చాల బలిష్ఠుఁడును కఠినముగా శిక్షించువాఁడును. 23. మఱియు మేము మూసాకు మా సూచనలును స్పష్టమైన సనదు (ప్రమాణము)ను ఒసంగి. 24. ఫిరౌను హామాను ఖారూనుయొద్దకు పంపఁగా "ఈతడు జాలవిద్యగాఁడును, అసత్యవాదియు అని" వారు పలికిరి. 25. ఆ పిదప మూసా మా యొద్దనుండి సత్యము తీసికొని ప్రజలయొద్దకు రాఁగా "వారు ఆతనితోఁబాటు విశ్వసించినవారి పుత్రులను చంపివేయుఁడు. మఱి వారికుమార్తెలను బ్రతుకనియ్యుఁడు". అని పలికిరి. మరి అవిశ్వాసుల కుట్ర సాగలేదు.

26.వ-ఖాల-ఫిర్-ఔను-జరూనీ-అఖ్‌తుల్-మూసా-వల్-
యద్ ఉ్-రబ్బహూ-ఇన్నీ-అఖాఫు-అన్-యుబద్దిల-
దీనకుమ్-ఔ-అన్-యుజ్-హిర-ఫిల్-అర్‌జిల్ ఫసాద్. 27.
వ-ఖాల-మూసా-ఇన్నీ-ఉజ్‌తు-బిరబ్బీ-వరబ్బికుమ్-
మిన్-కుల్లి-ముత-కబ్బి-రిల్-లాయూమిను-బి-యౌమిల్-
హిసాబ్. 28. వ-ఖాల-రజులుమ్-మూమినుమ్-మిన్-
ఆలి-ఫిర్-ఔన-యక్-తుము-ఈ మానహూ-అతఖ్-
తులూన-రజులన్-అన్-యఖూల-రబ్బి-యల్లాహు-వఖద్-
జాఅకుమ్-బిల్- బయ్యినాతి-మిర్-రబ్బికుమ్-వ-ఇన్-
యకున్-కాజి-బన్-ఫ-అలైహి-కజిబుహూ-వ ఇన్-యకు-
సాదిఖన్-యుసిబ్-కుమ్-బఅ్‌జుల్-లజీ-య ఇదు-కుమ్-
ఇన్నల్లాహ-లా-యహ్‌దీ-మన్-హువ-ముస్-రిపున్-కజ్-
జాబ్. 29. యా-ఖౌమి-లకు-ముల్-ముల్-కుల్-యౌమ-
జాహి-రీన-ఫిల్-అర్జి-ఫ-మన్-యన్-సురునా-మింబా-
సిల్లాహి-ఇన్-జాఅనా-ఖాల-ఫిర్‌ఔను-మా-ఉరీ-కుమ్-
ఇల్లా-మా-అరా-వమా-అహ్-దీకుమ్-ఇల్లా-సబీ-లర్-
రషాద్. 30. వ-ఖాలల్-లజీ-ఆమన-యాఖౌమి-ఇన్నీ-
అఖాఫు-అలైకుమ్-మిస్-ల-యౌమిల్-అహ్-జాబ్. 31.
మిస్‌ల-దాబి-ఖౌమి-నూహిన్-వ-ఆదిన్-వ-సమూద-
వల్లజీన-మింబఅ్-దిహిమ్-వ-మల్లాహు-యురీదు-జుల్-
మల్-లిల్-ఇబాద్. 32. వ-యా-ఖౌమి-ఇన్నీ-అఖాఫు-
అలైకుమ్-యౌమత్-తనాద్.

فمن اظلم ٢٤ ٤٧١ المؤمن ٤٠

وَقَالَ فِرْعَوْنُ ذَرُوْنِيْٓ اَقْتُلْ مُوْسٰى وَلْيَدْعُ رَبَّهٗ ۚ اِنِّيْٓ
اَخَافُ اَنْ يُّبَدِّلَ دِيْنَكُمْ اَوْ اَنْ يُّظْهِرَ فِي الْاَرْضِ
الْفَسَادَ ﴿٢٦﴾ وَقَالَ مُوْسٰٓى اِنِّيْ عُذْتُ بِرَبِّيْ وَرَبِّكُمْ
مِّنْ كُلِّ مُتَكَبِّرٍ لَّا يُؤْمِنُ بِيَوْمِ الْحِسَابِ ﴿٢٧﴾ وَقَالَ رَجُلٌ
مُّؤْمِنٌ ۖ مِّنْ اٰلِ فِرْعَوْنَ يَكْتُمُ اِيْمَانَهٗٓ اَتَقْتُلُوْنَ رَجُلًا
اَنْ يَّقُوْلَ رَبِّيَ اللّٰهُ وَقَدْ جَآءَكُمْ بِالْبَيِّنٰتِ مِنْ رَّبِّكُمْ ؕ
وَاِنْ يَّكُ كَاذِبًا فَعَلَيْهِ كَذِبُهٗ ۚ وَاِنْ يَّكُ صَادِقًا يُّصِبْكُمْ
بَعْضُ الَّذِيْ يَعِدُكُمْ ؕ اِنَّ اللّٰهَ لَا يَهْدِيْ مَنْ هُوَ مُسْرِفٌ
كَذَّابٌ ﴿٢٨﴾ يٰقَوْمِ لَكُمُ الْمُلْكُ الْيَوْمَ ظٰهِرِيْنَ فِي الْاَرْضِ ۡ
فَمَنْ يَّنْصُرُنَا مِنْۢ بَاْسِ اللّٰهِ اِنْ جَآءَنَا ؕ قَالَ فِرْعَوْنُ
مَآ اُرِيْكُمْ اِلَّا مَآ اَرٰى وَمَآ اَهْدِيْكُمْ اِلَّا سَبِيْلَ الرَّشَادِ ﴿٢٩﴾
وَقَالَ الَّذِيْٓ اٰمَنَ يٰقَوْمِ اِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ مِّثْلَ
يَوْمِ الْاَحْزَابِ ﴿٣٠﴾ مِثْلَ دَاْبِ قَوْمِ نُوْحٍ وَّعَادٍ وَّثَمُوْدَ
وَالَّذِيْنَ مِنْۢ بَعْدِهِمْ ؕ وَمَا اللّٰهُ يُرِيْدُ ظُلْمًا لِّلْعِبَادِ ﴿٣١﴾
وَيٰقَوْمِ اِنِّيْٓ اَخَافُ عَلَيْكُمْ يَوْمَ التَّنَادِ ﴿٣٢﴾

منزل ٦

26. మఱియు "నన్ను వదలి పెట్టఁడు. నేను మూసాను చంపివేయుదును. మఱి మూసా తన ప్రభువును పిలుచుకొనవలెను. అతఁడు మీ మతమును మార్చివేయును. లేదా దేశములో ఉపద్రవము వ్యాపింపఁజేయును అని నాకు భీతిగలదు" అని ఫిరఔను పలికెను. 27. మఱియు లెక్క తీసికొనఁబడు దినమును నమ్మని ప్రతి గర్వియొక్క కీడునుండి రక్షణపొందుటకై నా ప్రభువును మీ ప్రభువును అగుదేవునిశరణు చొచ్చుచున్నాను" అని మూసా పలికెను. 28. ఫిరౌనుజనులలో తన విశ్వాసమును దాఁచుచున్నట్టి యొక విశ్వాసియైన పురుషుఁడు "ఏమి! నా ప్రభువు దేవుఁడు అని పలుకునట్టి యొక మనుజుని మీరు చంపుదురా! అతఁడు మీ ప్రభువునుండి మీ యొద్దకు స్పష్టమైన సూచనలు తీసికొనివచ్చియున్నాఁడు. మఱియు అతఁడు అసత్యము పలుకుచునున్నచో వాని అసత్యము వానిపైననే పడును. మఱియు అతఁడు సత్యవంతుఁడే అయినచో అతఁడు ఎద్దానిఁగూర్చి మిమ్ము భయపెట్టుచున్నాఁడో అందు ఏదైన మీకువచ్చును. ఎవఁడు హద్దును మీరి, చాల అబద్ధములు పలుకునో వానికి దేవుఁడు మార్గము చూపఁడు. 29. ఓ నా కులము వారలార! ఈ దినము మీ ప్రభుత్వమున్నది. ఈ దేశములో మీరు అధికారులుగా నున్నారు. మరల దేవునినుండి మాకు ఆపద వచ్చినచో మా కెవరు తోడుపడఁగలరు" అని పలికెను. "నాకు తోఁచినది మీకు తెలుపుచున్నాను. మఱి నేను మంచిమార్గమే మీకుఁజూపుచున్నాను" అని ఫిరౌను పలికెను. 30,31. మఱియు ఆ విశ్వసించిన యాతఁడు "ఓ నాకులమువారలార! పూర్వము గడచిన జాతులవారలగు నూహు ఆదు, సమూదువారికిని మరి వీరిపిదప వచ్చిన జాతులవారికినివచ్చిన దుర్గతిగల దినము మీకుఁగూడ వచ్చునని నాకు భీతి గలదు. మఱి దేవుఁడు దాసులపై అన్యాయము చేయఁగోరఁడు. 32. మఱి ఓ నా జనులార! పిలుపుదినము మీకు వచ్చును అని నాకు భీతిగలదు.

33. యౌమ-తువల్లూన-ముద్-బిరీన-మా-లకుమ్-
మినల్లాహి-మిన్-ఆసిమిన్-వ-మన్-యుజ్-లి-లిల్లాహు-
ఫమా-లహూ-మిన్-హాద్. 34. వలఖద్-జాఅకుమ్-
యూసుఫు-మిన్-ఖబ్‌లు-బిల్-బయ్యి-నాతి-ఫమా-జిల్
తుమ్-ఫీ-షక్కిమ్-మిమ్మా-జాఅకుమ్-బిహీ-హత్తా-ఇజా-
హలక-ఖుల్-తుమ్-లన్-యబ్-అసల్లాహు-మింబఅ్-
దిహీ-రసూలన్-కజాలిక-యుజిల్-లుల్లాహు-మన్-హువ-
ముస్-రిఫుమ్-ముర్‌తాబ్. 35. అల్ల-జీన-యుజా-దిలూన-
ఫీ-ఆయా-తిల్లాహి-బిగైరి-సుల్-తానిన్-అతాహుమ్-
కబుర-మఖ్-తన్-ఇన్-దల్లాహి-వ-ఇన్-దల్లజీన-ఆమనూ-
కజాలిక-యత్-బఉల్లా-హు-అ-లా-కుల్లి-ఖల్-బి-ముత-
కబ్బిరిన్-జబ్బార్. 36. వ-ఖాల-ఫిర్‌ఔను-యా-హామానుబ్
ని-లీ-సర్-హల్-లఅల్లీ-అబ్-లు గుల్-అస్‌బాబ్. 37.
అస్-బాబస్-సమావాతి-ఫ-అత్-తలిఅ-ఇలా-ఇలాహి-
మూసా-వ-ఇన్నీ-ల-అజున్నుహూ-కాజిబన్-వ-కజాలిక-
జుయ్యిన-లి-ఫిర్-ఔన-సూ ఉ-అమలిహీ-వ-సుద్ద-అనిస్-
సబీల్-వమా-కైదు-ఫిర్‌ఔన- ఇల్లా-ఫీ-తబాబ్. 38. వ-
ఖాలల్లజీ-ఆమన-యా-ఖౌమిత్-తబిఊని-అహ్-దికుమ్-
సబీలర్-రషాద్. 39. యా-ఖౌమి-ఇన్నమా-హాజి-హిల్-
హయాతుద్-దున్యామతా-ఉన్-వ ఇన్నల్-ఆఖిరత-హియ-
దారుల్-ఖరార్. 40. మన్-అమిల-సయ్యి-అతన్-
ఫలాయుజ్ జా-ఇల్లా-మిస్-లహా-వమన్-అమిల-సాలి-
హమ్-మిన్-జకరిన్-ఔ-ఉన్‌సా వహువ-మూమినున్-ఫ-
ఉలా ఇక-యద్-ఖులూ నల్-జన్నత-యుర్-జఖూన-
ఫీహా-బిగైరి-హిసాబ్.

فمن اظلم ۲۴ ۴۷۲ المؤمن ۴۰

يوم تولون مدبرين ما لكم من الله من عاصم ومن يضلل
الله فما له من هاد ﴿٣٣﴾ ولقد جاءكم يوسف من قبل
بالبينت فما زلتم في شك مما جاءكم به حتى اذا هلك قلتم
لن يبعث الله من بعده رسولا كذلك يضل الله من هو
مسرف مرتاب ﴿٣٤﴾ الذين يجادلون في ايت الله بغير سلطن
اتهم كبر مقتا عند الله وعند الذين امنوا كذلك يطبع
الله على كل قلب متكبر جبار ﴿٣٥﴾ وقال فرعون يهامن ابن
لي صرحا لعلي ابلغ الاسباب ﴿٣٦﴾ اسباب السموت فاطلع
الى اله موسى واني لاظنه كاذبا وكذلك زين لفرعون سوء
عمله وصد عن السبيل وما كيد فرعون الا في تباب ﴿٣٧﴾ ع
وقال الذي امن يقوم اتبعون اهدكم سبيل الرشاد ﴿٣٨﴾
يقوم انما هذه الحيوة الدنيا متاع وان الاخرة هي دار
القرار ﴿٣٩﴾ من عمل سيئة فلا يجزى الا مثلها ومن
عمل صالحا من ذكر او انثى وهو مؤمن فاولئك
يدخلون الجنة يرزقون فيها بغير حساب ﴿٤٠﴾

منزل ۶

33. ఆ దినమున మీరు వెన్నిచ్చి మరలిపోవుదురు. దేవుని (శిక్ష) నుండి మిమ్ము కాపాడు వాఁడెవఁడును లేఁడు.
మఱి దేవుఁడు ఎవ్వనిని మార్గము తప్పించునో వానికి మార్గము చూపు వాఁడెవఁడును లేఁడు. 34. దీనికి పూర్వము
యూసుపు స్పష్టమైన సూచనలు తీసికొని మీ యొద్దకువచ్చియుండెను. మరి మీరు మీ యొద్దకు వచ్చినదానిఁగూర్చి
సందేహములోనే పడియుంటిరి. తుదకు అతఁడు మృతినొందెను. అపుడు మీరు ఇఁక దేవుడు ఈతని పిదప ఎన్నటికిని
ప్రవక్తను పంపఁడు అని పలుకసాగిరి. ఇటులే ఎవరు హద్దును మీఱి సందేహములో పడి యుండి. 35. తమ యొద్ద
ఏలాటి ప్రమాణము లేకుండనే దేవుని వాక్యములలో పెడవాదములు చేయుదురో వారిని దేవుఁడు మార్గము నుండి
తప్పించును. ఈ పెడవాదము దేవునియొద్దను విశ్వసించినవారి యొద్దను చాల అసహ్యమైనది. ఇటులే గర్వమును
దౌర్జన్యమును చేయు ప్రతి మనుజుని హృదయముపై దేవుఁడు ముద్రవేయును" అని పలికెను. 36. మఱియు ఓ
హామాను! నా కొఱకు నొక యెత్తయిన మేడ కట్టుము. 37. ఆకాశములకు పోవు మార్గముల వఱకు పోయి మూసా
యొక్క దేవునిని తొంగిచూచెదను. మరి నేనుమూసాను అసత్యవంతునిగా తలఁచుచున్నాను అని ఫిరౌను పలికెను.
మఱియు నిట్లు ఫిర్‌ఔను యొక్క చెడ్డపనులు వానికి మంచివిగా కనఁబడెను. మఱివాఁడు సన్మార్గమునకు రాక
నిలిచిపోయెను. మఱి ఫిర్‌ఔను పన్నిన ప్రతి యత్నమును నాశము నొందెను. 38. మఱియు విశ్వసించినయాతఁడు
"ఓ నాకులము వారలార! నన్ను అనుసరింపుఁడు. నేను మీకు మంచిమార్గముచూపుదును. 39. ఓ నాకులమువారలార!
ఈ యిహలోకజీవితము కొన్నాళ్లు సౌఖ్యము గలది మాత్రమే. మఱి పరలోకమే స్థిరముగా నుండు చోటు. 40.
మఱెవఁడు పాపము చేయునో దానికి సరిసమానమైన శిక్షమాత్రమే వానికి లభించును. మఱి విశ్వాసులై సత్కార్యములు
చేయువారలు పురుషులైనను స్త్రీలైనను స్వర్గవనములలో ప్రవేశింతురు. అందువారికి అమితముగ ఆహారము
లభించును.

41. వ-యాఖౌమి-మాలీ-అద్ ఊకుమ్-ఇలన్-నజాతి-వ-తద్-ఊ-ననీ-ఇలన్నార్. 42. తద్ ఊననీ-లిఅక్-ఫుర బిల్లాహి-వ-ఉష్-రిక-బిహీ-మాలైస-లీ బిహీఇల్-మున్-వ-అన-అద్ ఊ కుమ్-ఇలల్-తజీజిల్-గప్ఫార్. 43. లాజరమ అన్నమా-తద్-ఊననీ-ఇలైహి-లైస-లహూ-దత్ వతున్-ఫిద్-దున్యా-వలా-ఫిల్-ఆఖిరతి-వ-అన్న మరద్దనా-ఇలల్లాహి-వఅన్నల్-ముస్‌రి-ఫీన-హుమ్-అస్‌హాబున్నార్. 44. ఫస-తజ్-కురూన-మా-అఖూలు-లకుమ్-వ-ఉఫవ్విజు-అమ్రీ-ఇలల్లాహి ఇన్నల్లాహ-బసీరుమ్-బిల్-ఇబాద్. 45. ఫ-వఖాహుల్లాహు-సయ్యి-ఆతి-మా-మకరూ-వహాఖ-బి-ఆలి-ఫిర్‌ఔన-సూఉల్-తజాబ్. 46. అన్నారు-యుత్-రజూన-తలైహా-గుదువ్వన్-వ-అషి-య్యన్-వ-యౌమ-తఖూముస్-సాతతు-అద్-ఖిలూ-ఆలఫిర్‌ఔన-అషద్దల్-తజాబ్. 47. వ-ఇజ్-యత హాజ్జూన-ఫిన్నారి-ఫ-యఖూ-లుజ్-జతా-ఫాఉ-లిల్లజీ-నస్‌తక్-బరూ-ఇన్నా-కున్నా-లకుమ్-తబతన్-ఫ-హల్-అన్‌తుమ్-ముగ్‌నూన-తన్నానసీ-బమ్-మినన్నార్. 48. ఖాలల్-లజీ-నస్-తక్-బరూ-ఇన్నా-కుల్లున్-ఫీ హా-ఇన్నల్లాహ-ఖద్-హకమ-బైనల్-ఇబాద్. 49. వ-ఖాలల్-లజీన-ఫిన్నారి-లి-ఖజనతి-జహన్న-మద్ ఊ-రబ్బకుమ్-యు-ఖఫ్-ఫిఫ్-తన్నా-యౌమమ్-మినల్-తజాబ్.

فمن اظلم ۲۴ ۴۷۳ المؤمن ۴۰

وَيٰقَوْمِ مَا لِيْٓ اَدْعُوْكُمْ اِلَى النَّجٰوةِ وَتَدْعُوْنَنِيْٓ اِلَى النَّارِ ﴿۴۱﴾
تَدْعُوْنَنِيْ لِاَكْفُرَ بِاللّٰهِ وَاُشْرِكَ بِهٖ مَا لَيْسَ لِيْ بِهٖ عِلْمٌ ۡ
وَّاَنَا اَدْعُوْكُمْ اِلَى الْعَزِيْزِ الْغَفَّارِ ﴿۴۲﴾ لَا جَرَمَ اَنَّمَا تَدْعُوْنَنِيْٓ
اِلَيْهِ لَيْسَ لَهٗ دَعْوَةٌ فِي الدُّنْيَا وَلَا فِي الْاٰخِرَةِ وَاَنَّ مَرَدَّنَآ
اِلَى اللّٰهِ وَاَنَّ الْمُسْرِفِيْنَ هُمْ اَصْحٰبُ النَّارِ ﴿۴۳﴾ فَسَتَذْكُرُوْنَ
مَآ اَقُوْلُ لَكُمْ ۭ وَاُفَوِّضُ اَمْرِيْٓ اِلَى اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ بَصِيْرٌۢ
بِالْعِبَادِ ﴿۴۴﴾ فَوَقٰىهُ اللّٰهُ سَيِّاٰتِ مَا مَكَرُوْا وَحَاقَ
بِاٰلِ فِرْعَوْنَ سُوْۗءُ الْعَذَابِ ﴿۴۵﴾ ۚ اَلنَّارُ يُعْرَضُوْنَ عَلَيْهَا
غُدُوًّا وَّعَشِيًّا ۚ وَيَوْمَ تَقُوْمُ السَّاعَةُ ۣ اَدْخِلُوْٓا اٰلَ
فِرْعَوْنَ اَشَدَّ الْعَذَابِ ﴿۴۶﴾ وَاِذْ يَتَحَاۗجُّوْنَ فِي النَّارِ
فَيَقُوْلُ الضُّعَفٰۗؤُا لِلَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُنَّا لَكُمْ
تَبَعًا فَهَلْ اَنْتُمْ مُّغْنُوْنَ عَنَّا نَصِيْبًا مِّنَ النَّارِ ﴿۴۷﴾
قَالَ الَّذِيْنَ اسْتَكْبَرُوْٓا اِنَّا كُلٌّ فِيْهَآ ۙ اِنَّ اللّٰهَ قَدْ حَكَمَ
بَيْنَ الْعِبَادِ ﴿۴۸﴾ وَقَالَ الَّذِيْنَ فِي النَّارِ لِخَزَنَةِ جَهَنَّمَ
ادْعُوْا رَبَّكُمْ يُخَفِّفْ عَنَّا يَوْمًا مِّنَ الْعَذَابِ ﴿۴۹﴾

منزل ۶

41. మఱియు ఓ నాకులమువారలారా! ఇదేమిటి నేను మిమ్ము మోక్షమువైపునకు పిలుచుచున్నాను మఱి మీరునన్ను నరకాగ్నివైపునకు పిలుచుచున్నారు. 42. నేను దేవునిని తిరస్కరింపవలెను అనియు నా యొద్ద ఏలాంటి ప్రమాణము లేకయే నేను దేవునికి సాటికల్పింపవలెను అనియు మీరునన్ను పిలుచుచున్నారు. మఱి సర్వశక్తుఁడును చాల క్షమించువాఁడునగు దేవునివైపునకు నేను మిమ్ము పిలుచుచున్నాను. 43. నన్ను మీరు ఎద్దానివైపునకు పిలుచుచున్నారో అది ఇహలోకములో గాని పరలోకములో గాని పిలువఁదగినది కాదు. మఱి మనమందఱము దేవుని యొద్దకే మరలిపోవలసియున్నది. మఱి మితిమీఱిపోవువారే. నరకనివాసులు ఈ విషయములు వాస్తవములు, 44. కావున నేను మీతో పలుకువిషయము ఇఁక మీద మీరు తలఁచుకొందురు. మఱి నా విషయము దేవునిపై వదలుచున్నాను. నిశ్చయముగా దేవుఁడు దాసులందఱిని చూచుచున్నాఁడు అని పలికెను. 45. ఆ పిదప దేవుఁడు వారు పన్నిన చెడుకుట్రల నుండి అతనిని కాపాడెను. మఱి ఫిరౌనుజనులకు చాలబాధకరమైన శిక్షగలిగెను. 46. ఉదయము సాయంత్రము వారు అగ్నియెదుట రప్పింపఁబడుచుందురు. మఱియు తీర్పు దినమువచ్చినపుడు "ఫిరౌనుజనులను చాల కఠినమైనబాధలో ప్రవేశింపఁజేయుఁడు" అని సెలవగును. 47. మఱియు అవిశ్వాసులు నరకములో నొకరితో నొకరు వాదించుకొనునపుడు బలహీనులు, నాయకులతో "మేము మీకు లోఁబడియుంటిమి కావున మీరు అగ్నియొక్క కొంత భాగమును మా నుండి తొలఁగింపఁగలరా" అని పలుకుదురు. 48. ఆ నాయకులు "మనమందఱమును అందులోనే పడియున్నారము. దేవుఁడు మానవుల మధ్య తీర్పు విధించి యున్నాఁడు". అని పలుకుదురు. 49. మఱియు నరకములో పడి యున్నవారలు నరకము యొక్క రక్షకులతో "మీ ప్రభువు ఒక్క దినమైనను మా నుండి బాధను కొంచెము తగ్గించునట్లు మీరు అతనిని ప్రార్థింపుఁడు" అని పలుకుదురు.

50. ఖాలూ-అవ-లమ్-తకు-తాతీకుమ్-రుసులు-కుమ్-బిల్-బయ్యినాతి-ఖాలూ బలా-ఖాలూ-ఫద్-ఉూ-వమా-దు ఆ-ఉల్-కాఫిరీన-ఇల్లా-ఫీ-జలాల్. 51. ఇన్నా-లనన్-సురు-రుసులనా-వల్లజీన-ఆమనూ-ఫిల్-హయాతిద్-దున్యావ-యౌమ-యఖూముల్-అష్-హాద్. 52. యౌమ-లా-యన్-ఫ ఉజ్-జాలిమీన-మఅ్-జి-రతుహుమ్-వ-లహుముల్-లఅ్-నతు-వలహుమ్-సూఉద్దార్. 53. వలఖద్-ఆతైనా-మూసల్-హుదా-వ-ఔ-రస్‌నా-బనీ-ఇస్రా-ఈలల్-కితాబ్. 54. హుదన్- వజిక్రా-లి-ఉలిల్-అల్‌బాబ్. 55. ఫస్-బిర్-ఇన్న-వఅ్-దల్లాహి-హఖ్‌ఖున్-వస్-తగ్‌ఫిర్-లి-జంబిక-వ-సబ్బి హ్-బి-హమ్‌ది-రబ్బిక-బిల్-అషియ్యి-వల్ ఇబ్‌కార్. 56. ఇన్నల్లజీన-యుజాదిలూన-ఫీ-ఆయాతిల్లాహి-బిగైరి-సుల్-తానిన్-అతాహుమ్-ఇన్-ఫీ-సుదూ-రిహిమ్- ఇల్లా-కిబ్-రుమ్- మాహుమ్-బి-బాలిగీహి-ఫస్-త ఇజ్-బిల్లాహి-ఇన్నహూ-హువస్-సమీ ఉల్-బసీర్. 57. ల-ఖల్‌ఖుస్-సమావాతి-వల్-అర్జి-అక్‌బరు-మిన్-ఖల్-ఖిన్నాసి-వలాకిన్న-అక్-సరన్నాసి-లాయఅ్-లమూన్. 58. వమా-యస్-తవిల్-అఅ్‌మా-వల్-బసీర్. వల్లజీన-ఆమనూ-వఅమిలుస్-సాలిహాతి-వలల్-ముసీఉ-ఖలీలమ్-మా-తత-జక్కరూన్.

فمن اظلم ٢٤ ٤٧٤ المؤمن ٤٠

قَالُوٓا أَوَلَمْ تَكُ تَأْتِيكُمْ رُسُلُكُم بِالْبَيِّنَٰتِ ۖ قَالُوا بَلَىٰ ۚ
قَالُوا فَادْعُوا ۗ وَمَا دُعَٰٓؤُا الْكَٰفِرِينَ إِلَّا فِي ضَلَٰلٍ ﴿٥٠﴾
إِنَّا لَنَنصُرُ رُسُلَنَا وَالَّذِينَ ءَامَنُوا فِي الْحَيَوٰةِ الدُّنْيَا
وَيَوْمَ يَقُومُ الْأَشْهَٰدُ ﴿٥١﴾ يَوْمَ لَا يَنفَعُ الظَّٰلِمِينَ
مَعْذِرَتُهُمْ ۖ وَلَهُمُ اللَّعْنَةُ وَلَهُمْ سُوٓءُ الدَّارِ ﴿٥٢﴾ وَلَقَدْ
ءَاتَيْنَا مُوسَى الْهُدَىٰ وَأَوْرَثْنَا بَنِيٓ إِسْرَٰٓءِيلَ الْكِتَٰبَ ﴿٥٣﴾
هُدًى وَذِكْرَىٰ لِأُولِي الْأَلْبَٰبِ ﴿٥٤﴾ فَاصْبِرْ إِنَّ وَعْدَ
اللَّهِ حَقٌّ وَاسْتَغْفِرْ لِذَنۢبِكَ وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ
بِالْعَشِيِّ وَالْإِبْكَٰرِ ﴿٥٥﴾ إِنَّ الَّذِينَ يُجَٰدِلُونَ فِيٓ ءَايَٰتِ
اللَّهِ بِغَيْرِ سُلْطَٰنٍ أَتَىٰهُمْ ۙ إِن فِي صُدُورِهِمْ إِلَّا كِبْرٌ
مَّا هُم بِبَٰلِغِيهِ ۚ فَاسْتَعِذْ بِاللَّهِ ۖ إِنَّهُۥ هُوَ السَّمِيعُ
الْبَصِيرُ ﴿٥٦﴾ لَخَلْقُ السَّمَٰوَٰتِ وَالْأَرْضِ أَكْبَرُ مِنْ خَلْقِ
النَّاسِ وَلَٰكِنَّ أَكْثَرَ النَّاسِ لَا يَعْلَمُونَ ﴿٥٧﴾ وَمَا
يَسْتَوِي الْأَعْمَىٰ وَالْبَصِيرُ وَالَّذِينَ ءَامَنُوا وَ
عَمِلُوا الصَّٰلِحَٰتِ وَلَا الْمُسِيٓءُ ۚ قَلِيلًا مَّا تَتَذَكَّرُونَ ﴿٥٨﴾

منزل ٦

50. నరక రక్షకులు "ఏమి మీ ప్రవక్తలు స్పష్టమైన సూచనలు తీసికొని మీ యొద్దకు వచ్చుచుండలేదా" అని పలుకుదురు. ఎందుకు లేదు. వచ్చిరి అని నరకనివాసులు పలుకుదురు. మఱి మీరే ప్రార్థన చేయుఁడు అని నరక రక్షకులు పలుకుదురు. మఱి అవిశ్వాసుల ప్రార్థన నిష్ఫలమగును. 51. మేము ఇహలోకజీవితమునందును సాక్షులు నిలుచు దినమునందును మా ప్రవక్తలకును విశ్వాసులకును సహాయము చేయుచున్నాము. 52. ఆ దినమున దుర్మార్గులకు వారి సాకుపనికిరాదు. మరివారికి శాపమున్నది. మరి వారికి చెడ్డనివాసమున్నది. 53:54. మఱియు మేము మూసాకుసన్మార్గము (ధర్మశాస్త్రము) నొసంగితిమి. మఱియు బుద్ధిమంతులకు సన్మార్గము చూపునదియును బోధనగా నుండుటకై ఇస్రాయీలియులను గ్రంథమునకు వారసులుగాఁజేసితిమి. 55.కావున నీవు సహనము వహింపుము. దేవుని వాగ్దానము సత్యమైనది. మరి నీ పాపముల క్షమాపణవేడుకొనుము. మఱియు సాయంకాలమునందును ఉదయమునందును నీ ప్రభువు పవిత్రస్తోత్రములను కొనియాడుము. 56. ఎవరు తమ యొద్ద ప్రమాణము లేకుండనే దేవుని వాక్యములలో పెడవాదములు చేయుచున్నారో వారు తమ హృదయములలో గర్వముపూనియున్నారు. వారు దానిని పొందఁజాలరు. కావున నీవు దేవుని శరుణచొచ్చుము. నిశ్చయముగా అతఁడే సర్వము వినువాఁడును చూచువాఁడును. 57. నిశ్చయముగ మానవులను సృష్టించుటకంటె ఆకాశములను భూమిని సృష్టించుట గొప్పదైనది. కాని పెక్కుమంది జనులు గ్రహింపరు. 58. మఱియు గ్రుడ్డివాఁడును కన్నులు గలవాడును సరిసమానులుకారు. మఱియు విశ్వసించి సత్కార్యములు చేయువారును, పాపులును సరిసమానులుకారు. మీరు గ్రహించునది చాల తక్కువ.

59. , ఇన్నస్-సాఅత-ల-అతి-యతుల్-లారై బ-ఫీహా-
వలాకిన్న-అక్-సరన్నాసి-లా-యూమినూన్. 60. వఖాల-
రబ్బు-కుముద్-ఊనీ-అస్-తజిబ్-లకుమ్- ఇన్నల్లజీన-
యస్-తక్-బిరూన-తేన్-ఇబాదతీ-సయద్-ఖులూన-
జహన్నమ-దాఖిరీన్. 61. అల్లా-హుల్లజీ-జతల-
లకుముల్-లైల-లి-తస్-కునూ-ఫీహి-వన్-నహారముబ్-
సేరన్-ఇన్నల్లాహ-లజూ-ఫజ్-లిన్-తేలన్నాసి-వలా-కిన్న-
అక్-సరన్నాసి-లాయష్- కురూన్. 62. జాలి-కుముల్లాహు-
రబ్బుకుమ్-ఖాలిఖు-కుల్లి షై-ఇన్-లా-ఇలాహ-ఇల్లా-హువ-
ఫ-అన్నా-తూఫకూన్. 63. కజాలిక-యూఫ-కుల్-లజీన-
కానూ-బి-ఆయాతిల్లాహి-యజ్-హదూన్. 64. అల్లా-
హుల్లజీ-జతల-లకుముల్-అర్జ-ఖరారన్-వస్-సమాఅ-
బినా-అన్వ-సేవ్వరకుమ్-ఫ-అహ్-సన-సువ-రకుమ్-వ-
రజఖ కుమ్-మినత్-తేయ్యిబాతి-జాలి కుముల్లాహు-
రబ్బుకుమ్-ఫ-తబా-రకల్లాహు-రబ్బుల్-తేలమీన్. 65.
హువల్-హేయ్యు-లా-ఇలాహ-ఇల్లా-హువ-ఫద్-ఊహు
ముఖ్-లి-సేన-లహు ద్దీన-అల్-హేమ్దు-లిల్లాహి-రబ్బిల్-
తేలమీన్. 66. ఖుల్-ఇన్నీ-నుహీతు-అన్-అత్-
బుదల్లజీన-తద్-ఊన-మిన్-దూనిల్లాహి-లమ్మా-జా-
అనియల్-బయ్యి-నాతు-మిర్-రబ్బీ-వ-ఉమిర్‌తు-అన్-
ఉస్‌లిమ-లి-రబ్బిల్-ఆలమీన్.

فمن اظلم ۲۴ ۴۷۵ المؤمن ۴۰

اِنَّ السَّاعَةَ لَاٰتِيَةٌ لَّا رَيْبَ فِيْهَا وَلٰكِنَّ اَكْثَرَ النَّاسِ
لَا يُؤْمِنُوْنَ ﴿۵۹﴾ وَقَالَ رَبُّكُمُ ادْعُوْنِيْٓ اَسْتَجِبْ لَكُمْ ؕ
اِنَّ الَّذِيْنَ يَسْتَكْبِرُوْنَ عَنْ عِبَادَتِيْ سَيَدْخُلُوْنَ جَهَنَّمَ
دٰخِرِيْنَ ﴿۶۰﴾ ع اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الَّيْلَ لِتَسْكُنُوْا فِيْهِ
وَالنَّهَارَ مُبْصِرًا ؕ اِنَّ اللّٰهَ لَذُوْ فَضْلٍ عَلَى النَّاسِ وَ
لٰكِنَّ اَكْثَرَ النَّاسِ لَا يَشْكُرُوْنَ ﴿۶۱﴾ ذٰلِكُمُ اللّٰهُ رَبُّكُمْ خَالِقُ
كُلِّ شَيْءٍ ۘ لَآ اِلٰهَ اِلَّا هُوَ ۚ فَاَنّٰى تُؤْفَكُوْنَ ﴿۶۲﴾ كَذٰلِكَ
يُؤْفَكُ الَّذِيْنَ كَانُوْا بِاٰيٰتِ اللّٰهِ يَجْحَدُوْنَ ﴿۶۳﴾ اَللّٰهُ
الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَرْضَ قَرَارًا وَّالسَّمَآءَ بِنَآءً وَّصَوَّرَكُمْ
فَاَحْسَنَ صُوَرَكُمْ وَرَزَقَكُمْ مِّنَ الطَّيِّبٰتِ ؕ ذٰلِكُمُ
اللّٰهُ رَبُّكُمْ ۖۚ فَتَبٰرَكَ اللّٰهُ رَبُّ الْعٰلَمِيْنَ ﴿۶۴﴾ هُوَ
الْحَيُّ لَآ اِلٰهَ اِلَّا هُوَ فَادْعُوْهُ مُخْلِصِيْنَ لَهُ الدِّيْنَ ؕ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ﴿۶۵﴾ قُلْ اِنِّيْ نُهِيْتُ اَنْ اَعْبُدَ
الَّذِيْنَ تَدْعُوْنَ مِنْ دُوْنِ اللّٰهِ لَمَّا جَآءَنِيَ الْبَيِّنٰتُ
مِنْ رَّبِّيْ ۫ وَاُمِرْتُ اَنْ اُسْلِمَ لِرَبِّ الْعٰلَمِيْنَ ﴿۶۶﴾

ع ۲ | وقف لازم

منزل ۶

59. నిశ్చయముగా పునరుత్థాన దినముతప్పక వచ్చును. అందు నేలాంటి సందేహము లేదు.కాని పెక్కుమంది జనులు విశ్వసింపరు. 60. "నన్ను ప్రార్థింపుఁడు. నేను మీ ప్రార్థనలు అంగీకరింతును. ఎవరు నా ప్రార్థననుండి గర్వింతురో వారు అవమానము పొందుచునరకములో ప్రవేశింతురు" అని మీ ప్రభువు పలికియున్నాఁడు. 61. దేవుఁడే మీరు సౌఖ్యము పొందుటకుఁగాను రాత్రిని మీ కొఱకుఁ జేసెను. మఱియు అతఁడే చూచుటకు పగటిని ప్రకాశవంతముగాఁజేసెను. దేవుఁడు జనులపై చాల అనుగ్రహము గలవాఁడు.కాని పెక్కురు జనులు కృతజ్ఞత సలుపరు. 62. ఈ దేవుఁడే మీ ప్రభువు, ప్రతివస్తువును సృష్టించువాఁడును. అతఁడు దప్ప వేఱు ఆరాధింపఁదగిన దేవుఁడులేఁడు. కావున మీరెచ్చటికి మరలిపోవుచున్నారు. 63. ఇటులే (ముందుకూడ) దేవుని సూచనలను తిరస్కరించుచున్నవారలు మరలిపోవుచుండిరి. 64. దేవుఁడే మీ కొఱకు భూమిని నివాసస్థానముగాఁ జేసినది. మరియు ఆకాశమును కప్పుగాఁజేసినది. మఱియు అతఁడే మీ రూపములను మంచి రూపములుగాఁ జేసినది. మఱియు అతఁడే మీకు మంచి యాహారములనొసంగినది. ఈ దేవుఁడే మీ ప్రభువు. కావున సర్వలోకములకు ప్రభువగు దేవుఁడే చాల మహిమ (ఘనత) గలవాఁడు. 65. అతఁడే (నిత్య)జీవుఁడు. అతఁడు దప్ప వేరుఆరాధింపఁదగిన దేవుఁడులేడు. కావున మీరుస్వచ్ఛమైన (నిర్మలమైన) భక్తితోఆతనిసే ప్రార్థింపుఁడు. సర్వస్తోత్రములు సర్వలోకముల ప్రభువగు దేవునికే యున్నవి. 66. "నా యొద్దకు నా ప్రభువునుండి స్పష్టమైన సూచనలు వచ్చియున్నపుడు, మీరుదేవుని వదలి యేదైవములను పూజించుచున్నారో వారిని నేనుపూజించుటనుగూర్చి నాకునిషిద్ధముగలదు. మఱియు సర్వలోకముల ప్రభువగు దేవునికే నేను విధేయుడనై యుండవలెనని నాకు ఆజ్ఞ అయినది" అని ఓ ప్రవక్త! పలుకుము.

67. హువల్లజీ-ఖలఖ-కుమ్-మిన్-తురాబిన్-సుమ్మ-మిన్-నుత్-ఫతిన్-సుమ్మ-మిన్-తల-ఖతిన్-సుమ్మ-యుఖ్-రిజుకుమ్-తిఫ్-లన్-సుమ్మ-లి-తబ్-లుగూ-అషుద్దకుమ్-సుమ్మ-లితకూనూ-షుయూ-ఖన్-వ-మిన్-కుమ్ మన్-యుత-వఫ్ఫా-మిన్-ఖబ్లువలి తబు-లుగూ-అజలమ్-ముసమ్మన్-వ-ల-తల్ల కుమ్-తత్-ఖిలూన్. 68. హువల్లజీ-యుహ్‌యీ-వయుమీతు-ఫ-ఇజా-ఖజా-అమ్-రన్-ఫ-ఇన్నమా-యఖూలు-లహూకున్-ఫయ కూన్. 69. అలమ్-తర-ఇలల్-లజీన-యుజా దిలూన-ఫీ-ఆయాతిల్లాహి-అన్నా-యుస్-రఫూన్. 70. అల్లజీన-కజ్-జబూ-బిల్-కితాబి-వ-బిమా-అర్-సల్నా-బిహీ-రుసు-లనా-ఫ-సౌఫ-యత్-లమూన్. 71. ఇజిల్-అగ్‌లాలు-ఫీ-అత్-నాఖిహిమ్-వస్-సలాసిలు-యుస్-హబూన్. 72. ఫిల్-హమీమి-సుమ్మ-ఫిన్నారి-యుస్-జరూన్. 73. సుమ్మ-ఖిల-లహుమ్-ఐన-మాకున్‌తుమ్-తుష్-రికూన్. 74. మిన్-దూనిల్లాహి-ఖాలూ-జల్లూ-తన్నా-బల్‌లమ్-నకున్-నద్ ఊ-మిన్-ఖబ్‌లు-షై-అన్-కజాలిక-యుజిల్-లుల్లాహుల్-కాఫిరీన్. 75. జాలికుమ్-బిమా-కున్‌తుమ్-తఫ్-రహూన ఫిల్-అర్జి-బి-గైరిల్-హఖ్‌ఖి-వ-బిమా-కున్‌తుమ్-తమ్‌రహూన్. 76. ఉద్-ఖులూ-అబ్-వాబ-జహన్నమ-ఖాలిదీన-ఫీహా-ఫ-బీస-మస్‌వల్-ముత-కబ్బిరీన్. 77.ఫస్-బిర్...ఇన్న-వఅ్‌దల్లాహి-హఖ్-ఖున్-ఫ-ఇమ్మా-నురి-యన్నక-బఅ్-జల్లజీ-నఇదు-హుమ్-ఔ-నత-వఫ్ఫ-యన్నక-ఫ-ఇలైనా-యుర్-జఊన్.

فمن اظلم ٢٤ ٤٧٦ المؤمن ٤٠

هُوَ الَّذِي خَلَقَكُم مِّن تُرَابٍ ثُمَّ مِن نُّطْفَةٍ ثُمَّ مِنْ عَلَقَةٍ
ثُمَّ يُخْرِجُكُمْ طِفْلًا ثُمَّ لِتَبْلُغُوا أَشُدَّكُمْ ثُمَّ لِتَكُونُوا شُيُوخًا
وَمِنكُم مَّن يُتَوَفَّىٰ مِن قَبْلُ وَلِتَبْلُغُوا أَجَلًا مُّسَمًّى وَلَعَلَّكُمْ
تَعْقِلُونَ ﴿٦٧﴾ هُوَ الَّذِي يُحْيِي وَيُمِيتُ فَإِذَا قَضَىٰ أَمْرًا فَإِنَّمَا
يَقُولُ لَهُ كُن فَيَكُونُ ﴿٦٨﴾ أَلَمْ تَرَ إِلَى الَّذِينَ يُجَادِلُونَ فِي
آيَاتِ اللَّهِ أَنَّىٰ يُصْرَفُونَ ﴿٦٩﴾ الَّذِينَ كَذَّبُوا بِالْكِتَابِ وَبِمَا
أَرْسَلْنَا بِهِ رُسُلَنَا فَسَوْفَ يَعْلَمُونَ ﴿٧٠﴾ إِذِ الْأَغْلَالُ فِي
أَعْنَاقِهِمْ وَالسَّلَاسِلُ يُسْحَبُونَ ﴿٧١﴾ فِي الْحَمِيمِ ثُمَّ فِي
النَّارِ يُسْجَرُونَ ﴿٧٢﴾ ثُمَّ قِيلَ لَهُمْ أَيْنَ مَا كُنتُمْ تُشْرِكُونَ ﴿٧٣﴾
مِن دُونِ اللَّهِ قَالُوا ضَلُّوا عَنَّا بَل لَّمْ نَكُن نَّدْعُو مِن
قَبْلُ شَيْئًا كَذَٰلِكَ يُضِلُّ اللَّهُ الْكَافِرِينَ ﴿٧٤﴾ ذَٰلِكُم بِمَا كُنتُمْ
تَفْرَحُونَ فِي الْأَرْضِ بِغَيْرِ الْحَقِّ وَبِمَا كُنتُمْ تَمْرَحُونَ ﴿٧٥﴾
ادْخُلُوا أَبْوَابَ جَهَنَّمَ خَالِدِينَ فِيهَا فَبِئْسَ مَثْوَى
الْمُتَكَبِّرِينَ ﴿٧٦﴾ فَاصْبِرْ إِنَّ وَعْدَ اللَّهِ حَقٌّ فَإِمَّا نُرِيَنَّكَ
بَعْضَ الَّذِي نَعِدُهُمْ أَوْ نَتَوَفَّيَنَّكَ فَإِلَيْنَا يُرْجَعُونَ ﴿٧٧﴾

ع ٨ ١٢ معانقة ١٢ عند المتأخرين ١٢

منزل ٦

67. అతఁడే మిమ్ము మట్టితో సృజించెను. మరల రేతస్సు బిందువుతోను ఆ పిదప చిక్కని నెత్తురుతోను ఆపిమ్మటమిమ్ము శిశువుగాఁజేసి ('తల్లి గర్భమునుండి) తీయుచున్నాఁడు. మరల మీరు మీ యౌవనమును పొందుటకుఁగాను బ్రతుకనిచ్చుచున్నాఁడు. ఆ పిదప మీరు ముదునలివారలగుటకుఁగాను (ఇంకను బ్రతుకనిచ్చుచున్నాఁడు) మఱియు మీలోకొందఱు దీనికిముందే చనిపోవుచున్నారు. మఱియు మీరు మీ మీ నియమిత కాలము పొందుటకుఁగాను (మీకు వయస్సునొసంగుచున్నాఁడు). మఱి ఇదంతయు మీరు గ్రహించుటకుగాను జేసెను. 68. అతఁడే ప్రాణము పోయుచున్నాఁడు. మఱియు అతఁడే చావు నిచ్చుచున్నాఁడు. మరల దేవుఁడు ఏదైన చేయు నుద్దేశించినచో దానిఁగూర్చి అగుము అని పలికిన తక్షణమే అది అగును. 69. దేవుని సూచనలయందు జగడములాడు వారిని నీవు చూచితివా! వారెట్లు మరలిపోవుచున్నారో! 70. వారు ఈ గ్రంథమును మఱియు మేము మా ప్రవక్తలకు నిచ్చిపంపినదానిని తిరస్కరించినట్టివారలు. కావున ఇక సమీపములోనే వారు తెలిసికొనఁగలరు. 71. అపుడు వారి మెడలలో పట్టాలును సంకెళ్ళు నుండును. 72. వారు సలసలకాఁగు నీళ్లలోనికి ఈడ్వఁబడుదురు. ఆ పిదప వారు అగ్నిలో వేయఁబడుదురు. 73. మరల మీరు దేవునికి సాటిగ కల్పించుకొనుచున్న విగ్రహములు ఎక్కడపోయెను అని వారితో చెప్పఁబడును. 74. అవన్నియు మా నుండి మఱుఁగుపడిపోయినవి. (మాకు కనఁబడుటలేదు) అట్లు కాదు. దీనికి ముందు మేము ఎద్దియును పూజించుచుండలేదు అని వారుపలుకుదురు. ఇటులే దేవుఁడు. తిరస్కరించునట్టివారిని దారి తప్పించుచున్నాఁడు. 75. ఇది మీరు అన్యాయముగా భూమిలోనిక్కిపడుచు డంబాలు కొట్టుకొనుచుండిన దానికి ప్రతిఫలమున్నది. 76. మీరు నరకద్వారములలో ప్రవేశింపుఁడు. అందు శాశ్వతముగా నుండుఁడు (అని వారికి సెలవగును.) కావున గర్వము వహించినవారికి వారి నివాసముచాల చెడ్డది. 77. కావున నీవు సహనము గలిగియుండుము. నిశ్చయముగా దేవుని వాగ్దానము సత్యమైనది. మరల మేము వారితో వాగ్దానము చేయుచున్న శిక్షనుండి కొంత నీకు చూపించినను లేక (దీనికి ముందే) మేము నీకు చావునొసంగినను వారందఱు మా యొద్దకే తిరిగిరావలెను.

78. వల-ఖద్-అర్‌స-ల్నా-రుసులమ్-మిన్-ఖబ్‌లిక-మిన్-
హుమ్-మన్-ఖసస్‌నా-తలైక-వ-మిన్-హుమ్-మల్-లమ్-
నఖ్-సుస్-తలై క-వమా-కాన-లి-ర సూలిన్-అన్-
యాతియ-బి-ఆయతిన్-ఇల్లా-బి ఇజ్-నిల్లాహి-ఫ-ఇజా-
జాఅ-అమ్‌రుల్లాహి-ఖుజియ-బిల్-హఖ్ఖి-వ-ఖసిర-
హునా-లికల్-ముబ్-తిలూన్. 79. అల్లా-హుల్లజీ-జతల-
లకుముల్-అన్-తమ-లి-తర్‌కబూ-మిన్‌హా-వ-మిన్‌హా-
తాకులూన్. 80. వల-కుమ్-ఫీహా-మనాఫి-ఉ-వ-లి-తబ్-
లుగూ-తలైహా-హాజతన్-ఫీ-సుదూ-రికుమ్-వ-తలైహా-వ-
తలల్ ఫుల్‌కి-తుహ్-మలూన్. 81. వ-యురీ-కుమ్-
ఆయాతిహీ-ఫ-అయ్యా-ఆయాతిల్లాహి-తున్-కిరూన్. 82.
అఫ-లమ్-యసీరూ ఫిల్-అర్‌జి-ఫ-యన్-జురూ-కైఫ-
కాన-తఖి-బతుల్-లజీన-మిన్-ఖబ్-లిహిమ్-కానూ-
అక్‌సర-మిన్‌హుమ్-వ-అషద్ద-ఖువ్వతన్ -వ-ఆసారన్-
ఫిల్-అర్‌జి-ఫమా-అగ్‌నా-తన్‌హుమ్-మా-కానూ-యక్-
సిబూన్. 83. ఫలమ్మా-జాఅత్-హుమ్-రుసులుహుమ్-బిల్-
బయ్యినాతి-ఫరిహూ-బిమా-ఇన్-దహుమ్-మినల్-ఇల్‌మి-
వ-హాఖ-బిహిమ్-మాకానూ-బిహీ-యస్-తహ్-జిఉన్ 84.
ఫలమ్మా-రఔ-బాసనా-ఖాలూ-ఆమన్నా-బిల్లాహి-వహ్-
దహూ-వ-కఫర్నా-బిమా-కున్నా-బిహీ-ముష్‌రి-కీన్. 85.
ఫలమ్-యకు-యన్-ఫ ఉహుమ్-ఈమా-నుహుమ్-లమ్మా-
ర ఔ-బాసనా-సున్నతల్లా-హిల్లతీ-ఖద్-ఖలత్-ఫీ-ఇబాదిహీ-
వ-ఖసిర-హునా-లికల్-కాఫిరూన్.

فمن اظلم ٢٤ — ٤٧٧ — المؤمن ٤٠

وَلَقَدْ اَرْسَلْنَا رُسُلًا مِّنْ قَبْلِكَ مِنْهُمْ مَّنْ قَصَصْنَا عَلَيْكَ
وَمِنْهُمْ مَّنْ لَّمْ نَقْصُصْ عَلَيْكَ ؕ وَمَا كَانَ لِرَسُوْلٍ اَنْ يَّاْتِيَ
بِاٰيَةٍ اِلَّا بِاِذْنِ اللّٰهِ ۚ فَاِذَا جَآءَ اَمْرُ اللّٰهِ قُضِيَ بِالْحَقِّ وَخَسِرَ
هُنَالِكَ الْمُبْطِلُوْنَ ﴿٧٨﴾ اَللّٰهُ الَّذِيْ جَعَلَ لَكُمُ الْاَنْعَامَ
لِتَرْكَبُوْا مِنْهَا وَمِنْهَا تَاْكُلُوْنَ ﴿٧٩﴾ وَلَكُمْ فِيْهَا مَنَافِعُ وَ
لِتَبْلُغُوْا عَلَيْهَا حَاجَةً فِيْ صُدُوْرِكُمْ وَعَلَيْهَا وَعَلَى الْفُلْكِ
تُحْمَلُوْنَ ﴿٨٠﴾ وَيُرِيْكُمْ اٰيٰتِهٖ ۖ فَاَيَّ اٰيٰتِ اللّٰهِ تُنْكِرُوْنَ ﴿٨١﴾
اَفَلَمْ يَسِيْرُوْا فِي الْاَرْضِ فَيَنْظُرُوْا كَيْفَ كَانَ عَاقِبَةُ
الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَانُوْٓا اَكْثَرَ مِنْهُمْ وَاَشَدَّ قُوَّةً وَّ
اٰثَارًا فِي الْاَرْضِ فَمَآ اَغْنٰى عَنْهُمْ مَّا كَانُوْا يَكْسِبُوْنَ ﴿٨٢﴾
فَلَمَّا جَآءَتْهُمْ رُسُلُهُمْ بِالْبَيِّنٰتِ فَرِحُوْا بِمَا عِنْدَهُمْ مِّنَ الْعِلْمِ
وَحَاقَ بِهِمْ مَّا كَانُوْا بِهٖ يَسْتَهْزِءُوْنَ ﴿٨٣﴾ فَلَمَّا رَاَوْا بَاْسَنَا
قَالُوْٓا اٰمَنَّا بِاللّٰهِ وَحْدَهٗ وَكَفَرْنَا بِمَا كُنَّا بِهٖ مُشْرِكِيْنَ ﴿٨٤﴾
فَلَمْ يَكُ يَنْفَعُهُمْ اِيْمَانُهُمْ لَمَّا رَاَوْا بَاْسَنَا ؕ سُنَّتَ اللّٰهِ
الَّتِيْ قَدْ خَلَتْ فِيْ عِبَادِهٖ ۚ وَخَسِرَ هُنَالِكَ الْكٰفِرُوْنَ ﴿٨٥﴾

منزل ٦

78. మఱియు మేము నీకు ముందు అనేక ప్రవక్తలను పంపియున్నారము. అందు కొందఱి విషయము నీకుఁ దెలిపియున్నారము. మఱియు అందు కొందఱి విషయము నీకుఁ దెలుపలేదు. మరి ఏ ప్రవక్తయును దేవుని సెలవు లేనిదే యే సూచనయును తీసికొని రాలేకుండెను. మరల దేవుని యాజ్ఞ వచ్చినపుడు న్యాయముగా తీర్పు అయిపోవును. మఱియు అపుడు అసత్యవంతులు నష్టములో పడుదురు. 79. దేవుఁడే మీ కొఱకు పశువులను జేసెను. అందుకొన్నిటిని మీ రెక్కిపోవుటకుఁ జేసెను. అందుకొన్నిటిని మీరు తినుచున్నారు. 80. మఱియు అందు ఇంకనుఅనేక లాభములు గలవు. మరియు వానిపై నెక్కిపోయి మీ హృదయములలో నున్న అక్కఱను పొందుటకుఁగాను జేసెను. మఱియు మీరు వానిపైనను నావలపైనను ఎక్కిపోవుచుందురు. 81. మఱియు అతఁడు తన (శక్తి) సూచనలను మీకుఁ జూపుచున్నాఁడు. మఱి మీరుదేవుని యేయే సూచనలను తిరస్కరింతురు? 82. వీరికి ముందు గడచినవారిగతి యేమాయెనో వీరు దేశములోసంచారము చేసి చూడలేదా! వీరికంటెను వారుసంఖ్యలో నెక్కువగా నుండిరి. మఱి బలములోను భూమిలోను వదలిపోయినట్టి గుర్తులలోను ఎక్కువగా నుండిరి. మరల వారు సంపాదించుకొన్నది వారికి ప్రయోజనపడ లేదు. 83. మరల వారి యొద్దకు వారి ప్రవక్తలుస్పష్టమైన సూచనలు తీసికొని వచ్చినపుడు వారు తమ యొద్దనున్న విద్యపై చాల గర్వపడిరి. మఱివారు ఎద్దానిఁగూర్చి పరిహాసములాడుచుండిరో అది వచ్చి వారిని క్రమ్ముకొనెను. 84. మరల వారు మేము పంపిన ఆపదను చూచినపుడు మేము అద్వితీయుఁడగు దేవునినే నమ్మితిమి. మరి ఆతనికి సాటి కల్పించుచున్న దానిని తిరస్కరించితిమి అని పలుకసాగిరి. 85. మరల మేము పంపిన ఆపదను చూచినపుడు వారి విశ్వాసము వారికి ప్రయోజనపడలేదు. ఇది దేవుఁడు విధించిన పద్ధతియున్నది. ఆతని దాసులలోగడుచుచు వచ్చుచున్నది. మఱియునపుడు అవిశ్వాసులు నష్టములోపడిరి.

సూరయె హామీమ్‌సజ్దా మక్కీ, రుకూ-6, ఆయతెల్-54.

బిస్మిల్లా హిర్రహ్మాని రహీం.

1. హామిమ్. 2. తన్-జీలుమ్-మినర్-రహ్మా-నిర్రహీమ్.
